సామాజిక్ / గత వారంలో విజేలుగా పైన బెస్ట్‌
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

అక్రమ వలసదారులకు అమెరికాలో విడిది
అక్రమ చొరబాట్లలో భారతీయులే అధికం 5లో

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

2-12-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 304 పేజీలు: 12 వెల: 6.50

# తుఫాను ధాటికి తీరం విలవిల

## పలు జిల్లాలలో భారీ వర్షాలు

### తిరుపతి, విశాఖ, చెన్నైల నుంచి విమాన సర్వీసులు రద్దు



నెల్లూరులో కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన కాలనీలు

**విజయవాడ,డిసెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఫెంగల్ తుపాను తీరం దాటినా ప్రభావం కొనసాగుతోంది. ఎపిపై తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరుపతి, నెల్లూరు సహా పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నాయి. సోమవారం కూడా రాష్ట్రంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనలు ఇస్తుంది. తుపాను ప్రభావంతో శ్రీకాకుళం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి కోనసీమ, నెల్లూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శనివారం రాత్రి గం.10:30 నుంచి 11:30 మధ్య పుదుచ్చేరి సమీపంలో తుపాను తీరం దాటిందని ఐఎండి పేర్కొంది. తుపాను పశ్చిమనైరుతి దిశగా నెమ్మదిగా కదులుతూ క్రమంగా బలహీన పడనుందని తెలిపింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరి రైతులు ఆందోళన చెందుతున్నారు. కోతల సమయం కావడంతో ధాన్యం తడిసిపోతుందని, వరి చేలు నేలకొరుగుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. ఫెంగల్ తుపాను ప్రభావంతో ఉప్పాడ తీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి. కెరటాల ఉధృతికి ఉప్పాడకాకినాడ బీచ్ >>2



తడలో ఫెంగల్ తుపాను కారణంగా మునిగిన పంట పొలాలు

## తమిళనాడు సరిహద్దులో

# రైతన్నకు తీవ్ర నష్టం

### నీటమునిగిన పలు గ్రామాలు, పంటపొలాలు

**తడ, డిసెంబరు 1 ప్రభాతవార్త:** ఫెంగల్ తుపాను ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లోని పలు గ్రామాల పంట పొలాలు మునిగిపోయాయి. ముఖ్యంగా సరిహద్దుల్లోని సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో వరద తీవ్రత ఎక్కువగా ఉంది. ప్రస్తుత తిరుపతి జిల్లాలోని పడమటి వైపు >>2

## విశాఖలో టిసిఎస్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్




### ఐటిమంత్రి లోకేష్ ప్రయత్నం ఫలప్రదం

### తొలిదశలో 2వేల మందితో కార్యకలాపాలు

**విశాఖపట్నం, డిసెంబరు 1, ప్రభాతవార్త:** విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం విజయవంతమైంది. దేశంలోనే అత్యున్నత ఐటీ దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) కార్యకలాపాలు విశాఖ నుంచి ప్రారంభించడానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇది విశాఖ ఐటీ చరిత్రలోనే ఒక సువర్ణాధ్యాయంగా నిలవనుంది. అంతేకాకుండా టిసిఎస్ రాకను ఐటీ గేమ్ చేంజర్‌గా అభివర్ణిస్తున్నారు ఐటీ నిపుణులు. టిసిఎస్ రాకతో పెద్ద ఎత్తున ఉద్యోగాలతో పాటు రాష్ట్రానికి మరిన్ని ప్రయోజనాలు చేకూరుతాయని చెప్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

దేశంలోనే అత్యంత ప్రధానమైన దిగ్గజ సంస్థ టిసిఎస్ కార్యకలాపాలను విశాఖ నుంచి ప్రారంభించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. విశాఖ ఐటీ హిల్స్‌పై డినోటిఫైడ్ ప్రదేశంలో ఉన్న భవనం తమకు కావాలని టిసిఎస్ యాజమాన్యం కోరడంతో డల్లాస్ టెక్నాలజీస్ భవనంలోని 7, 774 చదరపు మీటర్ల వైశాల్యం కలిగిన ప్రదేశాన్ని టిసిఎస్‌కు మంజూరు చేస్తూ ప్రభుత్వం జారీ చేసింది. 2016లో డల్లాస్ టెక్నాలజీ సెంటర్ తమ కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం ఈ భవనాన్ని కేటాయించింది. ఇప్పుడు ఇదే భవనంలోని కొంత భాగాన్ని టిసిఎస్ సంస్థకు ఎటువంటి అదనపు రుసుము లేకుండా సబ్ లీజుకు >>2

## ప్రభుత్వ విధానాలపై


# ప్రజాభిప్రాయ సేకరణ

### ఐవిఆర్‌ఎస్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

### ఫోన్‌ద్వారా ప్రజలనుంచి ఫీడ్‌బ్యాక్: సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు, చేపట్టే కార్యక్రమాలు, తీసుకునే నిర్ణయాలపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఇంట్రాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం(ఐవిఆర్ఎస్) విధానం ద్వారా ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు వీలు కుదురుతుందని స్పష్టం చేసారు. వారి అభిప్రాయాల మేరకు నడుచుకోవాలనుకుంటోంది. దీనిలో భాగంగా ఇకపై ప్రభుత్వం అమలు చేసే పథకాలపై ఫోన్లు చేయడం ద్వారా ఆయా కార్యక్రమాల అమలు తీరును తెలుసుకోనుంది. లబ్ధిదారులకే నేరుగా కంప్యూటర్ బేస్డ్ ఫోన్ కాల్స్ ద్వారా ఆ పథకం వల్ల ప్రయోజనం, దాని అమలు, సేవల్లో నాణ్యత వంటి అంశాలపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోనుంది. లబ్ధిదారుల నుంచి ఆయా పథకాల అమలుపై వారి అభిప్రాయం కోరుతూ కాల్స్ వెళతాయి. వాటిపై ప్రజలు ఇచ్చే రేటింగ్ ఆధారంగా ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసుకుని పని చేయనుంది. ఇంటింటికీ పింఛన్లు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాల లబ్ధిదారుల నుంచి ఈ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. పింఛను సక్రమంగా ఇంటి వద్దనే అందుతుందా లేదా..దీపం పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా వంటి ప్రశ్నల ద్వారా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు తీసుకోనున్నారు.

ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, అన్ని పథకాలతో పాటు ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీల అమలుపైనా ప్రజాభిప్రాయం తెలుసుకోనున్నారు. ఉచిత ఇసుక విధానం అమలు, మద్యం కొత్త పాలసీ, అమ్మకాలపైనా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. పథకాలు,



కార్యక్రమాలతో పాటు రానున్న రోజుల్లో రెవెన్యూ, మునిసిపల్, విద్యుత్ వంటి పలు కీలక శాఖల్లో ప్రజలు పొందుతున్న పౌరసేవలపై కూడా ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి సమాచారం సేకరించనున్నారు. నేరుగా ప్రజల నుంచి వచ్చే ఈ సమాచారంలో ప్రజలు ఎక్కడైనా అసంతృప్తి వ్యక్తం చేస్తే..వాటికి గల కారణాలు విశ్లేషించి సేవలను మరింత మెరుగుపరచనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల్లో కూడా బాధ్యత పెంచి మంచి సేవలు ప్రజలకు అందేలా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజలు చెప్పిందే ఫైనల్ అనే విషయం ప్రాతిపదికన ప్రభుత్వం పని చేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు.

ఇలా ప్రభుత్వం నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు ప్రజలు ఒపిగ్గా తమఅభిప్రాయాలు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరుతున్నారు. ఈ ఫోన్ కాల్స్‌కు ప్రజలు వెచ్చించే ఒకటి రెండు నిముషాల సమయంతో ప్రభుత్వ నుంచి ఉత్తమ సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దీనికి ప్రజలు తమ వంతుగా సహకరించాలని...మంచి పాలనకు, నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించే కార్యక్రమంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. పౌరసేవలపై ప్రజల నుంచి నిరంతర ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని నిర్ణయించామన్నారు.

ఇందులో భాగంగా మెరుగైన సేవల కోసం నేరుగా లబ్ధిదారుల నుంచి అభిప్రాయ సేకరణ జరపాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ మేరకు ఐవీఆర్ఎస్ విధానాన్ని విస్తృతంగా ఉపయోగించాలని చెప్పారు. ఏ అంశంపైనైనా ప్రజలు చెప్పిందే ఫైనల్ అని స్పష్టం చేశారు. నాణ్యమైన సేవల కోసం ఖచ్చితమైన అభిప్రాయం చెప్పాలని ప్రజ >>2

## రేపు కేబినెట్ భేటీ

**విజయవాడ డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఈ నెల 3న మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ నెల 4కు బదులుగా 3నే కేబినెట్ భేటీ జరగనుంది. ఈ మేరకు ఆదివారం సాయంత్రం 4 గంటలలోగా ప్రతిపాదనలు పంపాలని శాఖాధిపతులకు సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశం పంపారు. నిజానికి ఈ నెల 4వతేదిన కేబినెట్ జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించింది.అయితే ఒక రోజు ముందుగా నిర్వహిస్తోంది.ఈ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకునే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

## రాజ్యసభ రేసు నుంచి తప్పుకున్న జనసేన

**విజయవాడ డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రం నుంచి రాజ్యసభలో ఖాళీ అవుతున్న మూడు స్థానాలకు ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఎంపిక కొలిక్కి వచ్చింది. ఈ ఎన్నికల పోటీ నుంచి జనసేన స్వచ్ఛందంగా తప్పుకుంది.మొదట ఈ సీటుకు పవన్ కల్యాణ్ సోదరుడు కొణిదెల నాగేంద్రబాబు(నాగబాబు) పోటీలో ఉంటారనే ప్రచారం జరిగింది.అయితే రాజ్యసభకు తాను పోటీ చేయడం లేదని నాగబాబు స్పష్టం చేసారు.అంతే కాకుండా ఇప్పటికే కూటమి భాగస్వామ్యంలో పలు పదవులు దక్కించుకున్న తమ పార్టీని ఈపోటీకి దూరంగా ఉంచాలని పవన్ కల్యాణ్ భావించారు.అదే విషయం కేడర్‌కు వివరించారు. సిఎం చంద్రబాబుకు ఆయన ఇదే విషయం చెప్పారు.ఇక మూడు స్దానాలో ఎవ్వరికి ఎన్ని అనే అంశంలో టిడిపి, బిజెపి లెక్క తెల్చుకోవాల్సి ఉంది. మూడింట్లో టిడిపి రెండు స్దానాలకు, బిజెపి ఒక స్థానానికి పోటీ చేయాలని ఆలోచన చేస్తున్నాయి.. వైకాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన మోపిదేవి వెంకట రమణారావు, బీద మస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామా చేయడంతో ఇప్పుడీ ఉప ఎన్ని >>2

# మన్యంలో పేలిన తూటా

### ఏడుగురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్

### ఇల్లెందు, నర్సంపేట ఏరియా దళ కమాండర్ భద్రు మృతి

### దద్దరిల్లిన ఏటూరునాగారం అటవీప్రాంతం



ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టు

**ములుగు జిల్లా క్రైమ్, డిసెంబరు1, ప్రభాత వార్త:** గత కొన్ని రోజులుగా తెలంగాణ ఛతిస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో అలజడి నెలకొంది. ఈ క్రమంలో వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన ఇద్దరు ఆదివాసీ యువకులను ఇన్ఫార్మర్ల నేపంతో మావోయిస్టుల హత్యచేసిన ఘటన పాఠకులకి విదితమే...దీనితో బలగాలు అప్రమత్తం అయ్యాయి. గ్రేహౌండ్స్,యాంటీ మావోయిస్టు స్క్వాడ్ బృందాల క్యూబింగులు ఒక వైపు, మావోయిస్టుల వారోత్సవాలు మరో వైపు జరుగనున్న నేపథ్యంలో మన్యం చిగురుటాకుల వణికిపోతుంది. అటవీ సమీప ప్రాంతాల పల్లెల్లో ప్రజలకు ప్రశాంతత కరువైంది.పీఎల్ జీఏ ఆవిర్భవించి 24 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా డిసెంబరు 2 నుంచి 8వ తేదీ వరకు వార్షికోత్సవాలు జరుపుకోవాలని మావోయిస్టుపార్టీ తెలంగాణ రాష్ట్రకమిటీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఏటూరునాగారం చల్పాక అటవీ ప్రాంతంలోజరిగిన ఎన్‌కౌంటర్ ఘటనతో మన్యం మరోమారు ఉలిక్కి పడింది. ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు కాలనీలో నవంబరు 23న ఇద్దరు అమాయక ఆదివాసులు ఊయకే.రమేశ్ ,ఊయకే.అర్జున్‌లను మావోయిస్టులు హత్య చేసిన తరువాత ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ములుగు జిల్లా పోలీస్ బృందం మావోయిస్ట్ పిఎల్‌జిఏ వారోత్సవాలలో భాగంగా ఈ రోజు ఉదయం పూల కొమ్మ అటవీ ప్రాంతంలో పెట్రోలింగ్ చేస్తుండగా సుమారు 12 నుండి 13 మంది ప్రభుత్వ నిషేదిత సిపిఐ మావోయిస్టులు పోలీసులను చూసి కాల్పులు ప్రారంభించగా, పోలీసులు వారిని లొంగిపొమ్మని పదేపదే హెచ్చరికలు చేసిన మావోయిస్టులు వినకుండా కాల్పులు జరిపారు. పోలీస్ వారు తమ ఆత్మ రక్షణలో భాగంగా ఎదురు కాల్పులు జరిపారు.కొంత సమయం తర్వాత పోలీస్ వారు సంఘటన స్థలంలో పరిశీలించగా ఏడుగురు సిపిఐ మావోయిస్ట్ పార్టీ తెలంగాణ క్యాడర్‌కి చెందిన సభ్యులు 1) కుర్సం మంగు అలియాస్ బద్రు అలియాస్ పాపన్న, రాష్ట్ర కమిటీ సభ్యుడు, 2) ఏగోలపు మల్లయ్య అలియాస్ కోటి, జిల్లా కమిటీ సభ్యుడు, 3) జమున, ఏరియా కమిటీ సభ్యురాలు 4) కరుణాకర్, ఏరియా కమిటీ సభ్యులుగా గుర్తించారు. మృతి చెందిన మిగతా ముగ్గురు పార్టీ సభ్యులను గుర్తించాల్సి ఉంది.సంఘటన స్థలం నుండి రెండు ఏకె47, ఒక జి3, ఒక ఐన్సాస్, ఒక 303 రైఫిల్, ఒక సింగిల్ షాట్, ఒక తపంచా మరియు కొన్ని కిట్ బ్యాగ్ లు, మావోయిస్ట్ విప్లవ సాహిత్యం పోలీసులు స్వాధీనపరచుకున్నారు.



## రైల్వే ప్రాజెక్టుల పూర్తికి రెండు టాస్క్‌ఫోర్స్ కమిటీలు

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న రైల్వే ప్రాజెక్టులు - జాతీయ రహదారులు పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం రెండు వేర్వేరు టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీలకు రాష్ట్ర రోడ్లు. భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి నేతృత్వంలో పనిచేస్తోంది. .రైల్వే ప్రాజెక్టులను త్వరితగతిని పూర్తి చేయడానికి మంత్రి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీలు రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ క్లియరెన్స్ అనుమతులు, లెవెల్ క్రాసింగ్ మూసివేతలకు సంబంధించి అనుమతులు, యుటిలిటీస్ షిఫ్టింగ్, నిధుల విడుదల వంటి అంశాలను పర్యవేక్షిస్తుంది.గుర్తించిన సమస్యలను పరిష్కరించి, వేగవంతంగా రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు నివేదికను రూపొందిస్తోంది మంత్రి జనార్ధన్‌రెడ్డితో 9 మందితో టాస్క్ ఫోర్స్ కమిటీల్లో సభ్యులుగా ఉంటారు.

రవాణా, రోడ్లు , భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి, సిసిఎల్‌ఏ ఛీఫ్ కమిషనర్, అటవీ శాఖ ప్రిన్సిపల్ ఛీఫ్ కన్సర్వేటర్, ఆర్‌బీ (ఆర్ ఎస్ డబ్ల్యూ) శాఖ చీఫ్ ఇంజనీర్, ఛీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కనస్ట్రక్షన్ వాల్తేర్), చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కనస్ట్రక్షన్ రోడ్ సేఫ్టీ ప్రాజెక్ట్స్ సికింద్రాబాద్), ఛీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కనస్ట్రక్షన్ - సికింద్రాబాద్), చీఫ్ ఇంజనీర్ (కనస్ట్రక్షన్ బెంగళూరు) సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ప్రతి నెల సమావేశం కావడంతో పాటు, రాష్ట్రంలో రైల్వే పనులను వేగవంతం చేయడానికి ఆయా సమస్యలు పరిష్కరించడంతో పాటు, తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడం జరుగుతుంది. ఇక జాతీయ రహదారుల పనులను వేగవంతం చేయడానికి మంత్రి బిసి జనార్ధన రెడ్డి ఆధ్వర్యంలోనే ఏర్పాటయిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న జాతీయ రహదారులు (నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కేంద్ర రోడ్లు,రవాణా, హైవే శాఖ) పనులనపరిశీలిస్తుంది. అవి త్వరితగతిన పూర్తిచేయడమే కీలకంగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు >>2

## పాఠశాల విద్యార్థులకు

# ఇక హోలిస్టిక్ కార్డులు

**విజయవాడ,డిసెంబరు1 ,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలలో ఇకపై విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులకు బదులు హోలిస్టిక్ కార్డులు (సమగ్ర ప్రగతి పత్రాలు) ఇవ్వాలని నిర్ణయించింది. ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర సమాచారాన్ని తల్లిదండ్రులకు అందచేయాలని నిర్ణయించింది., అందుకు సంబంధించిన చర్యల్లో భాగంగా హోలిస్టిక్ కార్డులుపాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది.ఏపీలో పాఠశాలల్లో ఇప్పటి వరకు ప్రతి తరగతికి ప్రోగ్రెస్ కార్డులు ఇస్తున్నారు.ఈ కార్డుల్లో విద్యార్థుల హాజరు, పరీక్షల్లో వారు సాధించిన మార్కులను పొందుపరిచే వారు.ఇక పై ఈ విధానానికి స్వస్తి చెప్పి హోలిస్టిక్ కార్డులు ఇచ్చే దిశలో పాఠశాల విద్యా శాఖ కార్యచరణకు దిగుతుంది. కొత్తగా కొన్ని మార్పులు చేసి హోలిస్టిక్ కార్డులను రూపొందించారు. వీటిని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇవ్వనున్నారు. హోలిస్టిక్ కార్డులు లోపల పేజీలో క్యూఆర్ కోడ్‌ను పొందుపరిచారు. ఫోన్ ద్వారా దీన్ని స్కాన్ చేసి,విద్యార్థి అభ్యసన సవాళ్లను గుర్తించడానికి వీలుగా ఇది ఉపయోగపడుతుంది. విద్యార్థి అభిరుచులు, ఆసక్తులు, విద్యాపరమైన సామర్థ్యాలు, సవాళ్లను ప్రతి 6 నెలలకోసారి ఇందులో నమోదు చేస్తారు. విద్యార్థి బ్లడ్ గ్రూప్, ఎత్తు, బరువు, బీఎంఐ వంటి తదితర అంశాలు కూడా నమోదు చేయాల్సి ఉంటుంది. హోలిస్టిక్ కార్డుల ద్వారా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధిని ఎప్పటికప్పుడు అంచనా వేయవచ్చని విద్యాధికారులు చెబుతున్నారు.

## కారు ప్రమాదంలో ముగ్గురు డాక్టర్లు మృతి

### విడపనకల్లు వద్ద దుర్ఘటన

### పొగమంచు కారణంగా అదుపు తప్పిన కారు



ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు

**విడపనకల్లు, డిసెంబరు1 ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా విడపనకల్లు వద్ద ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వైద్యులు ప్రాణాలు కోల్పోగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి చెట్టును ఢీ కొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కాగా మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. తీవ్రమైన పొగమంచు, అతివేగం కారణంగా ప్రమాదం జరిగి నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మండల కేంద్రంలోని >>2




భారీ వర్షాలకు పుదుచ్చేరిలో చెరువులను తలపిస్తున్న రోడ్లు

# తుఫాను ధాటికి తీరం విలవిల

>> రోడ్డు కోతకు గురైంది. మాయపట్నం, అమీనాబాద్, సూరాడపేట, జగ్గరాజుపేట, కొత్తపట్నం, సుబ్బంపేటలలో మత్స్యకారులకు తీవ్రనష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. అలల దాటికి బోట్లు, వలలు దెబ్బతిన్నాయని మత్స్యకారులు అంటున్నారు. వాతావరణం అనుకూలంగా లేని కారణంగా.. విశాఖపట్నం నుంచి రాకపోకలు నిర్వహించాల్సిన విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. చెన్నై నుంచి విశాఖపట్నం వచ్చే విమాన సర్వీస్, విశాఖపట్నం నుంచి చెన్నై వెళ్లే విమాన సర్వీస్ రద్దు అయింది. తిరుపతి నుంచి విశాఖపట్నం వచ్చే విమాన సర్వీస్, విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్లే విమాన సర్వీస్ కూడా రద్దు అయింది. దీంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

**విజయవాడ విమానాశ్రయం నుంచి పలు సర్వీసులు రద్దు**

విజయవాడ అంతర్జాతీయ విమానశ్రయం నుంచి రాకపోకలు సాగించే పలు విమాన సర్వీసులను రద్దు చేశారు. చెన్నై విమానాశ్రయాన్ని మూసివేయడంతో అక్కడినుంచి గన్నవరానికి రాకపోకలు నిర్వహించాల్సిన రెండు ఇండిగో విమానాలు రద్దు అయ్యాయి. తిరుపతి, షిర్డీ విమాన సర్వీసులు కూడా రద్దు అయ్యాయి. చెన్నై, షిర్డీ, తిరుపతి వెళ్లాల్సిన ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. తిరుపతి (రేణిగుంట) విమానాశ్రయంలోని రన్‌వేపై నీళ్లు చేరడంతో ఏడు విమాన సర్వీసులు రద్దు అయ్యాయి.

తుపాను నేపథ్యంలో చెన్నై, తిరుపతి వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో చెన్నై ఎయిర్ పోర్టును అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. చెన్నై నుంచి హైదరాబాద్ రావాల్సిన మూడు విమానాలను రద్దు చేశారు. హైదరాబాద్ నుంచి చెన్నై వెళ్లాల్సిన విమానాలు కూడా రద్దయ్యాయి. హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లాల్సిన ఏడు విమానాలతో పాటు తిరుపతి నుంచి హైదరాబాద్ విమానాలను రద్దు చేసినట్లు ఎయిర్ లైన్స్ ప్రకటించాయి. ప్రతికూల వాతావరణం వల్ల దాదాపు పది విమానాలు రద్దు చేసినట్లు ఎయిర్ పోర్ట్ అధికారులు వెల్లడించారు. ముంబయి, త్రిపుర వెళ్లే పలు విమాన సర్వీసులు కూడా రద్దు చేశారు.

# రైతన్నకు తీవ్ర నష్టం

>> మండలాల్లో కూడా వర్షం ప్రభావం తీవ్రం కావడం వలన అక్కడి నుంచి ప్రవహిస్తున్న నదుల నీళ్లు లోతట్టు గ్రామాల వైపు మళ్లుతున్నాయి. అధికారులు ప్రతి రెండు మూడు గంటలకు వర్షపాతం వివరాలు సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేస్తున్నారు. ప్రత్యేకించి సరిహద్దు మండలాల్లోని వర్షపాతం ఎక్కువగా నమోదవుతోంది. ఈ వర్షంతో ఇప్పటికే పలుచోట్ల తీరప్రాంత గ్రామాలు విలవిల్లాడుతుంటే, మరోవైపు పులికాట్ సరస్సులోకి వరదనీరు విస్తృతంగా ప్రవహిస్తోంది. ఇప్పటికే ఇక్కడ మత్స్యకారులు వేటను మానుకొని కుప్పాలలోనే తలదాచుకుంటున్నారు. రేవుల్లో ఉంచిన పడవలు దెబ్బతిన్నాయని పలువురు జాలర్లు తెలిపారు. కనీసం తాము మండల కేంద్రానికి వచ్చి చెప్పుకుందామన్నా ఎడతెరిపి లేని వర్షాలు, సక్రమంగా లేని రహదారుల వలన సాధ్యం కావడం లేదన్నారు. పాముల కాలువ సమీపంలో ఇప్పటికే పంట పొలాలు మునిగిపోగా, కాళంగి నది వాటంబేడు రోడ్డులోకి ఏ క్షణమైనా ప్రవహించడానికి సిద్ధంగా నీటి ప్రవాహం పెరిగింది. ఆదివారం సాయంత్రానికి మండల పరిధిలోని పాముల కాలువ, కరిపేటి కాలువలకు కూడా వర్షపు నీరు ఎక్కువగా చేరడంతో ఆ పరివాహక పంట పొలాల రైతులు భయపడుతున్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణ

>> లకు చంద్రబాబు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఇసుక డిమాండ్ పెరుగుతున్న దృష్ట్యా సరఫరా పెంచాల్సిందిగా సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇసుక లభ్యత, ధరలు, అక్రమ రవాణా, సరఫరా ఇతర ఫిర్యాదులపై ముఖ్యమంత్రి అధికారులతో కీలకంగా వర్చువల్ సమావేశాల ద్వారా సమీక్షిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, ఎదురవుతున్న ఇబ్బందుల నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఇసుక లభ్యతపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇసుక లభ్యత, పారదర్శకంగా సరఫరా, అక్రమాల నియంత్రణ వంటి అంశాలపై ముఖ్యమంత్రి మరోమారు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇసుక లభ్యతను పెంచాల్సిందిగా సిఎం ఆదేశించారు. రవాణా, తవ్వకం వ్యయం భారం వినియోగదారులపై ఎక్కువగా పడకుండా చూడాలని సూచించారు. జిల్లాల్లో ఇసుక ధరల్ని పునః సమీక్షించాల్సిందిగా సిఎం ఆదేశాలు జారీ చేశారు.

# ఫెంగల్ తుఫాన్‌తో ఎడతెరపిలేని వానలు

## • నిండిన జలాశయాలు • గోగర్భండ్యామ్ గేట్లు ఎత్తివేత

**తిరుమల,డిసెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరపిలేని భారీ వర్షాలకు తిరుమలలోని ఐదు ప్రధానజలాశయాలు వరద నీటితో పూర్తిగా నిండిపోయాయి. రెండురోజులుగా భారీ వర్షాలతో తిరుమలలో ప్రధాన జలాశయాలు గోగర్భమ్‌డ్యామ్, ఆకాశగంగ,పాపవినాశనమ్, కుమారధార,పసుపుధారతీర్థాలకు వరదనీరు చేరింది. ఆదివారం ఉదయం 6గంటలకే జలాశయాలన్నీ దాదాపు పూర్తిస్థాయి నీటిసామర్థ్యం వరదనీటితో నిండిపోయి నిండుకుండల్లా ఉన్నాయి. ఆదివారం తెల్లవారుజామున 5గంటల ప్రాంతంలో గోగర్భమ్ డ్యామ్, పాపవినాశనమ్ డ్యామ్ గేట్లును తెరిచి నీటిని బయటకు వదలిపెట్టారు. ఇప్పటికే ముందు జాగ్రత్తగా పాపవినాశమ్ మార్గం, శ్రీవారిమెట్లుదారులు మూసివేశారు. భక్తులను అనుమతించడంల లేదు. తమిళనాడులో తుఫాన్ తీరం దాటడంతో ఆదివారం ఉదయం నుండి తిరుపతి జిల్లాలో తిరుపతి,తిరుమల,శ్రీకాళహస్తి,సత్యవేడు ప్రాంతాల్లో వర్షం తగ్గుముఖం పట్టింది.

**నిండిన జలాశయాలు:**

తిరుమలకు ప్రధాన తాగునీటి జలాశయమైన గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు కాగా పూర్తిస్థాయిలో నీరు చేరింది. దీంతో గేట్లను తెరిచి నీటిని వదిలారు. గోగర్భం డ్యామ్‌లోనే నిండిన నీటితో తిరుమల అవసరాలకు ఐదారునెలలు సరిపడే నీరుచేరింది. పాపవినాశనం 697.14అడుగులు పూర్తిస్థాయిలో నీటితో కళకళలాడుతోంది. పాపవినాశనం గేట్లు మంగళవారం తెల్లవారుజామున తెరిచి నీటిని బయటకు విడుదలచేశారు.

ఆకాశగంగ జలాశయమ్ కూడా 685లక్షల గ్యాలన్లునీటి సామర్థ్యంతో నిండుకుంది. ఈ గేట్లను తెరిచారు. ఇక తిరుమలలో మరో రెండు ప్రధాన పెద్దజలాశయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. ఈరెండు జలాశయాల నీటిసామర్థ్యం కుమార ధార ప్రాజెక్టు 890.80మీటర్లుకాగా వరదనీరు 898.24మీటర్లు చేకింది. పసుపుధారప్రాజెక్టు 896.35మీటర్లుకాగా 898.24మీటర్లు అత్యధికంగా వరదనీరు చేరింది. రెండు జలాశయాల్లో పసుపు ధార2,833లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం,కుమారధారతీర్థం 4,258లక్షల గ్యాలన్లు నీటిసామర్థ్యం. ఈ రెండు కూడా పూర్తిగా వరదనీటితో నిండిపోయాయి. తిరుమలలోని ఐదు జలాశయాలు కలిపి 14,304, 49లక్షలగ్యాలన్లు నీటిసామర్థ్యం. ఈ జలాశయాలు నిండుకోవడంతో మరో ఏడాదిన్నర వరకు నీటిసమస్యతలెత్తే అవకాశం లేదు. రెండేళ్ళ తరువాత మళ్ళీ ఇప్పుడు తిరుమలలోని జలాశయాలన్నీ వరదనీటితో నిండుకోవడంతో టిటిడి అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా భక్తుల సంఖ్య రోజుకు లక్షమంది వరకు తిరుమలకు వస్తుండటంతో నీటివాడకం కూడా అధికంగానే ఉంది. తిరుమలలో మంచినీటి సమస్య ఇబ్బందులు తప్పినట్లేనని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, వాటర్‌వర్క్సు విభాగం అధికారులు భావిస్తున్నారు.



గోగర్భండ్యామ్ పూర్తిగా నిండటంతో గేట్లు తెరచి నీటిని కిందకు విడుదల చేస్తున్న దృశ్యం




బంగ్లాదేశ్‌లో చిన్మోయ్ కృష్ణదాస్ అరెస్టుకు నిరసనగా బెంగళూరులో ఆదివారం ఆందోళన చేస్తున్న ఇస్కాన్ సభ్యులు

# టాస్క్‌ఫోర్స్ కమిటీలు

>> సంబంధించి సమస్యలను సులభతరం చేయడంతో పాటు క్లిష్టమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోంది. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలోని ఈ కమిటీలో 12 సభ్యులుంటారు. ఈ కమిటీలో జలవనరుల శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ, విద్యుత్ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ, సీసీఎల్ ఎ ఛీఫ్ కమిషనర్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, గనులు, భూగర్భవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, రవాణా, ఆర్ బీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, అటవీ శాఖ ప్రిన్సిపల్ ఛీఫ్ కన్సర్వేటర్, రీజనల్ ఆఫీసర్, రీజనల్ ఆఫీసర్, ఆర్ బీ, ఆర్ ఎస్ డబ్ల్యూ ఛీఫ్ ఇంజనీర్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కనస్ట్రక్షన్ రోడ్ సేఫ్టీ ప్రాజెక్ట్స్ సికింద్రాబాద్ ) సభ్యులుగా ఈ కమిటీ ఉండనుంది. మంత్రి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలోని ఈ కమిటీ ప్రతి నెల సమావేశం కావడంతో పాటు, రాష్ట్రంలో జాతీయ రహదారుల పనులు వేగవంతం కావడానికి ఆయా సమస్యలు పరిష్కరించడంతో పాటు, తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడం జరుగుతుందని మంత్రి జనార్దన్‌రెడ్డి తెలిపారు.

# తప్పుకున్న జనసేన

>> కలు జరగనున్నాయి. ఈ ముగ్గురిలో ఇద్దరు మళ్లీ పోటీకి దిగబోతున్నారు. బీద మస్తాన్‌రావు తెలుగుదేశం పార్టీ నుంచి ,ఆర్ కృష్ణయ్య భారతీయ జనతా పార్టీ తరపున తిరిగి బరిలో నిలవబోతున్నారు. మోపిదేవి స్థానాన్ని కొత్తవారికి ఇవ్వనున్నారు. మూడో సీటు కూడా టిడిపి ఖాతాలోకి రానున్న నేపథ్యంలో ఆ పార్టీకి చెందిన ఆశావహులు గట్టిగానే ప్రయత్నాలు చేసుకుంటున్నారు. కంభంపాటి రామ్మోహన్‌రావు, భాష్యం రామకృష్ణ ,వంగవీటి రాధాకృష్ణ తదితరులు ఈ ప్రయత్నాల్లో ఉన్నారు. ఇప్పుడు ఉప ఎన్నికలు జరుగుతున్న స్థానాలకు మిగిలిన పదవీకాలం విషయానికొస్తే మోపిదేవి 2026 జూన్ వరకు, మస్తాన్ రావు, కృష్ణయ్యల పదవీకాలం 2028 జూన్ వరకూ ఉన్నాయి.

# విభజన సమస్యలపై నేడు 2 రాష్ట్రాల సిఎస్‌ల సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు1:** రాష్ట్ర విభజన సమస్యలు, పరిష్కారంపై సోమవారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు నీరబ్‌కుమార్ ప్రసాద్, శాంతికుమారి ఆధ్వర్యంలో సమావేశం జరగనుంది. విజయవాడ వేదికగా జరిగే ఈ సమావేశంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన పెండింగ్, ద్వైపాక్షిక అంశాలపై ఇరు రాష్ట్రాల అధికారులు చర్చించనున్నారు. ఇంధన శాఖ, ఆర్థిక శాఖ, కన్స్యూమర్ అఫైర్స్ ఫుడ్ అండ్ సివిల్ సప్లస్, కార్మిక, ఫ్యాక్టరీల శాఖ, రెవెన్యూ, ఎక్సైజ్స్, హోంశాఖ అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు. ఏపీ, తెలంగాణకు చెందిన సుమారు 20 మంది ఐఎఎస్, 4 ఐపీఎస్ అధికారులు, సెక్రటేరియట్ అధికారులు సమావేశంలో పాల్గొననున్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 01/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 487722
2nd Prize Rs.7000/- 35934
3rd Prize Rs.3500/-
01052 02214 28507 31409 39327
56448 69824 76225 85457 89228
4th Prize Rs.200/-
1390 1595 1602 2235 3440
4335 4720 5343 7035 8652
5th Prize Rs.100/-
0204 1573 1958 2020 5460
5575 7065 7505 7681 8921
6th Prize Rs.50/-
0005 1592 4362 5830 7002 8699
0144 1635 4457 5891 7372 8822
0189 1933 4494 5919 7486 8960
0211 2053 4513 5999 7508 8999
0233 2241 4519 6195 7521 9052
0245 2657 4555 6201 7562 9060
0283 2779 4571 6264 7605 9084
0519 3054 4841 6332 7644 9240
0731 3184 5001 6349 7717 9395
1004 3199 5252 6399 7887 9646
1101 3535 5399 6444 7944 9705
1250 3631 5446 6543 7975 9725
1252 3650 5477 6555 8221 9818
1379 3725 5617 6760 8340 9898
1497 4027 5619 6849 8516 9902
1518 4040 5693 6851 8605
1527 4098 5716 6997 8662

SINGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 497681
2nd Prize Rs.7000/- 35037
3rd Prize Rs.3500/-
10694 26112 42685 50724 65802
66527 70288 77383 78065 92016
4th Prize Rs.200/-
0969 2178 2453 3045 4629
4743 7307 8565 9035 9794
5th Prize Rs.100/-
0298 3199 3847 6449 7031
7081 7352 7830 7883 9408
6th Prize Rs.50/-
0015 1848 3582 5371 6918 8655
0025 1898 3658 5389 6991 8823
0029 2042 3849 5597 6992 8883
0079 2054 4029 5823 7336 8889
0179 2109 4060 5922 7348 8906
0391 2295 4134 5925 7426 9286
0508 2617 4144 5988 7436 9299
0589 2666 4231 6054 7494 9411
0752 2767 4304 6301 7720 9473
0931 2821 4326 6399 7874 9498
1052 3104 4328 6408 7886 9560
1061 3152 4559 6414 7988 9605
1112 3181 4579 6467 8049 9825
1138 3239 4670 6574 8072 9887
1263 3267 4853 6613 8179 9893
1530 3429 5087 6787 8269
1788 3447 5300 6810 8550

KUIL SERIES Dr No:22
1st Prize Rs.100000/- 863952
2nd Prize Rs.7000/- 30133
3rd Prize Rs.3500/-
09278 17665 19929 26557 35447
57135 73073 82348 91320 92296
4th Prize Rs.200/-
0746 1440 2578 3765 4094
4279 4952 5934 7127 8062
5th Prize Rs.100/-
2400 4743 5365 6854 7779
8493 8944 9232 9473 9644
6th Prize Rs.50/-
0028 1794 3263 4665 6671 8297
0091 1868 3273 4839 6692 8438
0275 1882 3288 5047 7235 8442
0298 1897 3370 5111 7399 8500
0337 2258 3510 5289 7432 8640
0447 2455 3806 5356 7437 8654
0494 2581 3869 5375 7466 8904
0592 2639 3884 5416 7488 8933
0677 2655 4029 5429 7624 8955
0702 2745 4032 5735 7658 9321
0737 2758 4065 5801 7944 9403
0902 2898 4129 5920 8102 9556
0912 2978 4452 6042 8131 9599
1008 3148 4481 6192 8138 9844
1192 3162 4534 6324 8191 9936
1243 3166 4567 6416 8252
1302 3235 4635 6661 8291

ROSA SERIES Dr No:22
1st Prize Rs.100000/- 528366
2nd Prize Rs.7000/- 40053
3rd Prize Rs.3500/-
35846 59494 60849 63027 63124
71828 80036 82714 83744 93314
4th Prize Rs.200/-
1903 2094 2205 2953 5234
5247 5976 6909 7462 8841
5th Prize Rs.100/-
0158 0973 1190 2891 6520
6996 7537 8001 8330 9031
6th Prize Rs.50/-
0010 1543 4102 5847 6929 9000
0012 1653 4118 5890 7039 9140
0240 1803 4205 5919 7042 9197
0245 1931 4250 6009 7209 9208
0371 2221 4328 6148 7211 9288
0414 2342 4517 6173 7301 9300
0533 2347 4609 6177 7320 9451
0568 2458 4857 6178 7356 9484
0691 2530 4964 6293 7520 9639
0754 2651 5082 6372 7849 9647
0826 2729 5354 6377 8107 9804
0876 2770 5428 6552 8254 9862
0964 2922 5524 6630 8353 9881
0987 3247 5542 6753 8566 9906
1385 3415 5652 6754 8655 9957
1448 3770 5665 6840 8730
1493 4074 5792 6865 8867

DEAR SERIES Dr No:22
1st Prize Rs.100000/- 982293
2nd Prize Rs.7000/- 42566
3rd Prize Rs.3500/-
01308 12805 20680 30068 44379
72613 73792 77205 79783 84013
4th Prize Rs.200/-
0212 0575 0942 2026 3493
3584 7129 7200 8312 9013
5th Prize Rs.100/-
0427 2203 2649 3334 5659
6907 7177 8934 9661 9778
6th Prize Rs.50/-
0036 1373 3481 5208 7110 8253
0080 1430 3544 5242 7135 8393
0099 1881 3708 5364 7252 9002
0168 2239 3723 5409 7356 9007
0356 2315 3876 5429 7378 9014
0554 2448 3992 5451 7535 9038
0572 2487 4172 5595 7580 9117
0694 2789 4431 5614 7704 9241
0724 2904 4517 5781 7706 9268
0760 3124 4565 5919 7869 9336
0803 3171 4617 6368 7881 9461
0822 3191 4700 6408 8084 9487
0909 3198 4704 6549 8113 9620
0976 3249 4907 6780 8142 9864
1333 3317 5043 6970 8149 9906
1334 3333 5056 7040 8202
1351 3396 5080 7068 8239

THANGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 366105
2nd Prize Rs.7000/- 62039
3rd Prize Rs.3500/-
44126 54210 63604 66058 68489
78849 79819 80645 97461 98981
4th Prize Rs.200/-
1479 1828 2016 3307 3954
4506 6140 6667 9003 9193
5th Prize Rs.100/-
0818 1348 1629 1651 2459
3367 3641 5019 7732 9919
6th Prize Rs.50/-
0182 1468 3449 5355 6490 8458
0335 2096 3539 5363 6798 8471
0377 2176 3590 5470 6908 8487
0426 2253 3635 5508 6909 8648
0529 2272 3708 5542 6996 8759
0647 2283 3804 5840 7209 8810
0697 2290 3838 5910 7252 8831
0710 2355 4037 5926 7381 8858
0893 2369 4349 5991 7388 9165
1024 2383 4364 6062 7467 9252
1086 2680 4461 6196 7518 9261
1239 2718 4470 6233 7532 9397
1264 2766 4968 6240 7550 9525
1265 2895 5052 6261 7706 9734
1291 3254 5061 6298 7980 9742
1366 3423 5148 6370 8080
1377 3431 5185 6448 8399

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 126216
2nd Prize Rs.7000/- 99067
3rd Prize Rs.3500/-
04404 14866 21509 25629 30595
39345 40375 46564 65133 78338
4th Prize Rs.200/-
0442 0739 1479 2180 3348
3977 6887 8409 8524 9537
5th Prize Rs.100/-
0382 1194 3389 3538 4947
5724 6995 7115 8520 9866
6th Prize Rs.50/-
0009 1641 3134 5135 6473 8060
0294 1690 3202 5138 6479 8165
0453 1713 3266 5284 6507 8172
0499 1767 3317 5342 6835 8204
0503 2018 3336 5478 6937 8218
0505 2112 3531 5522 7107 8290
0521 2117 3649 5796 7127 8366
0775 2450 3665 5833 7150 8419
0790 2524 3956 5920 7248 8510
0870 2533 3976 6015 7343 8641
1082 2797 4348 6024 7356 8798
1131 2837 4499 6063 7476 9117
1181 2842 4757 6136 7704 9431
1257 2888 4834 6184 7724 9527
1388 2917 5059 6369 7743 9894
1425 3010 5060 6442 7879
1474 3133 5083 6452 7932

NALLANERAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 213216
2nd Prize Rs.7000/- 87835
3rd Prize Rs.3500/-
16598 21145 25193 26270 27905
53970 59803 65613 77423 95689
4th Prize Rs.200/-
0173 1006 1975 4427 4584
5817 6168 6899 7558 9689
5th Prize Rs.100/-
2885 3004 4141 4315 6562
7034 7184 7192 7551 9470
6th Prize Rs.50/-
0036 2105 3665 5622 7093 8727
0153 2130 3679 5667 7227 8803
0184 2207 3949 5782 7419 8855
0185 2269 3962 5815 7461 8982
0299 2278 4114 6025 7597 9081
0369 2309 4266 6107 7706 9090
0431 2489 4417 6219 7791 9110
0729 2493 4482 6242 7864 9315
0742 2501 4512 6254 7958 9401
0812 2653 4674 6272 8004 9571
1220 2685 5178 6409 8016 9660
1305 2709 5246 6455 8181 9796
1522 2780 5281 6754 8224 9866
1676 3108 5300 6931 8522 9877
1804 3290 5590 7018 8588 9968
1835 3433 5593 7059 8599
2062 3607 5608 7068 8676

KUMARAN SERIES Dr No:22
1st Prize Rs.100000/- 926959
2nd Prize Rs.7000/- 62471
3rd Prize Rs.3500/-
02576 10155 10690 21576 39157
67961 68422 86982 91820 96469
4th Prize Rs.200/-
1255 1403 2844 3259 3573
4761 5290 5783 8674 9238
5th Prize Rs.100/-
0124 0398 0824 2905 4055
5162 5908 7547 8097 9091
6th Prize Rs.50/-
0031 1235 3022 4586 6518 8806
0067 1251 3026 4657 6633 9030
0102 1617 3209 4802 6637 9084
0156 1683 3216 4975 6722 9145
0207 1743 3270 5128 6916 9288
0235 1901 3325 5151 7155 9359
0259 1952 3626 5201 7441 9394
0337 1958 3637 5231 7753 9395
0374 2073 3660 5234 7831 9507
0589 2237 3890 5313 8168 9537
0800 2374 3940 5335 8260 9575
0861 2393 4291 6087 8297 9659
0999 2793 4336 6304 8379 9682
1075 2820 4514 6314 8461 9702
1151 2885 4537 6357 8628 9943
1167 2974 4546 6397 8629
1209 2998 4575 6467 8691

VISHNU SERIES Dr No:22
1st Prize Rs.100000/- 135841
2nd Prize Rs.7000/- 74872
3rd Prize Rs.3500/-
21639 33114 36124 45673 46672
51505 68100 80850 94835 96635
4th Prize Rs.200/-
1408 1999 2524 3203 3758
4840 7498 7849 8925 9595
5th Prize Rs.100/-
0356 0847 1315 2651 3176
4868 6035 6726 7452 8004
6th Prize Rs.50/-
0071 1623 2739 4516 6636 7880
0132 1686 2755 4615 6645 8177
0170 1810 2812 4667 6708 8182
0226 1820 2901 4767 6839 8200
0254 1854 2950 4783 6863 8271
0549 1861 3110 4875 6950 8344
0613 1900 3138 5047 6985 8387
0708 1904 3205 5201 6992 8610
0768 2048 3400 5349 7080 8767
0913 2061 3449 5809 7112 8871
0991 2129 3576 5818 7466 9112
1004 2149 3892 6000 7502 9488
1103 2477 4055 6197 7583 9516
1106 2509 4177 6301 7598 9812
1305 2693 4285 6344 7612 9958
1440 2703 4382 6566 7712
1462 2713 4463 6612 7745

SWARNALAXMI SERIES Dr No:22
1st Prize Rs.100000/- 638853
2nd Prize Rs.7000/- 51397
3rd Prize Rs.3500/-
16277 27118 27775 49741 51166
51725 62974 73391 84752 95703
4th Prize Rs.200/-
2408 2545 2911 5498 6180
6245 6655 6910 7505 8539
5th Prize Rs.100/-
0293 0321 1535 1633 3230
3925 5346 6532 7086 8818
6th Prize Rs.50/-
0149 1885 3570 5090 7018 8630
0160 1999 3577 5102 7162 8641
0193 2090 3766 5176 7220 8663
0286 2198 3936 5198 7413 8748
0552 2329 3984 5348 7542 8850
0717 2611 4038 5383 7549 8943
0746 2627 4126 5539 7563 9140
0990 2706 4416 5758 7596 9202
1010 2742 4530 5763 7741 9211
1120 2834 4577 5768 7778 9328
1200 2851 4646 5943 8035 9388
1251 2864 4723 6076 8043 9603
1287 2989 4756 6091 8112 9730
1370 3004 4808 6206 8277 9832
1410 3482 4840 6217 8343 9892
1674 3491 4891 6224 8376
1814 3546 5033 6911 8558

LION SERIES Dr No:22
1st Prize Rs.100000/- 126112
2nd Prize Rs.7000/- 94579
3rd Prize Rs.3500/-
15673 26336 26789 37708 48780
59112 59937 72349 72794 83387
4th Prize Rs.200/-
0374 0819 1663 2762 5748
7141 8409 8857 9349 9658
5th Prize Rs.100/-
0670 0752 0801 1562 1876
4833 5215 5867 8895 8943
6th Prize Rs.50/-
0098 1407 4299 5484 6847 8770
0439 1520 4302 5512 6857 8809
0449 1532 4362 5572 6926 8816
0477 1664 4378 5668 7136 8837
0534 2233 4407 5779 7195 8860
0550 2451 4667 6077 7201 8878
0607 2505 4701 6084 7329 8882
0616 2977 4749 6090 7331 8983
0703 3413 4886 6110 7641 8986
0770 3489 4901 6137 7711 9060
1007 3494 4924 6197 7885 9086
1141 3548 5013 6229 7913 9375
1164 3635 5049 6307 8053 9411
1217 3661 5158 6404 8175 9441
1338 4087 5184 6616 8394 9716
1340 4144 5307 6680 8706
1360 4210 5479 6755 8708


# టిసిఎస్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

>> ఇస్తూ ప్రభుత్వం ఉత్తరం జారీ చేసింది. అంతేకాకుండా టిసిఎస్ కార్యకలాపాలు త్వరితగతిన ప్రారంభమయ్యేందుకు సంబంధిత అధికారులు అందరూ సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

తొలి దశలో 2000 మంది ఉద్యోగులతో కార్యకలాపాలను ప్రారంభించనుంది. అదనపు నిర్మాణాల కోసం మరొక 1600 చదరపు మీటర్ల కూడా టిసిఎస్‌కు ప్రభుత్వం కేటాయించింది. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఋషికొండ పై హిల్ నెంబర్ 1,2 లలో ఐటి పరిశ్రమల ఏర్పాటుకు అంకురార్పణ జరిగింది. అయితే చాలాకాలం ఈ కొండపై మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో గత ప్రభుత్వాలు పెద్దగా చొరవ చూపకపోవడంతో దిగ్గజ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించడానికి ఆసక్తి చూపలేదు. ఆ తర్వాత కాలంలో చిన్న చిన్న ఐటీ కంపెనీలు మాత్రమే ఇక్కడికి వచ్చాయి తప్ప పెద్ద కంపెనీలు ఇక్కడికి వచ్చేందుకు మొగ్గు చూపలేదు. కొద్ది కాలం కిందట ఇన్ఫోసిస్ విశాఖ ఐటీ సెజ్ నుంచి కార్యకలాపాలు మొదలుపెట్టింది. తాజాగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఐటీ మంత్రిగా ఉన్న లోకేష్ విదేశాల్లో పర్యటించి ఐటి పరిశ్రమలను మన రాష్ట్రానికి రప్పించేందుకు విశేష కృషి చేశారు. ఆ ప్రయత్నంలోని భాగంగానే టిసిఎస్ విశాఖకు వచ్చిందని చెప్పటంలో ఏ మాత్రం సందేహం లేదు. యాంకర్ ఐటీ కంపెనీగా టిసిఎస్ కార్యకలాపాలు ప్రారంభిస్తే, మరిన్ని ఐటీ కంపెనీలు ఈ ప్రాంతానికి తరలి రానున్నాయి.

**20,000 మందికి పరోక్ష ఉపాధి**

ఐటీ దిగ్గజ సంస్థ టిసిఎస్ విశాఖలో కార్యకలాపాలు ప్రారంభిస్తే ప్రత్యక్షంగా 10,000 మందికి, పరోక్షంగా 20 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఋషికొండ ఐటీ పార్క్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఓ.నరేష్ కుమార్ తెలియజేశారు. టిసిఎస్ రాకతో మరిన్ని ఐటి కంపెనీలు విశాఖకు వస్తాయని దీనివలన అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన చెప్పారు. టిసిఎస్ వంటి ప్రముఖ సంస్థను విశాఖకు రప్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్ తీసుకున్న చొరవకు నరేష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రమాదంలో ముగ్గురు డాక్టర్లు మృతి

>> స్థానిక భారత్ పెట్రోల్‌బంక్ సమీపంలో జాతీయ రహదారి-42పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వైద్యులు దుర్మరణం చెందారు. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా వున్నాయి. విజయనగర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఓపిడి) బళ్లారికి చెందిన ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న ముగ్గురు వైద్యులు బ్యాంకాక్ విహారయాత్ర ముగించుకుని తిరిగి స్వస్థలానికి వెళుతూ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వైద్యులు కన్నుమూశారు. బళ్లారికి చెందిన ప్రభుత్వాసుపత్రి వైద్యులు డాక్టర్ యోగేష్, డాక్టర్ గోవిందరాజ, డాక్టర్ అమరేగౌడ విహారయాత్ర కోసం బ్యాంకాక్‌కు వెళ్లారు. విదేశీయాత్ర ముగించుకుని రాత్రి బెంగుళూరు విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడినుండి కారులో బళ్లారికి బయలుదేరారు. అర్ధరాత్రి దాటిన తరువాత అనంతపురం జిల్లా విడపనకల్లు వద్ద జాతీయ రహదారిపై వీరి వాహనం ప్రమాదానికి గురైంది. పొగమంచు కారణంగా వేగంగా వెళుతున్న కారు చెట్టును ఢీ కొట్టినట్లు సమాచారం. ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయింది. అతివేగంగా వచ్చి చెట్టును ఢీ కొనడంతో ముగ్గురు వైద్యులు గోవిందరాజ (52), యోగేష్ (54), ప్రైవేటు ఆసుపత్రి మేనేజర్ వెంకటనాయుడు (53) అక్కడికక్కడే మృతి చెందగా అమరేగౌడకు తీవ్రగాయాలయ్యాయి. అతన్ని బళ్లారి ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను బళ్లారి ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని గుంతకల్లు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏబివిఎస్‌బి శ్రీనివాస్ పరిశీలించారు.

# సియోనిహైవేపై రోడ్డుప్రమాదం

## అంబులెన్స్ తిరగబడి నలుగురు మృతి

**సియోని(ఎంపి), డిసెంబరు 1:** ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లానుంచి బీహార్‌కు వెళుతున్న ఓ అంబులెన్స్ ప్రమాదం పెను విషాదాన్ని నింపింది. ఓ రోగినికర్నూలు జిల్లానుంచి బీహార్‌లోని చంపారన్‌కు తరలిస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాలో ఆదివారం ఉదయం ఓ పాదచారుడిని ఢీకొట్టిన అంబులెన్స్ఆ తర్వాత స్తంభాన్ని ఢీకొని బోల్తాపడిందని పోలీసులు తెలిపారు. జబల్‌పూర్ నాగ్‌పూర్ హైవే ఎన్‌హెచ్34పై చోటుచేసుకున్న ఈ ఘటనలో నలుగురు మృతిచెందగా ఐదుగురికి గాయాలయినట్లు తెలిపారు. అనిశ్‌షా(18) అనే రోగిని కర్నూలునుంచి బీహార్‌లోనిచంపారన్‌లో తమ స్వగ్రామానికి తరలిస్తుండగా ఈఘటన జరిగింది. ప్రమాదం సమయంలో అంబులెన్స్‌లో ఇద్దరు డ్రైవర్లతోపాటు అనిష్‌షా కుటుంబసభ్యులు ఆరుగురు ఉన్నారు. ఈ క్రమంలో మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాలో పాదచారుడిపైకి దూసుకెళ్లిన అంబులెన్స్ ఆ తర్వాత ఒక స్తంభం ఢీకొని బోల్తాపడింది. ఈప్రమాదంలో మృతులను 35 ఏళ్లప్రమిత షా, నాలుగేళ్లప్రిన్స్‌షా, 36 ఏళ్ల ముకేష్‌షా, 40 ఏళ్ల సునీల్‌షాగా గుర్తించారు.

## వారం - వర్జ్యం

తేది : 02-12-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
పాడ్యమి మ.12.44
జ్యేష్ఠ మ.3.45
వర్జ్యం రా.12.03-1.43
దు.మ.12.27-1.12, 2) మ.2.41-3.26
శుభసమయం : ఉ.6.00-6.50,
సా.3.50-4.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** స్కాలర్‌షిప్‌లు లభిస్తాయి. వస్తు భద్రతకు ఎక్కువ ప్రాముఖ్యత నిస్తారు. అరుగుదల లోపిస్తుంది.

**వృషభం :** ఋణాలు మీద వడ్డీలు తగ్గించుకోవడానికి చేసే ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**మిథునం:** దూరప్రాంతాలలోని మీ వారి క్షేమ సమాచారం తెలుస్తుంది. ప్రముఖులతో పరిచయాలు.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. వ్యవహారాలు అనుకూలిస్తాయి.

**సింహం:** అన్నింటా మీదే పైచేయిగా ఉంటుంది. సంఘసేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటారు.

**కన్య :** గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. షేర్లు భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల :** దీర్ఘకాలిక ఋణాలను కొంతవరకు తీర్చగలుగుతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**వృశ్చికం:** మంచికి పోయి ఒక సందర్భంలో చెడ్డవారు అవతారు. నేర్పు, ఓర్పు నైపుణ్యాలను కలిగి ఉంటారు.

**ధనుస్సు:** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. శత్రువులు సమస్యలను సృష్టించినా అధిగమిస్తారు.

**మకరం:** నూతన పెట్టుబడుల విషయాలలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**కుంభం:** ఉద్యోగులు విధి నిర్వహణలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**మీనం :** కుటుంబ బాధ్యతలను కొంతవరకు తీర్చుకోగలుగుతారు. శ్రమకు తగిన ఫలితం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## న్యాయశాఖ జ్యుడీషియల్ ఆఫీసర్ల పదవీ విరమణ వయసు పెంపు

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని న్యాయశాఖ జ్యుడిషియల్ ఆఫీసర్ల( న్యాయాధికారులు ) పదవీ విరమణ వయసును పెంపు చేస్తూ ప్రభుత్వ జీవో ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ తెలిపారు. ఇప్పటి వరకు పదవి విరమణ వయసు 60 సంవత్సరాలు కాగా, ఒక సంవత్సరం పెంచి పదవీ విరమణ వయసును 61 గా జీవో జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఉత్తర్వులు 1 నవంబరు 2024 నుండి అమల్లోకి వస్తాయని తెలిపారు. రాష్ట్రంలోని న్యాయశాఖ జ్యుడిషియల్ ఆఫీసర్లకు పదవి విరమణ వయస్సును పెంచుతున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. అన్నట్లుగానే వారి రిటైర్‌మెంట్ వయసును ఎన్టీఏ ప్రభుత్వం పెంచింది.ఆ దిశలో ఉత్తర్వులు జారీ చేసింది.



## గరుగుబిల్లిలో అక్రమ మైనింగ్ ఆపాలి: సిపిఐ నేత రామకృష్ణ

**ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు లేఖ**

**విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** గరుగుబిల్లి అక్రమ మైనింగ్ వ్యవహారంపై వాస్తవాలు బయట పెట్టాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ లేఖ రాశారు. ఇక్కడ జరుగుతున్న అక్రమ మైనింగ్‌ను నియంత్రించాలన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలంలో అత్యం మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అక్రమ మైనింగ్‌ను ఆపాలని అందులో కోరారు. ఈ ప్రాంతంలో డ్రిల్లింగ్ వల్ల భూగర్భ జలాలు, తాగునీరు కలిషితమైపోయాయమిన పేర్కొన్నారు. కిడ్నీ వ్యాధులకు గురై ఇప్పటికే 12 మంది మృతి చెందగా అనేక మంది అనారోగ్యం పాలయ్యారని చెప్పారు. అక్రమ మైనింగ్ గోతులవల్ల కొండపైనుంచి దిగువ పొలాలకు వర్షపు నీరుఅందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అత్యం మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌పై కఠిన చర్యలు చేపట్టాలని రామకృష్ణ లేఖలో కోరారు.

## దేశంలోని వైద్యులందరికీ జాతీయ వైద్య కమిషన్ యూనిక్ ఐడీ జారీ

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలోని వైద్యులందరికీ జాతీయ వైద్య కమిషన్ యూనిక్ ఐడీ నంబరు జారీ చేస్తోంది. ఆయా రాష్ట్రాల్లోని వైద్య మండళ్లు జారీచేసే రిజిస్ట్రేషన్ నంబరుకు ఇది అదనంగా ఉంటుంది. దీనివల్ల వైద్యులకు సంబంధించి పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తున్నాయి. వారు ఎక్కడ చదివారు? ఎక్కడ ప్రాక్టీస్ చేస్తున్నారు? వారి అర్హత సర్టిఫికెట్లు నిజమైనవా కాదా అనే వివరాలు స్పష్టంగా తెలుస్తున్నాయి. వైద్యుల వివరాలను వెబ్‌సైట్‌లో చూసే అవకాశమూ ఉంది. దేశం మొత్తం మీద 13.08లక్షల మంది అల్లోపతి వైద్యులు ఉన్నారు. అయితే మన రాష్ట్రంలో 2016 నుంచి ప్రైమరీ సభ్యత్వం పొందినవారు 39,249 మంది, రెన్యువల్స్ పొందిన వారు 36,694 మంది ఉన్నారు. ఇప్పటివరకు నేషనల్ మెడికల్ రిజిస్టర్‌లో రాష్ట్రం నుంచి 2000 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మిగిలిన వారు జాతీయ వైద్య కమిషన్ సూచించిన వెబ్‌సైట్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలి. రిజిస్ట్రేషన్‌ల సందర్భంగా నిశిత పరిశీలన ఎక్కువైనందున అక్రమ వైద్యుల గుట్టు రట్టవుతోంది. డాక్టర్ విద్య పూర్తిచేసిన వారు వైద్య మండళ్ల కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేసుకున్న తర్వాతే ప్రాక్టీసు చేయాలి. ఒకవేళ వేరే రాష్ట్రానికి వెళ్లాలనుకుంటే ముందుగా నమోదు చేసుకున్న కార్యాలయం నుంచి నో అబ్జెక్షన్ తీసుకోవాలి. ఆ తర్వాత వెళ్లాలనుకున్న రాష్ట్రంలోని మండలి కార్యాలయం నుంచి రిజిస్ట్రేషన్ పొందాలి. ఈ క్రమంలోనే నకిలీ వైద్య సర్టిఫికెట్ల ఘటనలు బయటపడుతున్నాయి.గడచిన 2 నెలల్లో రాష్ట్రంతో 5 నకిలీ సర్టిఫికెట్ల ఘటనలు ఏపీ వైద్యమండలి కార్యాలయం దృష్టికి వచ్చాయి.

# ప్రతి యేటా నార్ల ఉత్తమ పాత్రికేయ అవార్డులు

**విజయవాడలో ఘనంగా నార్ల వెంకటేశ్వరరావు 116వ జయంతి**

**ముగ్గురు పాత్రికేయులకు ఒక్కొక్కరికి రూ.50వేలు నగదు పురస్కారం**

**పద్మ భూషణ్, అచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్**



ఆదివారం విజయవాడలో జరిగిన నార్ల వెంకటేశ్వరరావు 116వ జయంతి సందర్భంగా ప్రసంగిస్తున్న యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** పాత్రికేయ జగత్తులో ధృవతార దివంగత నార్ల వెంకటేశ్వరరావు పేరిట ఇకపై ప్రతి సంవత్సరం ఉత్తమ పాత్రికేయ అవార్డులను అందించనున్నట్లు పద్మ భూషణ్, అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ తెలిపారు. పత్రికా సంపాదకీయలను ఒక ఉద్యమంగా, సామాజిక సంస్కరణలకు స్ఫూర్తిగా ఉపయోగించిన నార్ల, పత్రికా సమాజానికి దిక్సూచి వంటి వారని కొనియాడారు, నార్ల వెంకటేశ్వరరావు 116వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆయన విగ్రహం వద్ద నివాళి అర్పించారు. లోక్ నాయక్ ఫౌండేషన్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరగగా పలువురు సాహితీ వేత్తలు, రచయితలు, పాత్రికేయులు నార్ల విగ్రహానికి పుష్పార్చన గావించారు. ఈ సందర్భంగా అచార్య యార్లగడ్డ మాట్లాడుతూ ఆధునిక తెలుగు జర్నలిజానికి ఆద్యునిగా వినతికెక్కిన నార్ల వెంకటేశ్వరరావు నీతి, నిజాయితే తన ఆభరణంగా వ్యవహరించారన్నారు. అనాడు అధికార దుర్వినియోగంపై ఎక్కు పెట్టిన ఎన్నో సంపాదకీయాలు నేటి తరానికి మార్గదర్శిగా నిలుస్తాయన్నారు. లోక్ నాయక్ ఫౌండేషన్ నేతృత్వంలో ఇకపై ప్రతి సంవత్సరం ముగ్గురు జర్నలిస్టులకు ఒక్కొక్కరికీ రూ.50వేల నగదు పురస్కారంతో విజయవాడ వేదికగా నార్ల ఉత్తమ పాత్రికేయ అవార్డులను అందిస్తామన్నారు. గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాల నుండి ఒక్కొక్కరిని ఎంపిక చేస్తామని, ఇందుకోసం లబ్ధప్రతిష్టులతో కమిటీని ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అవార్డుల ప్రదానం ప్రతి సంవత్సరం డిసెంబరు 1 వతేదీన క్రమం తప్పకుండా జరగుతుందని అచార్య యార్లగడ్డ స్పష్టం చేసారు. లోక్ నాయక్ పౌండేషన్ గత 21వ సంవత్సరాలుగా విశాఖ వేదికగా ఉత్తమ సాహితీ వేత్తలకు రూ.2 లక్షల పురస్కారం, ముగ్గురు సామాజిక సేవకులకు జీవన సాఫల్య పురస్కారాలుగా ఒక్కొక్కరికి లక్ష వంతున రూ.3 లక్షలు, మొత్తంగా రూ.5 లక్షల నగదు బహుమతితో క్రమం తప్పకుండా అందచేస్తూ వస్తుందన్నారు. తాజాగా పాత్రికేయులకు కూడా పురస్కారాలు అందించాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర నాటక కళా సమితి అధ్యక్షులు గోళ్ల నారాయణరావు, ప్రముఖ కవి బండ్ల మాధవరావు, ప్రముఖ విద్యావేత్త గుమ్మా సాంబశివరావు, సుంకర నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 1,ప్రభాతవార్త:** శబరిమల వెళ్లే అయ్యప్ప స్వాముల వారి భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల నుంచి డిసెంబరు నెలలో మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బందరు-కొల్లాం-బందరు ప్రత్యేక రైళ్లు : ఈ నెల 2,9,16వ తేదీల్లో సోమవారాల్లో మచిలీపట్నం నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07145 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సోమవారం మధ్యాహ్నం 3.15గంటలకు మచిలీపట్నం నుంచి బయలుదేరి,మంగళవారం రాత్రి 9.20గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07146ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 4,11,18వ తేదీల్లో బుధవారాల్లో తెల్లవారుజామున 2.30గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి గురువారం ఉదయం 7గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు పేదన,గుడివాడ, విజయవాడ, న్యూగుంటూరు,తెనాలి, బాపట్ల, చీరాల,ఒంగోలు, సింగరాయకొండ, కావలి,నెల్లూరు,గూడూరు, రేణిగుంట,కాట్పాడి,జోలార్ పేట్,సేలం,ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్,తిరువళ్ల, చెంగనూరు, కన్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి.

**మౌలాలి-కొల్లాం-మౌలాలి ప్రత్యేక రైళ్లు :** మౌలాలి నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07143ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 6,13,20,27వ తేదీల్లో శుక్రవారం ఉదయం 11.30గంటలకు మౌలాలి నుంచి బయలుదేరి శనివారం సాయంత్రం 7గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి మౌలాలి వెళ్లే నెంబర్ 07144ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 08,15,22,29వ తేదీల్లో ఆదివారం తెల్లవారుజామున 2.30గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 10గంటలకు మౌలాలి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో చర్లపల్లి, భువనగిరి, జనగామ, ఖాజీపేట్, వరంగల్లు, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల,ఒంగోలు, నెల్లూరు,గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట్,సేలం, ఈరోడ్, తిరుప్పూర్,కోయంబత్తూర్, పాల్ఘాట్, త్రిశూర్,అలువ, ఎర్నాకులం, ఎట్టుమనూర్, కొట్ట యాం, చెంగనచేరి, తిరువళ్ల, చెంగనూరు, కన్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి.

# కష్టాలను ధైర్యంగా ఎదుర్కొందాం

**టీడీపీ కార్యకర్త ఆత్మహత్యపై ఎక్స్‌లో లోకేశ్ భావోద్వేగ పోస్టు**



**విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం కార్యకర్త శ్రీను ఆత్మహత్యపై మంత్రి నారాలోకేశ్ ఎక్స్‌లో భావోద్వేగ పోస్టు చేశారు. అన్నా..అన్నా.. అని పిలుస్తూ ఎవరికి ఏ కష్టం వచ్చినా సహాయం చేయాలని మెసేజ్ చేసే శ్రీను తనకు ఆపద వస్తే ఒక్క మెసేజ్ చేయాలని పించలేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. దిద్దలేని చాలా పెద్ద తప్పు చేశావు తమ్ముడు, ఐ మిస్ యూ అంటూ తన బాధను వ్యక్తపరిచారు. కష్టమేంటో కూడా అతడు చెప్పుకోలేదని లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ఓ అన్నగా తానున్నానని వారికి అండగా అంటూ అన్ని బాధ్యతల్ని నెరవేరుస్తానని భరోసా ఇచ్చారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా కష్టసుఖాలను పంచుకుందాం అంటూ కార్యకర్తలకు లోకేశ్ పిలుపునిచ్చారు. సమస్యలను కుటుంబం, స్నేహితులు, బంధువులు, పార్టీలో హితులు, ఎవరితోనైనా షేర్ చేసుకోవాలని సూచించారు. ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని దయచేసి ఆత్మహత్య లాంటి తప్పుడు నిర్ణయాలు ఎవరూ తీసుకోవద్దని కోరారు. బతికే ఉందాం మరో నలుగురిని బతికిద్దాం అంటూ పిలుపునిచ్చారు. శ్రీను ఆత్మహత్య గురించి తెలుసుకొని కాపాడేందుకు తీవ్ర ప్రయత్నం చేసినట్లు తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే తనకు చెప్పాల్సిందని, కానీ, ఇలా ప్రాణాలు తీసుకోవడం చాలా విచారకరమని లోకేశ్ అన్నారు. అందరి కష్టాలను శ్రీను తన దృష్టికి తెచ్చేవాడు.. వారి కష్టాల పరిష్కారంకు కృషి చేసేవాడు. కానీ, తన కష్టం గురించి మాత్రం ఎప్పుడూ చెప్పలేదు. నీకు ఆపద వస్తే ఈ అన్నకి ఒక్క మెసేజ్ చేయాలనిపించలేదా? దిద్దలేని చాలా పెద్ద తప్పుచేశావు తమ్ముడు. అంటూ లోకేశ్ పేర్కొన్నారు. దయచేసి ఇటువంటి తప్పుడు నిర్ణయాలు ఎవ్వరూ తీసుకోవద్దు అని లోకేశ్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# రాష్ట్రంలో 3 లక్షల 25 వేల మందికి హెచ్ఐవి

**ఎయిడ్స్‌పై అవగాహన సదస్సులో ఎపి శాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్. ఏ. సిరి**

**విజయవాడ,డిసెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా 2030 నాటికి హెచ్ఐవీని పూర్తిగా నిర్మూలించే ద్యేయంగా పనిచేస్తున్నామని ఏపీ శాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్. ఏ. సిరి తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా తుమ్మలపల్లి శ్రీ క్షేత్రయ్య కళా క్షేత్రంలో ఎయిడ్స్ పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏపీ శాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్. ఏ. సిరి మాట్లాడుతూ రాష్ట్రంలో హెచ్ఐవీ వైరస్ బారిన పడే వారిలో యువత ఎక్కువగా ఉంటున్నారని, ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు. ఎయిడ్స్ మహమ్మారిపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. "టేక్ ది రైట్స్ పాత్" అనే నినాదంతో ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో దాదాపు 3 లక్షల 25 వేల మందికి హెచ్ఐవీ ఉన్నట్లు అంచనాలు ఉన్నాయన్నారు. ఇందులో 2 లక్షల 75 వేల మంది మాత్రమే చికిత్స తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో యువతకు 50 కి.మీ. కన్నా తక్కువ దూరంలో లింక్ ఏఆర్‌టీ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఏపీ శాక్స్ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సరస్వతి మాట్లాడుతూ హెచ్ఐవి నిర్మూలన మన అందరి బాధ్యత అని, అది అవగాహనతోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో జేడీలు డాక్టర్. టి. మంజుల, డాక్టర్. కామేశ్వర్ ప్రసాద్, డాక్టర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్ డా. చక్రవర్తి, అడిషనల్ డీఎం అండ్ హెచ్వో డా. జే. ఉషారాణి, కోఆర్డినేటర్ డా.రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. పద్మావతి, డాక్టర్. సమరం తదితరలు పాల్గొన్నారు. తొలుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ గ్రౌండ్ నుంచి తుమ్మల పల్లి కళా క్షేత్రం వరకు ఎయిడ్స్ అవగాహనపై అనేక నినాదాలు ఇస్తూ ర్యాలీ చేపట్టడం జరిగింది. ఏపీ శాక్స్ ఆధ్వర్యంలో విభిన్న విభాగాలలో పనిచేస్తూ ఉత్తమ ప్రతిభను కనపరిచిన వారిని అభినందిస్తూ సర్టిఫికేట్, మెమొంటోలను అందించడం జరిగింది. తదుపరి వినూత్న రీతిలో సోషల్ మీడియా లో ఫ్లాష్మాబ్స్ ద్వారా అవగాహన కల్పించడానికి యువతముందుకు రావడంతో వారిని అభినందిస్తూ మెమొంటోలు, సర్టిఫికెట్లు అందించారు.

## వీడియో వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు

**విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ గ్రంథాలయ 57 వ వారోత్సవాల సందర్భంగా నవంబర్ నెలలో "విద్యార్థి వాహిని మా గ్రంథాలయం" అనే శీర్షికతో నిర్వహించిన వీడియో వక్తృత్వ పోటీల విజేతలను ప్రకటించారు. వారికి ఆదివారం ఠాగూర్ గ్రంథాలయంలో బహుమతులు అందజేసారు. ఈ పోటీల్లో ఇతర ప్రాంతాల విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు పోస్టు ద్వారా పంపించారు. ఈ ప్రధానోత్సవ కార్యక్రమానికి ఉమ్మడి కృష్ణాజిల్లా వాకర్స్ అసోసియేషన్ గవర్నర్ మరియు అడిషనల్ గవర్నమెంట్ లీడర్ చిన్నం రామకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థిని విద్యార్థులు ఇటువంటి పోటీలలో పాల్గొని వారి యొక్క మేధా శక్తిని నైపుణ్యతను అభివృద్ధి చేసుకున్నచో భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో నిలబడతారని సమాజానికి మంచి చేసే పౌరులుగా తయారవుతారని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించుచున్న విద్యార్థి వికాస వాహిని సంస్థ అధ్యక్షులు వి కేశవరావు ని ప్రత్యేకంగా అభినందించినారు. విద్యార్థి వికాస వాహిని అధ్యక్షులు వి కేశవరావు మాట్లాడుతూ నేటి బాలబాలికలు గంధాలయాలను తరచుగా సందర్శించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్ట్స్ సొసైటీ కార్యదర్శి పావులూరి చిదంబేశ్వరరావు విజయవాడ లైన్స్ క్లబ్ జోనల్ సెక్రటరీ మహమ్మద్ ఇస్మాయిల్ గ్రంథాలయ అధికారిని కే. రమాదేవి సిబ్బంది కే రాంబాబు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠకులు పాల్గొన్నారు.



వీడియో వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

## స్త్రీలు చైతన్యవంతమై సమాజాన్ని చైతన్యం చేయాలి

**దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ**

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** అణగారిన వర్గాలకు చెందిన స్త్రీలపై జరుగుతున్న దాడులను సంఘటితంగా ఎదుర్కోవాలని దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గెడ్డం ఝాన్సీ అన్నారు. ఏ వర్గానికి చెందిన మహిళలైనప్పటికి అంతా ఈ పరిస్థితులను ప్రతిఘటించాలన్నారు. స్త్రీలపై జరిగే హింసకు వ్యతిరేకంగా అంతర్జాతీయ ప్రచారోద్యమంలో భాగంగా దళిత స్త్రీ శక్తి అధ్వర్యంలో గత నెల 27వ తేదీ నుండి నేటి వరకు గుంటూరు, కృష్ణ,ఎన్టీఆర్ జిల్లాలలోని పాఠశాలలు, కళాశాలలు, మురికివాడలు,గ్రామాల్లో ప్రచారోద్యమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గెడ్డం ఝాన్సీ,నేషనల్ కో-ఆర్డినేటర్ జాబాలి సత్యకామ,జిల్లా కో-ఆర్డినేటర్లు రోజా,రాణిలు పాల్గొన్నారు. విజయవాడలో జరిగిన ముగింపు సభలో ఝాన్సీ మాట్లాడుతూ రోజు రోజుకీ బాలికలపై,స్త్రీలపై పెరుగుతున్న హింసకు ప్రధాన కారణాల్లో కుటుంబం ముఖ్య పాత్ర వహిస్తుందన్నారు. హింస లేని సమాజం రావాలంటే తల్లిదండ్రులు చైతన్యవంతులయి సన్మార్గంలో నడిపించాలని కోరారు. మత్తు పదార్థాలు,మాదక ద్రవ్యాలు సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయన్నారు. యుక్త వయస్సులో పిల్లలు చెడు స్నేహాలకు తావివ్వకుండా,భవిష్యత్తుని తీర్చిదిద్దుకోవాలని హితవు పలికారు. పేదరికం పోవాలంటే ఒకే ఒక్క ఆయుధం చదువేనని,అందుకు చదువుపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఏ ప్రభుత్వం ఉన్నా పేదల జీవితాల్లో మార్పు రాదనీ,నిజమైన మార్పు రావాలంటే మనం చైతన్యవంతులవడము అవ్వడమే పరిష్కార మార్గమన్నారు.




స్త్రీలపై జరిగే హింసకు వ్యతిరేకంగా అంతర్జాతీయ ప్రచారోద్యమ ముగింపు సభలో గెడ్డం ఝాన్సీ

# తిరుమల సమాచారం

## జనవరి 10నుంచి వైకుంఠ ద్వారదర్శనం

**10న వైకుంఠ ఏకాదశి,11న ద్వాదశి**

**పదిరోజులు విఐపిలు స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనం**



**తిరుమల,డిసెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ వైష్ణవాలయాలలో వైకుంఠద్వార దర్శనాలకు సమయం సమీపిస్తోంది. పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశిని వైకుంఠ ఏకాదశిగా, ద్వాదశిని వైకుంఠద్వాదశిగా ప్రసిద్ధి. కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మోక్షమార్గం వైకుంఠద్వారం రానున్న జనవరి 10వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచుకోనుంది. రానున్న ఏడాదిలో కూడా పదిరోజులుపాటు వైకుంఠ ద్వారం తెరచి భక్తులకు మోక్షమార్గం దర్శనం చేయించేలా టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పదిరోజులపాటు దాదాపు 7లక్షలమంది భక్తులు ఆరోజుల్లో వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేయనుంది. జనవరిలో వైకుంఠద్వారం తెరచి ఉంచే 10వతేదీ నుండి జనవరి 19వరకు పదిరోజుల పాటు ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించరు. దర్శన టిక్కెట్, టోకెన్లు లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు.రాజ్యాంగపరిధిలోని ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీచేస్తారు. ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు,వృద్దులు, ఎన్ఆర్ఐలు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి ట్రస్ట్, తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీ చేయనున్నారు.

**జనవరి 10న స్వర్ణరథం, 11న చక్రస్నానం:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన జనవరి 10వతేదీ శుక్రవారం ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం జరుగుతంది. శ్రీదేవిభూదేవిసమేతంగా మలయప్పస్వామివారు విశేష అలంకరణలో స్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో ఊరేగనున్నారు. 11వతేదీ ద్వాదశిరోజు పవిత్ర పుష్కరిణిలో స్వామివారి చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం జరిపిస్తారు.

## కొండపై తగ్గిన వానజోరు, డ్యామ్‌ల గేట్లు తెరచిన టిటిడి



**తిరుమల,డిసెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై కొలువైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో ఫెంగల్ తుఫాన్‌తో ఎడతెరపి లేకుండా మూడురోజులుగా కురుస్తున్న వర్షాలతో తిరుమల,తిరుపతిలో భారీగా వరదనీరు జలాశయాలకు చేరింది. భారీగా కురిసిన వరదనీటితో తిరుమలలోని జలాశయాలన్నీ పూర్తిగా నిండిపోయాయి. ఆదివారం ఉదయం గోగర్భమ్‌డ్యామ్, పాపవినాశనం డ్యామ్‌ల గేట్లు తెరిచి నీటిని విడుదల చేశారు. ఈ డ్యామ్‌ల పరిసరాల్లో ప్రజలను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఆదివారం మధ్యాహ్నం నుండి వర్షంజోరు తగ్గింది. చిరుజల్లులతో కూడిన వాన అప్పుడప్పుడు కురిసింది. కొండపై విపరీతమైన చలివాతావరణం నెలకొంది.

## ఆలయాల పవిత్రత కాపాడటం అందరి బాధ్యత

**తిరుపతిలో భక్తుల ర్యాలీ**


**తిరుమల,డిసెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ఆలయాల్లో పవిత్రతను కాపాడుకోవడానికి హిందూ సనాతన భోర్డును ఏర్పాటు చేయాలని, హిందూ దేవాలయాల పరిరక్షణ ప్రతి హిందువుపై ఉందని బిజెపినేత, శ్రీవారిభక్తుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం తిరుపతిలో గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ అధ్యక్షుడు వెలగపూడి ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో బాలాజీకాలనీలోని జ్యోతిరావుపూలే విగ్రహం నుండి పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహం వరకు హిందూ సనాతన ధర్మాన్ని రక్షించాలంటూ ర్యాలీ చేపట్టారు. టిటిడిలో సమాచార హక్కు చట్టం తీసుకురావాలని, తిరుమల శ్రీవారికి భక్తులు సమర్పించే కానుకలను భక్తులకు తెలిసేలా ప్రతి సంవత్సరం ఆడిట్ రిపోర్టు టిటిడి వెబ్‌సైట్‌లో పొందుపరచాలని డిమాండ్ చేశారు. తిరుమలలో అవినీతి నిర్మూలనకు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి శ్రీకారం చుట్టడం శుభపరిణామమన్నారు.



## 'కల్తీ' కారకులపై వేటుకు 'సిట్' సిద్ధం!



**తిరుమల,డిసెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** గోవిందుని లడ్డూల తయారీలో కల్తీనెయ్యి పాపానికి కారకులను గుర్తించిన సిబిఐ సిట్ అధికారులు చర్యలకు సిద్ధమవుతోంది. వారంరోజులు అన్నికోణాల్లో పూర్తిస్థాయిలో లోతుగా దర్యాప్తు చేపట్టిన సిట్ బృందం దోషులెవరనేది తేల్చే పనిలో నిమగ్నమైంది. లడ్డూల తయారీలో వినియోగిస్తున్న ఆవునెయ్యిలో పందికొవ్వు, గొడ్డుకొవ్వునూనెలతోబాటు శాఖాహారపదార్థాలతో తయారుచేసిన నూనెలు కల్తీచేసి పంపిన కాంట్రాక్టర్లు, ఇక్కడ పరీక్షించి వెనక్కుపంపాల్సిన టిటిడి అధికారులు, ల్యాబ్, మార్కెటింగ్, విజిలెన్స్ ఉద్యోగులు పాత్రపై నివేదికలు సిద్దం చేశారు. పవిత్రమైన లడ్డూలను కలుషితంచేసిన పాపం పై శిక్ష ఎవరికి పడనుందనేది రెండు రోజుల్లో తేలిపోనుంది. నాణ్యమైన నెయ్యి కొనుగోలుకు సంబంధించి నలుగురు డైరీ నిపుణులతో ఇప్పటికే ప్రస్తుత టిటిడి అధికారులు ఓ కమిటీ ఏర్పాటు చేసిన టిటిడి , ఎన్‌డిఆర్‌ఎ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ సురేంద్రనాథ్, హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, ఆచార్య స్వర్ణలత, బెంగళూరుకు చెందిన డాక్టర్ మహదేవన్ అభిప్రాయాలు తీసుకున్నారు. నెయ్యి రుచిని పొందడానికి వెన్నను 120డిగ్రీల సెంటిగ్రేడ్‌లో 2-5నిమిషాలు వేడిచేస్తే నాణ్యత తెలిసిపోతుందని చెబుతున్నా అందుకు తగ్గట్లు టిటిడిలో ఎందుకు చర్యలు తీసుకోలేదనేది సిట్ ఆరా తీసింది.



## ప్రత్యేక హోమాలతో లోకక్షేమం

**వేదోక్తంగా ముగిసిన కార్తీకమాస పూజలు**

**తిరుమల,డిసెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం అనుబందంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో నెలరోజులపాటు జరిపించిన పలు రకాల హోమాలు, ప్రత్యేక పూజలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. వేదోక్తంగా నెలరోజులపాటు ఆలయంలో నిర్వహించిన ఈ హోమమహోత్సవాలతో లోకక్షేమం, మానవాళి ఆయురారోగ్యాలతో ఉంటారని ఆలయ అర్చకులు అనుగ్రహించారు. ఆదివారం ఉదయం ఛండీహోమాన్ని నిర్వహించి మహాపూర్ణాహుతితో మొత్తం హోమమహోత్సవాలను ముగించారు.

పంచ ఉత్సవమూర్తులకు పలు రకాల రుద్రయాగం,కపిలేశ్వరహోమం, గణపతి హోమం, సుబ్రమణ్యేశ్వరహోమం, కామాక్షి హోమం, కాలభైరవహోమం, చండీ హోమంతో సాయంత్రం మహాపూర్ణాహుతి, మహా శాంతి అభిషేకం,కలశ ఉద్వాసన కపిలేశ్వరస్వామి పుష్కరిణిలో పవిత్రంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, అర్చకులు ,భక్తులు పాల్గొన్నారు.

వార్త

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.

-వివేకానందుడు

# దిక్సూచి ఆస్ట్రేలియా

సామాజిక మాధ్యమాల బారినపడి మైనర్లు ఎంతటి ఘోరాలకు బలవుతున్నారో ప్రపంచ దేశాల్లో మనం చూస్తూనేఉన్నాం. పోర్న్‌వెబ్ సైట్లు, అశ్లీల సాహిత్యాలకు బానిసలవుతూ అనేక ఘోరాలు, ఆకృత్యాలు నిత్యకృత్యంగా ప్రపంచంలో ఏదో ఒకచోట మనకు కనిపిస్తున్నాయి. మైనార్టీ దాటని వయసులో ఉన్న బాల్యం పెడదారిపడుతోంది. పాలక ప్రభుత్వాలు ఎన్ని కట్టడి చర్యలు చేపట్టినా ఏదోఒక లొసుగు ఆధారంతో ఈ విషవలయంలో చిక్కుకుంటున్నారు. సోషల్ మీడియా అంటే మంచిచెడూ రెండింటికీ వేదికగా మారిపోతున్నదన్న భావన రానురాను పెరిగిపోతోంది. ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న కొద్దీ సోషల్ మీడియా ప్రభావం మరింతగా పెరుగుతూవస్తోంది. అభివృద్ధి చెందిన అగ్రరాజ్యాల నుంచి అభివృద్ధి చెందుతున్న దేశాలు, పేద దేశాల్లో కూడా ఇప్పుడు ఇంటర్నెట్ కారుచౌకగా లభిస్తోంది. దీనితో ఎక్కడలేని సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లు పుట్టుకొచ్చాయి. సమాచారం చేరవేతకు అత్యంత సులువైన మార్గంగా ఈవేదిక ఉపకరిస్తున్నప్పటికీ వీటి ఆధారంగా చెడుమార్గాలకు కూడా అంతే సులువుగా యువత ఆకర్షితులవుతున్నారు. భారత్‌లో కూడా ఇలాంటి ప్లాట్‌ఫామ్‌లను కట్టడి చేసేందుకు కఠినమైన ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం అమలుచేస్తున్నా ఎక్కడో ఒకచోట ఏదో మూలనుంచి ఈ సోషల్‌మీడియా ప్రభావం వల్ల తీవ్రస్థాయిలో ముప్పు కూడా ఎదురవుతోంది. ఇప్పుడు సోషల్ మీడియాను మైనర్లకు దూరంగా ఉంచాలని దేశాలు కొన్ని కఠినచట్టాలు అమలుకు తెస్తున్నాయి. వీటిలో ఆస్ట్రేలియా ఇప్పుడు ప్రపంచదేశాలకు దిక్సూచిగా నిలిచిందని చెప్పాలి. 16 ఏళ్లలోపు చిన్నపిల్లలకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు అందుబాటులో లేకుండా ప్రత్యేక చట్టం తెచ్చింది. ఈ బిల్లును ఆదేశ సెనేట్‌లో ప్రవేశపెడితే 19మంది సభ్యులు వ్యతిరేకిస్తే 34మంది ఆమోదించారు. అలాగే దిగువసభ ప్రతినిధుల సభలో అయితే 13 మంది మాత్రమే వ్యతిరేకిస్తే ఏకంగా 102మంది ఆమోదం తెలిపారు. ఇక అధ్యక్షుడి ఆమోదంతో బిల్లు చట్టరూపంలోకి వస్తుంది. ఈ చట్టంప్రకారం సోషల్‌మీడియా సంస్థలు ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, టిక్‌టాక్ వంటివి 16 ఏళ్లలోపు పిల్లలకు లాగిన్ అయ్యేందుకువీలులేకుండా చర్యలు చేపట్టాలి. ఈచట్టాన్ని అతిక్రమించిన పక్షంలో ఆ సంస్థలపై విచారణల అనంతరం భారీ జరిమానాలు వేస్తారు. ఈ మొత్తం సుమారు 33 మిలియన్ అమెరికన్ డాలర్లవరకూ కూడా ఉంటుంది. ఈ అతిచిన్న ఉపఖండ దేశం భావితరం భద్రత శ్రేయస్సుకు పెద్దపీట వేసింది. దేశంలోఎక్కడా కూడా ఈ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై 16ఏళ్ల లోపున్న మైనర్లు లాగిన్ అవడానికి వీల్లేదు. ఆవిధంగా ఆ సంస్థలు చర్యలు తీసుకోవాలి. జనవరి నుంచి ప్రయోగాత్మకంగా అమలుకు తెస్తున్న ఈ చట్టం అతిత్వరలో పూర్తిస్థాయిలో మైనర్లపై నిషేధం అమలుకు తెస్తామని ఆదేశ ప్రధాని ఆంటోని అల్బనీస్‌ప్రకటించారు. యువతలో నిబిడీకృతమై ఉన్న ప్రతిభ పెడదారి పడుతోంది. చెడువ్యసనాలకు బానిస అవుతున్న యువత భారీ సంఖ్యలో వృద్ధిచెందుతోంది. బాలల కారాగారాలకు వస్తున్న కేసుల్లో ఇలాంటి చెడువ్యసనాల కేసులే ఎక్కువ ఉంటున్నాయి. అయితే విద్యాసంబంధిత విషయాల్లో యూట్యూబ్ కొంత భిన్నంగా ఉన్నందున ఈ చట్టం నుంచి యూట్యూబ్‌కు మినహాయింపు ఇచ్చారు. జనవరి నుంచి మార్చివరకూ జరిగే ప్రయోగాత్మక అమలులో టెక్నాలజీ సంస్థ కెజెఆర్ సర్వేచేస్తుంది. సోషల్‌మీడియాను వినియోగిస్తున్న వారిలో వయసుల వారీగా సర్వేపూర్తిచేసిమైనర్లు ఎంతమంది ఉన్నారన్నది తేలుస్తారు. ముందు బయోమెట్రిక్ వయసు నిర్ధారణవ్యవస్థను అమలుకు తీసుకురావడం, సెల్ఫీద్వారా వయసు నిర్ధారణ వంటి ఫీచర్లు తీసుకురావాలి. ఈడేటా ప్రాసెస్ అయిన తర్వాత వయసు నిర్ధారణ అయితే వారిఖాతాలు ఆటోమేటిక్‌గాతొలగిపోతాయి. లేదా కస్టమర్లు తమ వయసు ధృవీకరణపత్రాలుఅప్‌లోడ్ చేయాలి. పాస్‌పోర్టు, వయసు ధృవీకరణ పత్రాలు వంటివి జతచేస్తేనే వీటినియాక్సెస్ చేసుకునే వీలుంటుంది. నిత్య చదువు పుస్తకాలను వదిలేసి యువత నిత్యం మొబైల్ ఫోన్లకే అతుక్కుపోతున్నారు. అదేపనిగా నిరంతరంఫోన్లపై కొనసాగుతుంటే యువతలో మానసిక సమస్యలు కూడా అత్యధికంగా పెరుగుతున్నట్లు గ్లోబల్ సర్వేలుకూడా చెపుతున్నాయి. ఇప్పటికే కొన్ని యూరోపియన్ దేశాలు, అమెరికాలోని కొన్నిరాష్ట్రాల్లో సోషల్ మీడియా వినియోగంపై వయోపరిమితిని అమలు చేస్తున్నా సమగ్రస్థాయిలోలేదు. వయసు నిర్ధారణకోసం కొన్ని సోషల్‌మీడియా సంస్థలు 'యోతి' వంటి సంస్థలను లీజుకు తీసుకుంటున్నాయి. ఈ సేవలు ప్రయోజనకరంగానే ఉన్న ప్పటికీ పూర్తిస్థాయిలో ఉండవని ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా చెపుతోంది. ఇప్పుడు ఆస్ట్రేలియా చట్టంతెస్తే ముం దుగా దెబ్బతినేది ఎలాన్‌మస్క్ 'ఎక్స్'సంస్థ అని నిస్సందేహంగా చెప్పవచ్చు. 27మిలియన్ల జనాభాఉన్న ఆస్ట్రేలియాలో ఈచట్టం అమలుతీరును పరిశీలించి అభివృద్ధి చెందిన దేశాలు మరికొన్ని అమలుకు ఆసక్తిచూపిస్తున్నాయి. చిన్నారులను పెడమార్గం నుంచి విముక్తి కల్పించేందుకు ప్రపంచదేశాల్లో ఇలాంటి చట్టాలు మరిన్ని రావాల్సిన అవసరం ఎంతో ఉంది. భారత్‌లాంటి దేశాలకు ఈ చట్టాలు మరింత అవసరం. అయితే పాలక ప్రభుత్వాలు చేపట్టే ఇలాంటి సంస్కరణలపై న్యాయస్థానాలకు వెళుతున్న సందర్భాలే ఎక్కువ. విశ్వప్రయోజనం కోసం అమలవుతున్న ఇలాంటి చట్టాల అమలుపై వస్తున్న పిటిషన్లను సాధ్యమైనంతగా నిరుత్సాహపరచాల్సిన బాధ్యత అటు న్యాయవ్యవస్థలకు సైతంఉంది. అప్పుడే ఈ చట్టాలకు బహుముఖ సార్థకత కలుగుతుందని నిస్సందేహంగా చెప్పవచ్చు.

నీకు వినడానికి కష్టంగా ఉన్నా నీ గురించి వాస్తవాలు చెప్పేవారి సలహానే తీసుకో.



రామకృష్ణ పరమహంస

నేరస్తులను శిక్షించుటే ప్రధానం కాదు. నేరం చేయడానికి ఏ పరిస్థితులు పురికొల్పుతున్నాయో వాటిని తొలగించడం ముఖ్యం.



ఆల్బర్ట్‌కామూ

# ప్రజావాక్కు



### మంత్రులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలి!

కాకినాడ పోర్ట్ ద్వారా రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అవుతున్న విషయం తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌గారు పట్టుబడిన బియ్యం నౌకవద్దకు వెళ్ళి పరిశీలించడం ఆహ్వానించదగిన పరిణామం. గత అయిదు సంవత్సరాల పాలనలో అధికార యంత్రాంగం పూర్తిగా భ్రష్టు పట్టిపోయింది. ఎక్కడా జవాబుదారీ తనం కానరావడం లేదు, ఆ పైన అక్రమాల దస్త్రాలు, ఫైళ్లు మాయం చేస్తున్నారు. వివిధప్రభుత్వ శాఖల్లో వైఫల్యాలు, లోపాలపై పత్రికల్లో ఆధారాలతో సహా వార్తలు వస్తున్నా మంత్రుల్లోచలనంలేని దుస్థితినెలకొంది. మొత్తం మంత్రివర్గంలో ఒకరో, ఇద్దరో మంత్రులు తప్పించి మిగిలిన వారు పరిస్థితి తీవ్రతను గుర్తించడం లేదు. ప్రభుత్వ పాలన తీరు మెరుగుపడకపోతే ప్రజల్లో అసంతృప్తి పెరిగిపోతుంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, మంత్రులు క్షేత్రస్థాయి తనిఖీలు దినసరి కార్యక్రమంగా చేపట్టాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పెరుగుతున్న ఫుడ్‌పాయిజన్ మరణాలు

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 1000 కి పైగా గురుకులాలు, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాలలో రోజురోజుకు విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్, మరణాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. గురుకులాలలో పనిచేస్తున్నడాక్టరేట్ పొందిన పరిశోధకులురాష్ట్రంలోని వివిధ గురుకులాలలో లెక్చరర్స్‌గా ఉపాధ్యాయులుగా ప్రస్తుతం పనిచేస్తున్న వారిని వారి వివరాలు సేకరించివారిలో ఎస్సీ ఎస్టీబీసీ వికలాంగుల రిజర్వేషన్ ప్రకారంవీరిని రాష్ట్రసమగ్ర అభివృద్ధిలోభాగంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వీరి సలహాలను కూడా స్వీకరించాలి. ఇలాంటి సంఘటనలు పునరావృతంకాకుండా చూడాలి.

-రాపాక రవీందర్, జనగాం

### బస్సులకు అనుమతి ఇవ్వాలి

హన్మకొండ జిల్లా నయీమ్‌నగర్ పెద్ద మోరీపై ఏడు కోట్లతో నిర్మితమైన బ్రిడ్జి పనులు పూర్తయి ఆటోలు, కార్లు, ప్రైవేట్ వాహనాలు నెలరోజుల నుండి రాకపోకలు సాగిస్తున్నాయి. కానీఅధికారులు ఆర్టీసీబస్సులను ఈబ్రిడ్జిమీద నుండి నడపకపోవడంవల్ల ప్రయాణికులుతీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. బ్రిడ్జి పనులు పూర్తయి అన్ని వాహనాలు నడుస్తుంటే బస్సులెందుకు అనుమతించడం లేదు.

- ఎన్. పవన్‌కుమార్, సిద్ధిపేట జిల్లా

### వలంటీర్ల రద్దు

నూతన ఏపి రాష్ట్ర ప్రభుత్వం సచివాలయం వలంటీర్లు సేవలను రద్దుచేయడం జరిగింది. అప్పటి వరకు ప్రజల సేవలను వారి గృహాలకు అందజేసేవారు. అనారోగ్యంతో బాధపడేవారు, వయస్సు 70దాటినవారు సాధారణంగా దూరం వెళ్లలేకపోవచ్చు. వీరికి వలంటీర్ సేవ బాగా ఉపయోగం. అయితే ఇప్పటి వరకుఉన్న చెల్లింపుల బాధ్యత పూర్తిగా కార్యదర్శులు చేయాలి. పింఛను దారు వచ్చిన తరువాత చెల్లింపులకు పని సిద్ధంగా ఉంటేచాలు. గ్రామంలో ఒకేసారి హెచ్చు సంఖ్యలో వస్తారు. పట్నంలో వారి అవసరాన్ని బట్టి రావొచ్చు. అన్ని పెన్షన్‌లను 3 తారీఖులో పూర్తిచేయాలన్న అత్యవసర నిబంధన మంచిదే గానీ సిబ్బందికి కొంత వారి పరిధి దాటుతుంది. ఆ సమయంలో వారుఫీల్డ్ విధులు చేయలేరు. సిబ్బంది కొందరు సెలవులో ఉండొచ్చు. మొత్తంగా వారికి అప్పగించిన విధులన్నిటినీ దృష్టిలో ఉంచడం సబబు.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు నూటికి నూరు శాతం నిస్తేజులు, నిర్వీర్యులు, సహాయ స్థితిలో ఉన్న తల్లిదండ్రుల పిల్లలు. వారి తల్లిదండ్రులకు ఏమాత్రం అవకాశం ఉన్నా వారిపిల్లలను ప్రభుత్వపాఠశాలలలో చదివించడానికి ఇష్టపడని రోజులు ఇవి. ప్రైవేటు పాఠశాలలలో ఎన్ని మార్కులకు ఎగ్జామ్ పెడతారో అన్ని మార్కులకే ప్రోగ్రెస్ కార్డులు ఇస్తారు. ఇలా మాయాబజార్ మార్కులు, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు ఇవ్వరు. ఈ ఆలోచన ప్రభుత్వ అధికారులకు ,విద్యాశాఖ అధికారులు ఎందుకు వచ్చింది? ఎలిమెంటరీ స్కూలు హైస్కూల్లో కలిపేశారు. అర్థంపర్థంలేని ఆలోచనచేశారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల మొర చెవిటివాని ముందు శంఖం అయ్యింది.

- వీరగంట భాస్కర్ రావు,బొబ్బిలి

### వ్యాయామ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రస్తుత సమాజంలో ఊబకాయంఎంతో ప్రమాదకరంగా మారుతుంది. పలు ఆరోగ్య సమస్యలకు, ముఖ్యంగా అనేక దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతుంది. మారుతున్న జీవన విధానం, ముఖ్యంగా ఆహారపుఅలవాట్లు మారుతుండడం ఊబకాయానికి ప్రధాన కారణమని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. బడి ఈడు పిల్లల్లో ఈసమస్య పెరగడంఆందోళన కలిగించే అంశం.

-ఎం.ముత్యంరెడ్డి, అందెగ్రామం, సిద్ధిపేటజిల్లా

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# వ్యవసాయంలో 'డ్రోన్ల' సాంకేతికత

**మనదేశంలో డ్రోన్ పరిశ్రమ 2030నాటికి తయారీ సామర్థ్యానికి 5,00,000 మందికి పైగా ఉద్యోగాలను సృష్టిస్తుందని అంచనా. డ్రోన్ సాంకేతికతను స్వీకరించడా నికి ఆటంకం కలిగించే కొన్నిసవాళ్లు కూడా ఉన్నాయి. డ్రోన్ల వాడకం వల్ల మానవ శ్రమ అవసరం తగ్గుతుందని, తమ జీవనోపాధి దెబ్బతింటుందని చాలామంది కూలీలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా జనాభాలో ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయంలో డ్రోన్లను ప్రవేశపెట్టడానికి ఇది ఒక అవరోధంగా మారవచ్చు. ఈ సవాళ్లను అధిగమించడానికి మరిన్ని ప్రయత్నాలు, చొరవలు అవసరం. డ్రోన్‌లను నిర్వహించడానికి శిక్షణ, నైపుణ్యం అందించాలి. వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగానికి అనుకూలమైన ఎనేబుల్ చేసే పర్యావరణ వ్యవస్థను రూపొందించడం అవసరం. డ్రోన్లు భారతీయ వ్యవసాయాన్ని మార్చడానికి, దేశ ఆహార భద్రత శ్రేయస్సును నిర్ధారించడానికి శక్తివంతమైన సాధనం. అయితే వీటిని ఉపయోగించడంలో కొన్ని సందేహాలను, రైతుల భయాలను పోగొట్టవలసిన అవసరం ఎంతైనాఉంది.**

డి జె మోహన రావు

ప్రతీ ఎనిమిది సంవత్సరాలకు ఏ రంగంలోనైనా చెప్పుకోదగ్గ మార్పులు వస్తాయనేది అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. దీనికి వ్యవసాయరంగం మినహాయింపు కాదు. వ్యవసాయ ఆధారిత దేశమైన మన దేశంలో సుమారు 77శాతం ప్రజానీకం వ్యవసాయం, దాని అనుబంధ రంగాల ద్వారానే ఉపాధి పొందుతున్నారు. దేశ స్థూల జాతీయోత్పత్తిలో దాదాపు 17.5 శాతం ఈ రంగం ద్వారా సమకూరుతుంది. రైతన్నఅనుకూలించని ప్రకృతి, పంట దిగుబడిలో క్షీణత, ఖరీదైన రసాయన మందులు వాడాల్సిరావడం, నైపుణ్యం ఉన్న మానవ వనరుల కొరత, వ్యవసాయ కూలీల సంఖ్య తగ్గడం లాంటి ఎన్నో ఒడిదుడుకులను పంట చేతికొచ్చేవరకు ఎదుర్కొంటున్నాడు. రాను రాను వ్యవసాయంపై అధిక ఖర్చు పెట్టవలసి వస్తుంది. మారుతున్న కాలంతోపాటు, పెరుగుతున్న జనాభాకి సరిపడా ఆహారం పండించాలన్నా, వ్యవసాయంలో పెరుగుతున్న వ్యవసాయ కూలీల కొరతను అధిగమించాలన్నా వ్యవసాయంలో సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి. ఈ నూతన సాంకేతికతలో వ్యవసాయ డ్రోన్లు ముందు వరుసలో ఉంటాయనేది కాదనలేని నిజం. మెరుగైన సామర్థ్యంతో కూడిన డ్రోన్‌లు పెద్ద పంటపొలాలను త్వరగా సమర్థవంతంగా కవర్ చేస్తాయి. తద్వారా రైతులు డేటాను సేకరించడానికి, పంటలను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తాయి. మెరుగైన కచ్చితత్వం కలిగిన అధిక రిజల్యూషన్ చిత్రాలు, డేటాను క్యాప్చర్ చేస్తాయి. ఇవి సమస్యలను ముందుగానే గుర్తించడంలో సహాయపడుతాయి. వృక్షసంపద లేదా పంట, కలుపు మొక్కలు, అంటువ్యాధులు తెగుళ్ల వల్ల కలిగే పొలాల ప్రాంతాలను అంచనా వేస్తాయి. వీటి ఆధారంగా సమస్యలను ఎదుర్కోవడానికి రసాయనాల కచ్చితమైన మొత్తాలను వర్తింపజేయడం ద్వారా మొత్తం ఖర్చును తగ్గించవచ్చు. నేల నాణ్యత, తేమ, పోషక స్థాయిలపై డేటాను అందిస్తాయి. పంట ఆరోగ్యంపై డేటాను సేకరించేందుకు, వాతావరణ పరిస్థితులను పర్యవేక్షించడానికి రైతులకు సూచనలను సలహాలను అందించడానికి, కరవులు, వరదలు లేదా వడగళ్ల వానలు వంటి విపరీత వాతావరణ పరిస్థితుల వల్ల పంట నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి. పంట ఎత్తు, దిగుబడిని కొలవడానికి కచ్చితమైన అంచనాలను అందించడానికి, వ్యవసాయ సరిహద్దులను మ్యాప్ చేయ డానికి, భూమి రికార్డులను డిజిటలైజ్ చేయడంలో వినియోగించవచ్చు. డ్రోన్లో పురుగుమందులు, పోషకాలను నింపడా నికి 5నుంచి 10 కిలోల అధిక సామర్థ్యం కలిగిన మానవరహిత ట్యాంకు ఉంటుంది. సాంప్రదాయక ఎరువుల కంటే పంట ఉత్పాదకతను 8నుండి 25పెంచి, పర్యావరణ ప్రభావాన్ని 50నుండి 70 వరకు తగ్గించే మరింత ప్రభావ వంతమైన, పర్యావరణ అనుకూలమైన నానో యూరియా, నానో డిఎపిలను



సమర్థవంతంగా పిచికారీ చేయొచ్చు. డ్రోన్ కేవలం 15 నిమిషాల్లో దాదాపు ఎకరం భూమిలో పురుగుమందును ఏకరీతిగా పిచికారీ చేస్తుంది. ఇది రైతుల సమయాన్ని, డబ్బును ఆదా చేస్తుంది. ఇది పంటఉత్పత్తిపై పర్యావరణ ప్రభావాన్ని తగ్గిస్తుంది. ఏటవాలులు లేదా అధిక వోల్టేజ్ విద్యుత్ లైన్లు వంటి మానవులకు కష్టమైన లేదా ప్రమాదకరమైన ప్రాంతాలను చేరుకొని మానవప్రమాదాలను తగ్గిస్తాయి. విత్తనాలు, మొక్కలు ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి, రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడ టాన్ని తగ్గించవచ్చు. రైతులు వారి పంటలను వివరణాత్మ కంగా వీక్షించవచ్చు. వీటివలన తెగుళ్లు, వ్యాధులు, పంట నష్టాన్ని గుర్తించి నిరోధించడానికి, పంట నాణ్యత పరిమా ణాన్ని మెరుగుపరచవచ్చు. విత్తనాలు నాటడానికి అవసర మైన శ్రమను, సమయాన్ని తగ్గిస్తాయి. ఇది రైతులకు మెరుగైన సామర్థ్యం, మెరుగైన పంట దిగుబడి, తగ్గిన ఖర్చులు, మెరుగైన కచ్చితత్వం వంటిఅనేక ప్రయోజనాలను అందిస్తాయి. ఎరువులు, పురుగుమందులు వేసేటప్పుడు వాటిని తాకడంవల్ల వచ్చే ఆరోగ్యసమస్యలు, పురుగుల లేదా పాము కాటు వంటి అనేక సమస్యల నుండి కాపాడుతాయి. హరిత సాంకేతికతవల్ల కలిగే ప్రయోజనాలతో పాటుగాఇబ్బందులను నివారణలో రైతులకు సహాయ పడతాయి. పంట పొలాల వైమానిక చిత్రాలు వీడియోలను రూపొందించడానికి, వాటిని మార్కెటింగ్ ప్రమోషన్ ప్రయో జనాలను పొందవచ్చు. పొలాలనుంచి కూరగాయలు, పండ్లు, మొద లైన వాటిని మార్కెట్లకు తీసుకెళ్లడానికి కూడావీటిని ఉపయోగించవచ్చు. తక్కువనష్టంతో, తక్కువ సమయంవెచ్చించి నేరుగా వీటి ద్వారా మార్కెట్‌కు సరఫరా చేయడంవల్ల రైతులకు నష్టాలను తగ్గించి లాభాలను పెంచుతాయి. వ్యవసాయంలో డ్రోన్లవినియోగం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఉపాధి కల్పించడానికి పుష్కలమైన అవకాశాలనుకూడా అందిస్తుంది. వ్యవసాయరంగంలో డ్రోన్ టెక్నాలజీకి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చగల డ్రోన్ ఆపరేటర్లు, సర్వీస్ ప్రొవైడర్లు, శిక్షకులు అవసరం కాబట్టి ఇవి గ్రామీణప్రాంతంలో యువతకుకొత్తఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. డ్రోన్ పరిశ్రమకు మద్దతు, పరిష్కారాలను అందించగలడేటా విశ్లేషకులు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, హార్డ్‌వేర్ తయారీదారులు వంటి పరోక్షఉపాధి అవకాశాలను కూడా డ్రోన్‌లు సృష్టించగలవు. మనదేశంలో డ్రోన్ పరిశ్రమ 2030నాటికి తయారీ సామర్థ్యానికి 5,00,000 మందికి పైగా ఉద్యోగాలను సృష్టిస్తుందని అంచనా. డ్రోన్ సాంకేతికతను స్వీకరించడానికి ఆటంకం కలిగించే కొన్నిసవాళ్లు కూడా ఉన్నాయి. డ్రోన్లవాడకంవల్ల మానవ శ్రమ అవసరం తగ్గుతుందని, తమ జీవనోపాధి దెబ్బతింటుందని చాలామంది కూలీలుఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా జనాభాలో ఎక్కువ మందికిఉపాధి కల్పిస్తున్న వ్యవసాయంలో డ్రోన్లను ప్రవేశపెట్టడానికి ఇది ఒక అవరోధంగా మారవచ్చు. ఈ సవాళ్లను అధిగమించడానికి మరిన్ని ప్రయత్నాలు, చొరవలు అవసరం. డ్రోన్‌లను నిర్వహించడానికి శిక్షణ, నైపుణ్యం అందించాలి. వ్యవసా యంలో డ్రోన్‌ల వినియోగానికి అనుకూలమైన ఎనేబుల్ చేసే పర్యావరణ వ్యవస్థను రూపొందించడం అవసరం. డ్రోన్లు భారతీయ వ్యవసాయాన్ని మార్చడానికి, దేశ ఆహార భద్రత శ్రేయస్సును నిర్ధారించడానికి శక్తివంతమైన సాధనం. అయితే వీటిని ఉపయోగించడంలో కొన్నిసందేహాలను, రైతు ల భయాలను పోగొట్టవలసిన అవసరం ఎంతైనాఉంది. •

# ఆహార కల్తీపై ప్రభుత్వ చర్యలేవి?

జవ్వాజి దిలీప్ సాహు

తెలంగాణ రాష్ట్రంలో విద్యా కుసుమాలు నేలరాలుతున్నాయి. విద్యా ప్రమాణాలు సైతం రోజురోజుకి పడిపోతున్నాయి. విద్యకు, విలువల బోధనకు చిరునామాగా ఉండాల్సిన ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ఆత్మహత్యలకు అవాంచనీయ సంఘటనలకు కేరాఫ్‌గా మారుతున్నాయి. ఒకప్పుడు విద్యార్థులను విలువలతో కూడిన విద్యకై గురుకులాల్లో చదివించేవారు కానీ నేడు విలువల మాట దేవుడెరుగు విద్యార్థులు విగత జీవులుగా మారి బయటకు వస్తున్నారనటంలో ఎటువంటి సందేహం లేకపోలేదు. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలలో మార్పు అనివార్యమని, ప్రజలు భావించి, కోరుకున్న మార్పులకు అనుగుణంగా ప్రజాస్వామ్యపద్ధతిలో మార్పును తీసుకువచ్చారు. ప్రభుత్వాలు మారినప్పటికీ, ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల బతుకులు మారడంలేదు. తల్లితండ్రులు తమ పిల్లల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి అని చదువుకోసం ప్రభుత్వ విద్యాలయాలకు పంపిస్తుంటుంటే అసలు వారికి జీవితాలే లేకుండాపోతున్నాయి. ప్రభుత్వ విద్యాలయాల్లో జరుగుతున్నవి ఆత్మహత్యలు కావు ముమ్మాటికి ప్రభుత్వ తీరు కారణంగా జరుగుతున్న హత్యలుగానే తెలంగాణ మేధావి వర్గం భావిస్తున్నది. ప్రయోగశాలల్లో రసాయనాలతో సమస్యలకు పరిష్కారాలు కనుగొనాల్సిన విద్యార్థులు విషం బాటిళ్లను పట్టుకుంటున్నారు. రాబోయే రోజుల్లో డాక్టర్లుగా మారి స్టెతస్కోప్లను మెడలో ధరించాల్సిన వీరు ఉరితాళ్లను ముద్దాడుతున్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అనే నానుడి మన భోజనశాలల్లో నిత్యం కనిపిస్తూ ఉంటుంది అయితే అదే అన్నాన్ని తిని స్మశానం బాట పట్టాలని ఆ బ్రహ్మదేవుడే వారి తలరాతను రాసాడేమో గాని కల్తీ అయిన అన్నం తిని విద్యార్థులు జీవచ్ఛావాలుగా మారుతున్నారు. ఇన్ని సంఘటనలు జరుగుతున్న రాష్ట్రంలో 20మందికి పైగా విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకున్న, 40మందికి పైగా విద్యార్థులు మరణించినా, 30 పర్యాయలకు పైగా ఫుడ్‌పాయిజన్ సంఘటనలు జరిగినా, దాదాపుగా 800మందికి పైగా ఫుడ్‌పాయిజన్ జరిగి అనారోగ్యం పాలవుతున్న ప్రభుత్వం స్పందించకపోవటం చర్యలు తీసుకోకపోవడం వెనుకఉన్నవారితీరు మాత్రం అనుమానాస్పదంగా ఉంది. రాబోయే తరాల కోసం చెరువుల పరిరక్షణ అనే సదుద్దేశంతో హైడ్రా అనే ఒక డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసి ప్రణాళికపరంగా చెరువుల పరిరక్షణకై ఏ విధంగా పాటుపడుతున్నారో మనం చూస్తూనే ఉన్నాం. మరి అదేవిధంగా విద్యార్థులు పిట్టల్లారాలిపోతున్న కనీసం స్పందించడం లేదు, కాస్మెటిక్ చార్జీలు పెంచాం, విద్యా కమిషన్ ఏర్పాటు చేశాం, విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తాం అని ప్రగల్భాలు పలుకుతున్న ప్రభుత్వం ఈ ప్రభుత్వ విద్యాలయాల్లో జరుగుతున్నటువంటి ఆత్మహత్యల పైన గాని ఫుడ్‌పాయిజన్ ఘటనలపైన గాని, ఇతర అవాంఛనీయ సంఘటనలపై ఎందుకు స్పందించడం లేదు. అసలు ఇన్ని ఫుడ్‌పాయిజన్ సంఘటనలు, విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నా ప్రభుత్వంగాని, వివిధ కులాల వారిగా కేటాయించినటువంటి సంక్షేమ శాఖల మంత్రులు గాని, ప్రభుత్వ అధికార యంత్రాంగం గాని ఎందుకు నేటి వరకు ఎటువంటి రివ్యూమీటింగ్ సైతం నిర్వహించలేకపోయింది. ప్రభుత్వమే ఇంతటి నిర్లక్ష్యపు వైఖరితో ఉన్న కారణంగానే రాష్ట్రంలోని ప్రభుత్వ వసతి గృహాల్లో, ప్రభుత్వ విశ్వవిద్యాలయ వసతి గృహాల్లో సైతం ఆహారంలో పురుగులు వస్తున్నాయని పత్రికల్లో కథనాలు వస్తున్నప్పటికీ, అక్కడ స్థానికంగా క్రియాశీలకంగా పనిచేస్తున్న విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేస్తే ఆయా విద్యార్థులకు ఆయా విశ్వవిద్యాలయ అధికారులు హెచ్చరిక మెమోలు జారీచేస్తూ ఇది ప్రభుత్వ విశ్వవిద్యాలయం వసతి గృహం నచ్చితే తినండి లేదంటే లేదు అన్ని హెచ్చరికలు జారీచేస్తుంది. అయితే ప్రభుత్వ తీరు ఇంతటి నిర్లక్ష్యంగా ఉన్నప్పుడు ప్రభుత్వ విశ్వవిద్యాలయ అధికారులతీరు కూడా ఈ రకంగా ఉండటం సర్వసాధారణమే అనిపిస్తుంది. అయితే ఒకపక్క రాష్ట్రంలో రోజుకో ప్రభుత్వ పాఠశాలలోనూ ప్రభుత్వ వసతిగృహంలోనూ ప్రభుత్వ విశ్వవిద్యాలయంలోనూ ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరుగుతున్నప్పటికీ ఆహార భద్రత అధికారుల తీరు, చర్యలు మాత్రం అగమ్యగోచరంగా ఉంటున్నాయి. పదేపదే రెస్టారెంట్ బిర్యాని లోను బొద్దింక వచ్చిందని, ఫుడ్ కోర్ట్ చికెన్ రైస్‌లో వెంట్రుకలువచ్చాయని, శాగ్ హౌస్ మటన్ బిర్యానీలో పురుగులు వచ్చాయని తనిఖీలు చేస్తూ ఉంటారు, కేవలం ఆయా ప్రైవేట్ రెస్టారెంట్లలో మాత్రం తనిఖీలు చేయడం వెనక ఆంతర్యం ఏమిటి? అయితే రాష్ట్రంలో ఉన్నటువంటి విపరీతమైన పరిస్థితులను కొన్ని పత్రికలు సమాజం ముందించిన కారణంగా హైకోర్టు సైతం ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి గారు తీవ్రంగా స్పందించారు. ఈ మధ్యకాలంలోనే మాగనూరు ఫుడ్‌పాయిజన్ ఘటనపై ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ పరిస్థితుల్లో ఎటువంటి మార్పు లేక మళ్లీ అదే ఫుడ్‌పాయిజన్ సంఘటన పునరావృతమైంది. వసతి గృహాల్లో జరుగుతున్న ఆత్మహత్యల విషయంలో కఠిన చర్యలు ఉంటాయని బహిరంగంగా ప్రకటించి వెంటనే విద్యాశాఖ మంత్రిని సైతం నియమించి, జిల్లాల వారిగా కలెక్టర్ల పర్యవేక్షణలో వివిధ కులాల వారిగా, వారి సంక్షేమశాఖల మంత్రులచే గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల వసతి గృహాల స్థితిగతులపై సమీక్ష నిర్వహించి, ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాబోయే రోజుల్లో ఇటువంటి ఫుడ్ పాయిజన్ ఘటనలు గాని మరే అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. •

# కనుమరుగవుతున్న మానవతా విలువలు!

స్వామినాథ్ రేవల్లి

రోజు రోజుకి రోడ్డుప్రమాదాలు భారీగా పెరుగుతూ మానవ మనుగడలో పెనుప్రమాదంగా మారినాయి. గతేడాది 2023లో రోడ్డు ప్రమాదాలలో రోజు 474 మంది ప్రాణాలు కోల్పోయారు. 2023లో భారతదేశంలో రోడ్డు ప్రమాదాలు దాదాపు 1.73లక్షల మంది ప్రాణాలను కోల్పోయారు. 4.63 లక్షల మంది గాయపడ్డారు, ఇందులో ద్విచక్ర వాహనదారులు ముఖ్యంగా హెల్మెంట్ లేని వారి మరణాల్లో 44 శాతం మంది ఉన్నారు అని ప్రభుత్వ రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వశాఖ గత నివేదికల్లో వెల్లడించింది. రోడ్డు ప్రమాదాలలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు తమిళనాడు 64,105 ప్రమాదాలతో అగ్రస్థానంలో ఉంది, ఆ తరువాత మధ్యప్రదేశ్ 54,432, కేరళ 43910 ఉత్తర్‌ప్రదేశ్ 41,746 కర్ణాటక 39,762 అలాగే తెలంగాణ రోడ్డు ప్రమాదాలలో 8వ స్థానంలో తెలంగాణ మరణాలలో 10వ స్థానంలో పరిమితమయ్యాయని 2022 నివేదికల్లో వెల్లడయ్యింది. ఇది ఇలాఉంటే నేడు సమాజంలో మానవునిలో నైతిక విలువలు కనుమరుగైపోతున్నాయి. సాటి మానవుడికి సహాయం చేసే ఆలోచనలో కొంతమంది ఉన్న వారి సహాయం సకాలంలో అందితే చాలామందిని కాపాడగలిగే వారు కానీ సమాజంలో చాలామంది వ్యక్తులు ఈ ఉదసీనత కారణంగా పోలీసులకు, న్యాయపరమైన చర్యలకు భయపడే కారణంగా బాధితులకు అవసరమైన సహాయం పొందడానికి వెనకాడుతుంది. మరి కొంతమంది నైతిక విలువలు మరిచి వీక్షిస్తూ తన చరవాణితో చిత్రాన్ని చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో పెడుతూ తాత్కాలిక ఆనందంలో గడుపుతున్నారు. సమాజంలో కొంతమంది ఉదాసీనత చర్యలకి భయపడుతున్న వారికిపలువిషయాలు తెలియజేయాలి. వాటిలో భాగంగా సేవ్‌లైఫ్ ఫౌండేషన్ 2012లో ఒక పిటిషన్ను సుప్రీంకోర్టులో దాఖలుచేసింది. ఆ పిటిషన్ను విచారించినప్పుడు ప్రమాదాల బాధితులకి సాయం చేయడానికి మార్గదర్శకాలను ఆమోదించాలని సుప్రీంకోర్టు భారత ప్రభుత్వానికి సూచించింది. దీనిలో భాగంగా రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వశాఖ 13 మే 2015న నోటిఫై చేయబడిన మార్గదర్శకాలను విడుదలచేసింది. ప్రమాదానికి గురి అయిన వ్యక్తిని ఆసుపత్రికి తీసుకెళ్లే మంచి వ్యక్తులను ఎలాంటి ప్రశ్నలు అడగరు వాళ్ళు వెంటనే వెళ్ళిపోవచ్చు వారు ప్రత్యక్ష సాక్షులు అయితేతప్ప, ఆమె/ అతడు బలవంతంగా వారి చిరునామాను నమోదు చేయరాదు చెప్పరాదు. ప్రమాద బాధితులకు సాయం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం రివార్డు అందజేయొచ్చు, తద్వారా ప్రమాద



బాధితులను రక్షించడానికి ఇతరులని ప్రోత్సహించవచ్చు. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశానికి పోలీస్ లేదా ఎమర్జెన్సీ సర్వీస్‌కు కాల్ చేసే ప్రేక్షకుడు తన పేరు లేదా ఇతర వ్యక్తిగత వివరాలను ఫోన్లో లేదా వ్యక్తిగతంగా వెల్లడించాల్సిన అవసరం లేదు. ఆసుపత్రులు అందించే మెడికల్ లీగల్ ఫారంలో మంచి వ్యక్తులు తమ వ్యక్తిగత సమాచారాన్ని సమర్పించడం ఐచ్ఛికం. అతని/ ఆమె వ్యక్తిగత వివరాలను వెల్లడించినందుకు ప్రేక్షకుడిని బలవంతం చేసే అధికారులపై క్రమశిక్షణ లేదా శాఖాపరమైన చర్యలు తీసుకోబడతాయి. అతడు/ ఆమె ప్రమాదానికి ప్రత్యేక సాక్షిఅని స్వచ్ఛందంగా చెబితే అతను/ఆమెను పోలీసుల దర్యాప్తులో వేధించకుండా ఉండేలా ఆపరేటింగ్ విధానాన్ని అమలుచేస్తారు. ఒక వైద్యుడు ప్రమాద బాధితుడికి సంరక్షణ అందించాలని ఆశించినప్పుడు సహాయం చేయడంలో విఫలమైతే, అతని చర్యలు ఇండియన్ మెడికల్ కౌన్సిల్ రెగ్యులేషన్ యాక్ట్ 2002 సూచించిన విధంగా ప్రొఫెషనల్ దుర్వినియోగంగా పరిగణించబడతాయి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయి. నైతిక విలువలు మానవతా విలువలు చలనచిత్రాలకి పరిమితమైన నిజజీవిత సమాజంలో మాత్రం కనుమరుగైపోయాయి. ఇలాపై విషయాలపైన నేటి సమాజంలో నైతిక విలువలపై అవగాహన కల్పించాలి. నైతిక విలువలు మానవులలో నశించడం వల్ల సాటి మానవునిపై దయ, కరుణ ధైర్యం సహాయం నిష్పత్తి వాటిని కోల్పోతున్నాడు. సాటి మానవుడు దుర్గతిలో ఉంటే సహాయం చేసే దృక్పథకోణాన్ని నేటి సమాజంలో అందరూ అలవర్చుకోవాలి. ఆ విధంగానైనా నైతిక విలువలని నేటి సమాజంలో చాటి చెప్పడం ద్వారా ఎంతో కొంతనైనా మానవసమాజ రూపకల్పనకి దుహదపడుతూ ఉంటాయి. నేటి సమాజంలో తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనం నుంచి నైతిక విలువలు సమగ్రత ,బాధ్యత వినయం కరుణా, దయా, క్రమశిక్షణ సామాజిక భద్రత వ్యక్తిగత భద్రత వీటి విలువలపై అవగాహన కల్పించడం చాలా వరకు తల్లిదండ్రుల ముఖ్య లక్షణాలుగా భావించాలి. సామాజిక పద్ధతివైపు నడుస్తున్న పలుసంస్థలలో అలాగే నేటి ఉజ్వల భవిష్యత్తుకు పునాదిగా మారుతున్న విద్యారంగాలలో నేటి విద్యార్థులకు నైతిక విలువలపైన వాటి మార్గదర్శకాలు నేటి మానవ అభివృద్ధిలో ముఖ్యపాత్ర వహిస్తున్నందున వాటిపైన అవగాహన కల్పించే విధంగా అధ్యాపకులు బోధించసాగాలి. అయోమయ సమాజంలో పలు ఎన్జీవోలు నైతిక విలువలు పైన అవగాహన కల్పించుటకు నేటి సమాజంలో అక్కడక్కడ కాంపెన్స్ రన్ చేస్తూనే ఉన్నారు. సాటి మనిషి ఇతరులకి నేటి సమాజంలో నైతిక విలువల పట్ల వాటి ప్రాముఖ్యత గురించి ఇతరుల వ్యక్తులతో ప్రోత్సహించేలా ఆలోచన దృక్కోణాన్ని అలవర్చుకోవాలి. విద్యలు నైతిక విలువలని చేర్చడం విద్య విషయ సాధనకు మంచిది ఇది విద్యార్థులను ఉద్దేశంతోకూడిన జీవితం నైతిక నిర్ణయాధికారం సానుకూల ప్రభావం కోసం సిద్ధం చేస్తుంది. •

# అక్రమ వలసదారులకు అమెరికాలో విడిది!

## బైడెన్ పాలనపై వివేక్ రామస్వామి ధ్వజం



**వాషింగ్టన్, డిసెంబరు 1:** అక్రమ వలసదారులకు వసతి కల్పించేందుకు న్యూయార్క్‌లోని పాకిస్తాన్ ప్రభుత్వ హోటల్‌కు 1860.40 కోట్లను చెల్లించడాన్ని రిపబ్లికన్ పార్టీ నాయకుడు వివేక్‌రామస్వామి అభ్యంతరం వ్యక్తం చేసారు. అక్రమ వలసదారులకోసం పన్నుచెల్లింపుదారుల నిధులతో విడిది ఏర్పాటుచేయడాన్ని ప్రశ్నించారు. అమెరికాలో వారికి ఆశ్రయం కల్పించడానికి న్యూయార్క్ నగరపాలక సంస్థ పాక్‌ప్రభుత్వానికి చెందిన రూజ్‌వెల్ట్ హోటల్‌కు సొమ్ముచెల్లిస్తోందని వార్తలు రావడంపై ఆయన స్పందించారు. ఇటీవల అమెరికాకు చెందిన రచయిత జాన్ లెఫెవ్రే సోషల్‌మీడియాలో అనేక విమర్శలు చేసారు. మన్హటన్‌లోని రూజ్‌వెల్ట్ హోటల్ ప్రస్తుతం పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ యాజమాన్యం ఆధీనంలో ఉందని, అందులో అక్రమ వలసదారులకు ఆశ్రయం కల్పించడానికి న్యూయార్క్ నగరం పాకిస్తాన్‌ప్రభుత్వానికి 220 మిలియన్ డాలర్లు చెల్లిస్తోందని పాక్ దివాలా తీయకుండా ఐఎంఎఫ్‌తో చేసుకున్న 1.1 బిలియన్ డాలర్ల డీల్‌లో భాగంగానే ఈ హోటల్‌ను ఎంచుకున్నారని వివేక్ ఆరోపించారు. ఈ స్టేట్ డీల్‌కు ముందు 2020 నుంచి ఈ స్టార్ హోటల్ సరైన బుకింగ్స్‌లేక మూతపడిందని అన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు థియోడర్ రూజ్‌వెల్ట్ పేరుతో ఉన్న ఈ 19 అంతస్తుల భవనం ప్రస్తుతం ఈ వ్యవహారానికి కేంద్రంగా మారుతోందని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. మొత్తం 1200 గదులున్నాయన్నారు. ఈ పోస్టుకు వివేక్ స్పందిస్తూ అక్రమ వలసదారులకు పన్ను చెల్లింపుదారులే పాక్ ప్రభుత్వహోటల్ విడిదిని ఏర్పాటు చేసారని అంటే నగర పన్నుచెల్లింపుదారులే మన దేశంలో వారు ఉండేందుకు డబ్బులు చెల్లిస్తున్నారని ఇదిమరీ విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించిన అనంతరం టెస్లా అధిపతి ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామిలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) సంయుక్త సారథులుగా నియమించారు. ఏటా ప్రభుత్వం ఖర్చుచేస్తున్న 6.5 ట్రిలియన్ డాలర్లలో దుబారా, అవినీతిని అరికట్టడానికి ఫెడరల్ సంస్థలను పునర్వ్యవస్థీకరించడానికి వీరిద్దరూ కృషి చేస్తారని ట్రంప్ ప్రకటించారు. వీరు వలంటీర్లుగా ప్రభుత్వానికి సహకరిస్తూ ప్రభుత్వం తరపున పోరాట వీరులుగా ఉంటారని ట్రంప్ తాను గెలిచిన వెనువెంటనే ప్రకటించడం గమనార్హం.



# ఎఫ్‌బిఐ డైరెక్టర్‌గా కశ్యప్ పటేల్

## కాష్ పేరు ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్‌డీసీ, డిసెంబరు 1:** అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన డొనాల్డ్‌ట్రంప్ తన ప్రభుత్వ యంత్రాంగాన్ని సన్నద్ధంచేసుకుంటున్నారు. పలువురు భారత సంతతికి చెందిన ప్రముఖులకు కీలక పదవులు కూడా కేటాయిస్తున్నారు. ప్రముఖ న్యాయవాది కశ్యప్ పటేల్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ డైరెక్టర్‌గా ఆయన్ను నియమించనున్నట్లు ఆదివారం ప్రకటించారు. కాష్ గొప్ప న్యాయవాది అని పరిశోధకుడని అమెరికాలో అవినీతి నిర్మూలనకు న్యాయాన్ని గెలిపించేందుకే నిరంతరం శ్రమిస్తున్నారని అమెరికా ప్రజలకు అండగా నిలిచారని ఆయన నియామకంతో ఎఫ్‌బిఐకి పూర్వవైభవం తీసుకొస్తామని ట్రంప్ అన్నారు. ట్రంప్‌కు వీరవిధేయుడిగా కశ్యప్‌కు పేరుంది. కశ్యప్ కుటుంబ మూలాలు గుజరాత్‌లో ఉన్నాయి. ఆతడి తల్లితండ్రులు తూర్పు ఆఫ్రికాలో పెరిగారు. ఆతడి తండ్రి ఉగాండాలో నియంత ఇడీ అమీన్ బెదిరింపుల కారణంగా అమెరికాకు వలసవచ్చారు. న్యూయార్క్‌లోని గార్డెన్‌సిటీలో 1980లో కశ్యప్ పుట్టారు. యూనివర్సిటీ ఆఫ్ రిచ్‌మండ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి యూనివర్సిటీ కాలేజ్ లండన్‌లో న్యాయవిద్యను పూర్తిచేసాడు. ఆ తర్వాత ఒక లా సంస్థలో పనిచేయాలనుకున్నా కొలువు లభించలేదు. దీనితో ఆతడు మియామీ కోర్టుల్లో పబ్లిక్ డిఫెండర్‌గా పనిచేసి అనేక హోదాల్లో న్యాయవ్యవస్థల్లో సేవలందించారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరి పోటీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** దేశరాజధాని ఢిల్లీకేంద్ర పాలిత ప్రాంత అసెంబ్లీకి వచ్చేఏడాదిజరిగే ఎన్నికల్లో ఏపార్టీతోను పొత్తులు పెట్టుకోమని ఆప్ ఒంటరిగానే పోటీచేస్తుందని ఇండియా కూటమితో పొత్తుకు తాము సిద్ధంగా లేమని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్‌ప్రకటించారు. ఢిల్లీ అసెంబ్లీఎ న్నికల్లో ఆప్ పొత్తులకు దూరంగానే ఉండాలని భావించిందని, ఒంటరి పోరుకే తాము ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. ఆప్ అధినేత చేసిన ప్రకటనతో ప్రతిపక్ష ఇండియా కూటమికి ఎదురుదెబ్బ తగిలినట్లయింది. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయంలోకూడా పంజాబ్‌లో కాంగ్రెస్‌తో పొత్తుకు ఆప్ నిరాకరించిన సంగతి తెలిసిందే. 13 స్థానాల్లో ఒంటరిగా బరిలోకి దిగింది. ఇపుడు ఢిల్లీ ఎన్నికల్లో పొత్తులేకుండాచేస్తామని కాంగ్రెస్ కూడా ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలోనే ఆప్ కూడా ఒంటరిపోరుకు సిద్ధం అంటూ తాజాగా తెలిపింది. దక్షిణ ఢిల్లీలోని మాలవీయనగర్‌లో పాదయాత్ర నిర్వహిస్తున్న కేజ్రీవాల్‌పై ఒక వ్యక్తి దాడికిపాల్పడిన ఘటన సంచలనం రేపినసంగతి తెలిసిందే. మెరుపువేగంతో స్పందించిన భద్రతా సిబ్బంది ఆతడిని అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది. ఈ దాడిపై కేజ్రీవాల్ కూడా స్పందించారు.

అసలు నేను చేసిన తప్పేమిటి? ఢిల్లీ శాంతి భద్రతల అంశాన్ని లేవనెత్తాను. కేంద్ర మంత్రి అమిత్‌షా ఈ విషయంలో చర్యలు తీసుకుంటారని ఆశించాను కానీ దానికి బదులు పాదయాత్రలో నాపైనే దాడి జరిగింది. ఒకవ్యక్తి నాపై ద్రావకం విసిరాడు.

త అది ప్రమాదకరం కాదు కానీ అది హానికరం కావొచ్చు. మేం ప్రజాసమస్యలను లేవనెత్తామని మీకు తీలైతే గ్యాంగ్ స్టర్లను అరెస్టు చేయించాలని మమ్మల్ని టార్గెట్ చేసుకోవడం మంచిది కాదని హితవుపలికారు.

# బ్రిక్స్ దేశాలు ఉమ్మడి కరెన్సీ తెస్తే 100శాతం సుంకాలు వేస్తాం: ట్రంప్

**వాషింగ్టన్, డిసెంబరు 1:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్‌ట్రంప్ మరికొన్ని రోజుల్లో అధికారాన్ని చేపట్టనున్నారు. ఈ క్రమంలోనే ఆయన పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాజాగా బ్రిక్స్‌దేశాలు ఉమ్మడి కరెన్సీని రూపొందిస్తే వాటిపై 100శాతం వరకూ సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. బ్రిక్స్ సదస్సుల్లో ఉమ్మడి కరెన్సీపై దృష్టిపెట్టాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ పిలుపుపైట్రంప్ స్పందించి సుంకాలను విధిస్తామని హెచ్చరికలు చేసారు. బ్రిక్స్ సభ్యదేశాలు అమెరికా డాలర్‌కు దూరంగా ఉండాలని ప్రయత్నిస్తున్నాయని, బ్రిక్స్‌దేశాలు ఉమ్మడి కరెన్సీని రూపొందించ



కూడదని, శక్తివంతమైన అమెరికా డాలర్‌కు బదులు మరో కరెన్సీని తీసుకురాకూడదని, అలాచేస్తే ఆయా దేశాల దిగుమతులపై 100శాతం సుంకం వేస్తామని, దీనితోపాటు ఆదేశాలు అమెరికాతో ఉన్న వాణిజ్యబంధం కూడా వదులుకోవాల్సి వస్తుందని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌మీడియా ఖాతాలో హెచ్చరించారు. అక్టోబరులో రష్యాలోని కజాన్ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరిగింది. ఈ నేపథ్యంలోనే బ్రిక్స్‌దేశాలు ఉమ్మడిగా కరెన్సీ రూపొందించడంపై దృష్టిసారించాలని రష్యాఅ ధ్యక్షుడు పుతిన్ విజ్ఞప్తి చేసారు. బ్రిక్స్ పదిదేశాలకు ఉమ్మడి కరెన్సీని తీసుకు వచ్చేందుకు సమయం ఇంకా ఆసన్నం కాలేదు. దానిపై నెమ్మదిగా అడుగులు వేస్తాం లేదంటే ఐరోపా సమాఖ్యకు ఎదురైన సమస్యలకంటే పెద్దవి ఎదురవుతాయన్నారు. ప్రస్తుతం కూటమిలోని దేశాలు డిజిటల్ కరెన్సీ వాడుకునేందుకు భారత్‌తో కలిసి రష్యా పనిచేస్తోందని పుతిన్ చెప్పారు. సభ్యదేశాలు కొత్త ఆర్థిక సాధనాలను వినియోగించాలని, సాధ్యాసాధ్యాలను ప్రస్తుతం అధ్యయనం చేస్తున్నట్లు కూడా పుతిన్ చెప్పారు. సెంట్రల్ బ్యాంకులతో ఆ దేశాలకు సన్నిహిత సంబంధాలు రావాలని, డాలరు వాడడం సరైనదేనా అనే ఆలోచనలో యావత్ ప్రపంచం ఉందని, అందుకే చెల్లింపుల్లో, రిజర్వుల్లో దాని పరిమాణం తగ్గుతోందని, అమెరికా మిత్రదేశాలు కూడా డాలర్ నిల్వలను తగ్గించుకుంటున్నాయని పుతిన్ ఈ సదస్సులో ప్రకటించి సంచలనం సృష్టించారు.

# ప్రజావ్యతిరేక శక్తులను తరిమికొడదాం

## వయనాడ్ సభల్లో ప్రియాంక గాంధీ



**వయనాడు, డిసెంబరు 1:** కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వయనాడ్‌లోని మనంతవాడిలోజరిగిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ప్రజలకు ఉన్న హక్కులన్నింటినీ నిర్వీర్యంచేసేందుకు ప్రయత్నించే శక్తులపై తాము ఎంతోకాలంగాపోరాటంచేస్తుంటే ప్రధాని నరేంద్రమోడీ మాత్రం ప్రజలగురించి కాకుండా తమ స్నేహితుల అభివృద్ధికి కృషిచేస్తున్నారని ఆరోపించారు. వయనాడులో వరదలు సృష్టించిన విలయంలోప్రజలు తీవ్రంగా నష్టపోయినా కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సాయం అందించడంలేదని మండిపడ్డారు. వయనాడు ఎంపిగా అక్కడిప్రజల అవసరాలు హక్కులకోసం పార్లమెంట్‌లో తన గొంతుకను వినిపిస్తానని వారికోసం శక్తివంచనలేకుండా పనిచేస్తానని అన్నారు. మనదేశంలో ఉన్న వ్యవస్థలను బలహీనంచేయడానికి ప్రయత్నిస్తున్న వారికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్ర ఏజెన్సీలను ఎన్డీయే ప్రభుత్వం పావులుగా వాడుకుంటూ ప్రతిపక్షాలను భయపెడుతోందని ధ్వజమెత్తారు. రెండురోజుల కేరళ పర్యటనలో ప్రియాంక రాహుల్‌గాంధీతోకలిసి ముందురోజు లోక్‌సభ సెగ్మెంట్‌పరిధిలోని తిరువంబాడి ముక్కం, నికంబూర్‌లోని కౌలై, వండూరు, కొయ్‌కోడ్ మలప్పురం జిల్లాల్లోని బహిరంగసభల్లో పాల్గొన్నారు. ఆదివారం మనంతవాడిప్రాంత ప్రజలను కలిసి వారి బాగోగులు తెలుసుకున్నారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో ఎంపిగా కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా విజయం సాధించిన సంగతి తెలిసిందే. ప్రత్యక్ష ఎన్నికల్లో అరంగేట్రంచేసిన ప్రియాంక తొలి అడుగులోనే వయనాడు స్థానంనుంచి భారీ విజయం నమోదు చేసారు. ఈ ఉప ఎన్నికలో తమ ప్రత్యర్థిపై 4.11 లక్షల ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఈ ఏడాదిజరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తన సోదరుడు రాహుల్ గాంధీకి ఇక్కడ కేవలం 3.64 లక్షలమెజార్టీ వస్తే ప్రియాంక ఆమెజార్టీని కూడా దాటేసి రికార్డు సృష్టించారు.



## గాలిలోనే చక్కర్లు కొట్టిన ఇండిగో విమానం

**చెన్నై, డిసెంబరు 1:** బంగాళా ఖాతంలో సంభవించిన పెనుతుపాను ప్రభావంతో తమిళనాట భారీ వర్షాలు కురుస్తున్నాయి. చాలాప్రాంతాల్లో వరదనీరు అలాగే నిలిచిపోయింది. చెన్నై విమానాశ్రయంలో కూడా నీరుచేరింది. రన్‌వేలు నీటిలో ఉండటంతో విమానాలు దిగేందుకు ఎగిరేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. వర్షాల ఉధృతి పెరగడంతోకొన్ని గంటలు విమానాశ్రయాన్నే మూసేయాల్సి వచ్చింది. కాగా చెన్నై విమానాశ్రయంలో ఒక విమానానికి తృటిలో ప్రమాదం తప్పింది. ఇండిగో ఎయిర్‌లైన్స్ ఎయిర్‌బస్ విమానం ల్యాండింగ్ అయ్యేందుకు ప్రయత్నించగా ప్రతికూల వాతావరణపరిస్థితులకు పట్టుకోల్పోయింది. దాంతో తిరిగి గాల్లోకి మళ్లీ ఎగిరింది. భారీ వర్షాల కారణంగా పుదుచ్చేరిలో పర్యాటక ప్రాంతాలన్నింటినీ మూసివేసారు. వాతావరణపరిస్థితులు మెరుగుపడిన తర్వాత ఇండిగో ఎయిర్‌లైన్స్ ఆదివారం ఉదయం నుంచి తన కార్యకలాపాలను ప్రారంభించింది. ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయ్యే పరిస్థితులు కనిపించకపోవడంతో గాలిలోనే ఇండిగో చక్కర్లు కొట్టింది.

# ఇవిఎం ట్యాంపరింగ్ చేస్తానన్న వ్యక్తిపై కేసు



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** ఈవీఎంలను హ్యాక్ చేయగలనని పేర్కొన్న ఒక వ్యక్తిపై ముంబయిలో పోలీస్ కేసునమోదు అయింది. మెషిన్ ఫ్రీక్వెన్సీలను వేరుచేయడంద్వారా ఈవీఎంలను ట్యాంపరింగ్‌చేయగలనంటూ సోషల్‌మీడియాలో ఆతడు చెప్పడాన్ని ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. అవి తప్పుడు నిరాధారమైన వాదనలని స్పష్టం చేసింది. ఎలక్ట్రానిక్‌ఓటింగ్ మెషిన్‌ను హ్యాక్‌చేయడంతోపాటు ట్యాంపరింగ్ చేయగలనంటూ ఒక వ్యక్తిచెపుతున్న విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈవీఎంల హ్యాకింగ్‌గురించి చెప్పినట్లు తెలుస్తోంది. దీనిని తీవ్రంగా పరిగణించిన ఎన్నికల సంఘం ఆతడిని సయ్యద్‌షుజాగా గుర్తించింది. ఆతడిపై మహారాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముంబయి పోలీసులు గతనెల 30న కేసునమోదుచేసారు. ఈవీఎంలపై తప్పుడు వాదనలుచేస్తున్న ఈ వ్యక్తిపై ముంబయి సైబర్ పోలీసులు కేసు నమోదుచేసారు. 2019లో కూడా ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ఈతడిపై ఢిల్లీలో కేసు నమోదయింది. ప్రస్తుతం ఇతను ఇతర దేశంలో ఉన్నట్లు ఈసీ తెలిపింది. ఈవీఎం అనేది స్వతంత్ర వ్యవస్థ కలిగిన మెషిన్ అని వైఫై లేదా బ్లూటూత్ వంటి వాటితో దీనినిఅనుసంధానం చేయలేమని వెల్లడించింది ఈవీఎం ట్యాంపరింగ్ అనేది అసాధ్యమని ఎన్నికల సంఘం తేటతెల్లం చేసింది.

# అక్రమ చొరబాట్లలో భారతీయులే అధికం

**వాషింగ్టన్, డిసెంబరు 1:** కెనడా సరిహద్దుల్లోంచి అక్రమంగా అమెరికాలోనికి చొరబడేందుకు ప్రయత్నించి పట్టుబడుతున్న భారతీయుల సంఖ్య ప్రతిరోజూ పెరుగుతోంది. 2023-24లో కెనడా సరిహద్దునుంచి అమెరికాలోకి చొరబడేందుకు యత్నించిన వారిలో 23 శాతం మంది భారతీయులే ఉన్నారని అమెరికా సరిహద్దు విభాగం ప్రకటించింది. అక్రమ చొరబాట్ల సమస్య అమెరికా కెనడాలమధ్య దౌత్యపరమైన సమస్యగా మారిందంటే సమస్య తీవ్రత అర్థం చేసుకోవాలి. అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్‌ప్రొటెక్షన్ లెక్కలను చూస్తే 2022లో కెనడానుంచి అక్రమంగా అమెరికాలోకి చొరబ డేందుకు లక్షా



9 వేల 535 మంది యత్నించగా అందులో 16శాతంమంది భారతీయులే. 2023-24లో ఈ సంఖ్య 47 వేలకు చేరింది. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారంచేసిన తర్వాత ఈచొరబాట్లపై ఎలా స్పందిస్తారన్నది ఇపుడు అంతుబట్టకుండా ఉంది. అయితే తాను బాధ్యతలు చేపట్టినవెంటనే అక్రమ వలసదారులను కట్టడిచేసి వారిని వెనక్కి పంపిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అలాగే హెచ్1బి వీసాల జారీ ప్రక్రియను కూడా హేతుబద్ధీకరణ చేస్తామని ప్రకటించారు. భారతీయులతోపాటు ఇతర దేశాలకు చెందినవారు కూడా లేకపోలేదు. అయితే కెనడా సరిహద్దుల్లోంచి సులువుగా అమెరికాలోప్రవేశించవచ్చన్న భావనతో చొరబాట్లకు పాల్పడుతున్నారు. ఇటీవలి తకాలంలో సరిహద్దు భద్రతను అమెరికా కట్టడిచేయడంతో ఎక్కువ మంది పట్టుబడుతున్నారు. వీరిలో అత్యధికులు భారతీయులే కావడం విచారకరం.

# బిజెపి సమీక్షకు సీతాసోరెన్ డుమ్మా



**రాంచి, డిసెంబరు 1:** అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపై విశ్లేషించుకునేందుకు నిర్వహించిన బిజెపి సమావేశానికి జార్ఖండ్ సీఎం బంధువు అయిన సీతాసోరెన్ హాజరుకాకపోవడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశం అయింది. పార్టీ ఎన్నికలకు ముందు సీతాసోరెన్ జార్ఖండ్‌ముక్తి మోర్చాకు రాజీనామాచేసి బిజెపిలో చేరి దుంకా అసెంబ్లీ స్థానంనుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు. దీనితో ఇపుడు మళ్లీ ఆమె జెఎంఎంవైపు దృష్టి మళ్లించారన్న టాక్ వినిపిస్తోంది. ఓటమిపై విశ్లేషణ చేసేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బాబూలాల్ మరాండి ఓటమి అభ్యర్థులందరితోనూ సమీక్ష సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి అందరూ హాజరు అయినా సీతాసోరెన్ మాత్రం రాలేదు. దీనిపై విస్తృత స్థాయిలోప్రచారం తెరపైకి వచ్చింది. దీనికితోడు జెఎంఎం నేతలు కూడా పార్టీ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్న ప్రకటనలు జారీచేయడంతో ఓటమి పాలయిన అభ్యర్థులు అంతా మళ్లీ జెఎంఎంలోకి వచ్చేస్తారన్న భావన పెరిగింది. అలాగే చంపయి సోరెన్ రావాలని భావిస్తే పార్టీలోకి ఆహ్వానిస్తామని జెఎంఎం ప్రతినిధి కూడా స్పష్టంచేసారు. అయితే సీతాసోరెన్ రాకపోవడంపై బాబూలాల్ స్పందిస్తూ ఇదొక సాధారణ సమావేశం అని సాంప్రదాయంగానే ఈ సమీక్షలు నిర్వహిస్తుంటామని అందరూ రావాలని నిబంధన ఏదీ ఖచ్చితంగా లేదని కొట్టివేసారు. అయితే సమావేశానికి సీతాసోరెన్ బయటిప్రాంతంలో ఉండటం వల్ల రాలేకపోయినట్లు సమాచారం ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న జెఎంఎం ఇపుడు అసమ్మతిరాగం వినిపించిన నేతలందరినీ ఒకేవేదికపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులోభాగంగానే సీతాసోరెన్‌నను సప్రందించగా ఈ అంశం జెఎంఎం పార్టీ అంతర్గత విషయమని పార్టీ మారే ప్రశ్న ప్రస్తుతం అప్రస్తుతమని అన్నారు. అయితే జెఎంఎం మాత్రం పార్టీని వీడివెళ్లిననేతలందరినీ వెనక్కి తెచ్చుకునేందుకు కృషిచేస్తోందని చెప్పారు. అయితే బిజెపి సమీక్షా సమావేశానికి హాజరుకాక పోవడంపై సీతాసోరెన్ స్పందిస్తూ ఆ సమావేశం ఏమీ అంత ముఖ్యమైనది కాదని అన్నారు. అదేవిధంగా మాజీ సీఎం చంపయిసోరెన్ ప్రస్తుత ఎన్నికల్లో సరాయికేలా నియోజకవర్గంనుంచి గెలిచారు. జెఎంఎం వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరుగా ఉన్నారు. జెఎంఎంకు ఆయన ఎంతోముఖ్యం అందులోనూ 28 గిరిజన రిజర్వుడు సీట్లలో జెఎంఎం ఒక్క స్థానంలో మాత్రమే ఓటమి పాలయి బిజెపికి ఇచ్చింది. జెఎంఎం ప్రధాన కార్యదర్శి పార్టీప్రతినిధి సుప్రియో భట్టా చార్య మాట్లాడుతూ చంపయిదాదా రావాలను కుంటే జెఎంఎం తలుపులు ఎప్పటికీ తెరిచే ఉంటాయని సంచలన ప్రకటన చేసారు.

# ఫోన్ కాల్‌లో సోనియాగాంధీ కోసం గంటసేపు ఎదురుచూశా

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** రాజ్యసభ మాజీ డిప్యూటీ ఛైర్‌పర్సన్, ప్రముఖ రాజకీయ నాయకురాలు నజ్మా హెప్తుల్లా స్వీయ జీవితచరిత్ర 'ఇన్ పర్స్యూట్ ఆఫ్ డెమోక్రసీ: బియాండ్ పార్టీ లైన్స్' అనే పుస్తకం తాజాగా విడుదలైంది. ఇందులో ఆమె కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీకి, తనకు మధ్య జరిగిన ఓ సంఘటన గురించి పంచుకున్న విషయాలు బయటకు వచ్చాయి. అదేంటంటే 1999లో తాను ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ (ఐపియు) అధ్యక్షురాలిగా ఎన్నికయ్యానని ఆ విషయం తెలియజేయడానికి కాంగ్రెస్ పార్టీ అప్పటి అధ్యక్షురాలు సోనియా గాంధీకి ఫోన్ చేశానని నజ్మా హెప్తుల్లా పేర్కొన్నారు. అయితే ఆమె సిబ్బంది ఒకరు తనతో మాట్లాడి 'మేడం బిజీగా ఉన్నారు.. లైన్‌లో ఉండండి' అని చెప్పారని, తాను గంటపాటు ఫోన్ లైన్‌లో ఉన్నా సోనియాగాంధీ తనతో మాట్లాడలేదని తెలిపారు. ఈ ఘటనలో తాను తీవ్ర నిరాశకు గురయ్యానని.. మళ్లీ ఆ విషయం గురించి సోనియాతో ప్రస్తావించలేదని పేర్కొన్నారు. అయితే అంతకుముందు ఐపియు ప్రెసిడెంట్ పదవికి తన పేరును సిఫార్సు చేసే

రాజ్యసభ మాజీ డిప్యూటీ ఛైర్‌పర్సన్ నజ్మాహెప్తుల్లా




ముందు ఆమె తనకు అభినందనలు తెలిపారని గుర్తు చేసుకున్నారు. అదే సమయంలో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి ఫోన్ చేయగా ఆ విషయం విని ఆయన సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. భారత దేశానికి గౌరవం తెచ్చా వని మెచ్చుకున్నారని తెలిపారు. 2000 సంవత్సరంలోనూ న్యూయార్క్‌లో జరిగిన 'మిలీనియం కాన్ఫరెన్స్ ఆఫ్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్' కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా సోనియాగాంధీని ఆహ్వానించగా.. తాను రాలేకపోతున్నానని చివరి నిమిషంలో కబురు చేశారని అన్నారు. కాంగ్రెస్ కోసం ఎంతో కృషి చేసిన తనలాంటి వారికి ఆ పార్టీ సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని.. దాని వల్ల అగ్రనేతలు, పార్టీ శ్రేణుల మధ్య అభిప్రాయబేధాలు వచ్చాయన్నారు. పార్టీ పెద్దల సలహాలు, సూచనలను పట్టించుకునే వారు కాదని అందువల్లే ఎందరో రాజకీయ అనుభ వజ్ఞులు కాంగ్రెస్‌ను వీడాల్సి వచ్చిందని రాసుకొచ్చారు. కానీ ఇందిరాగాంధీ హయాంలో పార్టీ లోని ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రాధాన్యం ఉండేదని ఆమే స్వయంగా ప్రజల్లోకి, పార్టీ నేతల్లోకి వచ్చి పరిస్థితులు తెలుసుకునేవారని గుర్తు చేసుకున్నారు.



## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

## కారును ఢీకొన్న ట్రక్కు.. ఐదుగురు దుర్మరణం

**రాయ్‌పూర్, డిసెంబరు 1:** ఛత్తీస్‌గఢ్‌లో ఆదివారం ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకున్నది. రాయ్‌పూర్ నుంచి అంబికాపూర్ వెళ్తున్న కారును ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. ఈ నలుగురు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. సుర్గుజా జిల్లా అంబికాపూర్-బిలాస్‌పూర్ జాతీయ రహదారి 130పై ఉదయపూర్ సమీపంలో ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం తర్వాత ట్రక్కు డ్రైవర్ తప్పించుకునేందుకు తన వాహనాన్ని రివర్స్ చేయగా కారు మరింత దెబ్బతిన్నది. మృతులను చంగురభతా రాయ్‌పూర్ వాసులుగా గుర్తించారు. జగదల్‌పూర్‌కు కారులో బయలుదేరగా.. ఉదయపూర్ అదానీ గెస్ట్‌హౌస్ సమీపంలో ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని.. మృతదేహాలను కట్టర్ల సహాయంతో తొలగించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్

# జనాభా సంఖ్యను పెంచాలి

**ముంబై, డిసెంబరు 1:** జనాభా తగ్గుదలపై ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. జనాభాలో క్షీణత కొనసాగితే సమాజం దానంత అదే నశించిపోతుందని పేర్కొన్నారు. నాగ్‌పూర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన.. కుటుంబ ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు. కుటుంబాలు సమాజంలో భాగమని తెలిపారు.

'జనాభా తగ్గుదల అనేది ఆందోళనకర అంశం. జనాభా శాస్త్రం ప్రకారం జనాభా పెరుగుదల రేటు 2.1 కన్నా దిగువకు వెళితే.. సమాజం నశిస్తుంది. దానిని ఎవరూ అంతం చేయాల్సిన అవసరం లేదు. అదేవిధంగా భాషలు కనుమరుగవుతాయి. భారత జనాభా విధానం కూడా ఈ రేటు 2.1 కన్నా తక్కువ ఉండకూడదని చెబుతోంది. మన దేశానికి సంబంధించి ఇది మూడుగా ఉండాలి. ఈ సంఖ్య చాలా కీలకం. ఎందుకంటే సమాజ మనుగడకు అది అవసరం' అని మోహన్ భాగవత్ పేర్కొన్నారు.

1960-2000 మధ్య రెట్టింపైన ప్రపంచ జనాభా పెరుగుదల రేటు ఆ తర్వాత నుంచి తగ్గుముఖం పడుతోందని నివేదికలు చెబుతున్నాయి. ప్రతి మహిళ 2.1 మందికి కంటేనే పాత తరాన్ని భర్తీ చేసే స్థాయిలో జననాలు జరుగుతాయి. దీన్ని జనాభా భర్తీ రేటు అంటారు. 2.1కి దరిదాపుల్లో ఉన్న దేశాల్లో భారత్, అర్జెంటీనా, ట్యునీసియా ఉన్నాయి. 2.1 కన్నా తక్కువ రేటు ఉన్న దేశాల్లో అమెరికా, బ్రెజిల్, మెక్సికోలు ఉండగా.. చైనా, జపాన్, దక్షిణ కొరియాల్లో అంతకన్నా తక్కువ కనిపిస్తోంది.

# ట్రంప్‌తో కెనడా ప్రధాని ట్రూడో భేటీ

**వాషింగ్టన్, డిసెంబరు 1:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకం విధించనున్నట్లు చేసిన ప్రకటన ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ క్రమంలోనే దీనిపై చర్చించేందుకు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఫ్లోరిడాలోని మార్-ఎ-లాగో ఎస్టేట్ ఈ బేటీకి వేదిక అయింది. ఇరువురు నేతలు వివిధ అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. 'నేను కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోతో సమావేశమయ్యాను. ఇరు దేశాలు కలిసి పని చేయడానికి అవసరమైన అనేక అంశాలపై మాట్లాడుకొన్నాం. అక్రమ వలసలు, ఫెంటనిల్ స్మగ్లింగ్ అంశాలు చర్చకు వచ్చాయి. అమెరికా కార్మికులకు నష్టం కలిగించని వాణిజ్యపరమైన అంశాలపై అభిప్రాయాలు పంచుకొన్నాం. చైనా నుంచి వస్తున్న ఫెంటనిల్ కారణంగా మా పౌరులు మాదకద్రవ్యాలకు బానిలుగా మారడాన్ని చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశా. ఈ భయంకరమైన వినాశనాన్ని అంతం చేసేలా ట్రూడో మాతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారు' అని ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా పేర్కొన్నారు. మరోవైపు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కలిసి పనిచేసేందుకు తాను ఎదురు



చూస్తున్నట్లు ట్రూడో ఎక్స్ వేదికగా వెల్లడించారు.



ఏపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న వెన్నపూస సుబ్బిరెడ్డి

# సమస్యలను పరిష్కరించకుంటే దశల వారీ ఉద్యమం

## ఏపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ హెచ్చరిక

**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే దశల వారి ఉద్యమం చేపడతామని ఏపీ విద్యుత్తు కార్మిక సంఘాల పోరాట కమిటీ( ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ) హెచ్చరించింది. ఏపీ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల , కార్మికుల ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ కార్యవర్గ సమావేశము విజయవాడ నగరంలోని సి. ఐ . టి .యు రాష్ట్ర కార్యాలయములో ఆ కమిటీ ఛైర్మన్ పి సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.సమావేశంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని ఆదాని, టాటాకు ధారాదత్తం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. అధ్దానీలుగా కుదుర్చుకున్న పి పి ఏ లను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు .స్మార్ట్ మీటర్స్ ఏర్పాటుచేసిన ప్రజల మీద పెద్దఎత్తున విద్యుత్ భారాలు వేయబోతున్నారని అన్నారు. దేశము లో విద్యుత్ రంగాన్ని నాశనం చేయడానికి మోదీ సర్కార్ ముందుకెళ్తోందన్నారు. విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు ఐక్యంగా పోరాడి విద్యుత్ రంగాన్ని కాపాడుకోవాలన్నారు స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ వెన్నపూస సుబ్బిరెడ్డి మాట్లాడుతూ ఏపి విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఇరవై ఐదువేల మంది కాంట్రాక్టు కార్మికుల దీర్ఘ కాల డిమాండ్స్ ను గత ప్రభుత్వం పట్టించు కోలేదన్నారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను పెర్మనెంట్ చేస్తానని హామీ ఇచ్చిన వైస్ .యస్ జగన్ మోహన్ రెడ్డి మాట నిలుపు కోకుండా ముఖ్యమంత్రి పీఠం నుండి దిగిపోయారన్నారు. తెలుగుదేశం రాష్ట్ర ప్రధానకార్యదర్శి గా నారా లోకేష్ యువ గళం లో తమ పార్టీ అధికారంలోకి వస్తే విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల డిమాండ్స్ ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఆయన తన మాట నిలబెట్టుకుంటారని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ సమావేశములో స్ట్రగుల్ కమిటీ నేతలు కుల ముజుబూర్,సూరిబాబు మోహన రావు, గంగయ్యశివశంకర్ పుల్లారెడ్డిలు మాట్లాడారు.

# హ్యాట్రిక్ కోసం ఒకరు..ఉనికి కోసం మరొకరు..

## రైల్వే ఎన్నికల ప్రచారానికి నేడు తెర

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 1,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఈనెల 4,5,6వ తేదీల్లో జరుగబోయే రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల ప్రచారానికి నేడు తెరపడనుంది. రైల్వే కార్మిక సంఘాలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని తమతమ విజయం కోసం విరోచితంగా పోరాడుతున్నాయి. ఎన్నికలకు ఇక రెండు రోజుల గడువు మాత్రమే ఉండటంతో రైల్ భవన్/రైల్ నిలయంలపై విరోచిత పోరాటాల ఫలితంగా అరుణ పతాకాన్ని ఎగురవేయాలని ఒకరు,త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని మరొకరు శ్రమతోడ్చి పనిచేస్తున్నాయి. 1924నుంచి రైల్వే కార్మికహక్కులకై, శతాబ్దకాలంగా కార్మికోద్యమ చరిత్రలో యాజమాన్యం ఎంతటి అడ్డంకులు,అవాంతరాలను సృష్టించిన వాటిని ఏమాత్రం లెక్కచేయకుండ సమర్థవంతంగా ఎదురొడ్డి ప్రాణ త్యాగాలు సైతం చేసిన ఎఐఆర్ఎఫ్, యాజమాన్యం తో సంప్రదింపులు చర్చలు జరిపి రైల్వే కార్మికులకు న్యాయం చేకూర్చిన కార్మిక సంఘాలు ఈ ఎన్నికలను సవాలుగా తీసుకుని గెలుపు కోసం పోరాడుతున్నాయి. రైల్వే కార్మిక సంఘాల గుర్తింపును రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించి పోల్ అయిన మొత్తం ఓట్లలో 30శాతం లేదా అంతకంటే ఎక్కువగా ఓట్లు సాధించిన కార్మిక సంఘాలను గుర్తించాలని నిర్ణయించడంతో, 2007నవంబరు 26,27,28వ తేదీల్లో జరిగిన తొలి రహస్య బ్యాలెట్ ఎన్నికలలో నాడు ఎఐఆర్ఎఫ్ దేశస్థాయిలో 13రైల్వే జోన్‌లలో విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. రెండు జోన్‌లలో ఎన్ఎఫ్ఐఆర్,మరొక జోన్‌లో బిఆర్ఎంఎస్‌లు విజయం సాధించి గుర్తింపు పొందాయి. 2013ఏప్రిల్ 25,26,27వ తేదీల్లో జరిగిన రెండో దఫా ఎన్నికలలో ఎఐఆర్ఎఫ్-11 జోన్‌లలోను,ఎన్ఎఫ్ఐఆర్ కాస్త పుంజుకుని 06జోన్‌లలో గెలుపొందాయి. ప్రస్తుతం జరుగుతున్న మూడో రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో రెండు కార్మిక సమాఖ్యలు కూడా తమ విజయం కోసం ఉనికిని కాపాడుకోవడం కోసం రేయింబవళ్లు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నాయి. రైల్వే కార్మికోద్యమ చరిత్రలో రాయలసీమకే తలమానికమైన దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ఆది నుంచి చారిత్రాత్మకమైన కీలకపాత్ర పోషిస్తోంది. ఎన్ఎఫ్ఐఆర్ జాతీయ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య,సహాయ కార్యదర్శి భరణి భానుప్రసాద్,ఎఐఆర్ఎఫ్ జాతీయ కోశాధికారి శంకర్‌రావులు సైతం ఇప్పటికే డివిజన్‌లో పర్యటించి ప్రచారం నిర్వహించారు. డివిజనల్ రైల్వే కార్మిక సంఘాలు,ముఖ్యంగా రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి యస్ విజయకుమార్,ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శి ప్రభాకర్‌లు ఈ ఎన్నికలను సవాల్‌గా తీసుకొని ఆయా సంఘాల కార్మికులను, నారీ లోకం మహిళా సిబ్బంది సైతం రాయలసీమ జిల్లాలలో,డివిజన్ వ్యాపితంగా పర్యటించి ముమ్మరంగా ప్రచారం నిర్వహించాయి. రైల్వే జోన్‌లో పోటీ ఢీ అంటే ఢీ అన్న రీతిలో హోరాహోరీగా సాగుతుంది. వీరితో పాటుగా మరో మూడు కార్మిక సంఘాలు సైతం ఎన్నికల బరిలో ఉన్నప్పటికీ పోటీ ప్రధానంగా మజ్దూర్ యూనియన్,ఎంప్లాయిస్ సంఘ్‌ల మధ్యనే ఉంది. గుంతకల్లు రైల్వే డివిజన్‌లో విజ్ఞులైన ఓటరు మహాశయులు తమ ఓటును ఎవరికి వేయాలో అనేవిషయంలో ఇప్పటికే తుది నిర్ణయానికి వచ్చేసినట్టు పరిస్థితులను బట్టి అర్థమవుతోంది. ఇకఎన్నికలు జరగడమే తరువాయి ఏమైనా ఫలితాలు పూర్తి ఏకపక్షంగా ఉండే అవకాశం ఉంది.

# జెసి వ్యాఖ్యలపై స్పందించిన వెంకటరామిరెడ్డి



**అనంతపురం, డిసెంబరు 1 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి నేత, తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పై వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇటీవల జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన ఆరోపణపై అనంత ఘాటుగా స్పందించారు:మీ తాటాకు చప్పుళ్లకు, ఉడత ఊపులకు భయపడం. ప్రాణం అందరికీ ఒక్కటే. ప్రజాస్వామ్య బద్ధంగా పోరాట చేయడానికి వెనుకాడం అంటూ తాడిపత్రి మునిసిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డికి వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి వార్నింగ్ ఇచ్చారు. ఆదివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇటీవల జేసీ ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలు, అవినీతి ఆరోపణలపై మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఈ రోజు రాష్ట్రంలో ఉన్న పరిస్థితి గురించి మొన్న ప్రెస్‌మీట్‌లో మాట్లాడా. ఎక్కడ చూసినా అవినీతి జరుగుతోందని, సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేదని అన్నాను. ఒకరిని ఉద్దేశించి కాకుండా ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇసుక, మట్టి, మద్యం, బూడిద వ్యాపారంలో ఉన్నారని చెప్పా. ఈ విషయాలన్నీ పత్రికలు ఘోషించినవే..! ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చినవే. ముఖ్యమంత్రిగా చంద్రబాబు కూడా వాళ్ల పార్టీ మీటింగ్స్‌లో చెప్పారు. చంద్రబాబు చెప్పినా పరిస్థితి మారలేదనే మేం మాట్లాడాం. మీలా గతంలో బెదిరించినోళ్లు జిల్లాలో ఉన్నా మాఫియాను మాత్రం తయారు చేయలేదు. ఇలాంటి మాఫియా జిల్లాకే హానికరం. ఆయనకు కూడా హానికరమే. ఇది మంచిది కాదు. పత్రికల్లో రాస్తే వాళ్లను బెదిరిస్తారు. వాళ్ల పార్టీ వాళ్ల మీదకే వెళ్తారు. అధికారులను బెదిరిస్తారు. ఐఏఎస్, ఐపీఎస్‌లను బెదిరిస్తారు. అందరూ నోరు మూసుకుంటున్నట్లు మమ్మల్ని మూసుకోమంటే కుదరదు. మీ తాటాకు చప్పుళ్లకు, ఉడత ఊపులకు ఎవరూ భయపడం అని తెలిపారు.


కాళంగి నదిని పరిశీలిస్తున్న ఎస్ఇ మదనగోపాల్

# నిండిన ప్రాజెక్టులు

**శ్రీకాళహస్తి,డిసెంబరు 1 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు నిండి గేట్లు తెరచుకున్నాయి. మూడురోజులుగా కురుస్తున్న చిన్నపాటి వర్షాలకే అంతంత మాత్రంగా ఉన్న రోడ్లు ధ్వంసమయ్యాయి. తిరుపతి,శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లోని ప్రాజెక్టులు నిండటంతో ఇంకా ఇన్‌ఫ్లో ఉండటంతో ఇరిగేషన్ ఎస్ఇ మదనగోపాల్, తిరుపతి ఎస్‌పి సుబ్బరాయుడు,స్థానికపోలీసులు ఆయా పరిధిల్లో అప్రమత్తమయ్యారు. సాదారణంగా ఈశార్య రుతుపవనాల ద్వారా నవంబర్ మాసం సగటు సాధారణ వర్షపాతం 332 మి.మీలు నమోదు కావాలి. కానీ కేవలం 224 మి.మీలు మాత్రమే నమోదైంది. డిసెంబర్ సాధారణ సగటు వర్షపాతం 174 మి,మీలు నమోదు కావాల్సి ఉండగా డిసెంబర్ 1 ఉదయం రెవెన్యూ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు 88 మి.మీలు నమోదైంది. ఇక అక్టోబర్ మాసం సాధారణ సగటు వర్షపాతం 229 మి.మీలు కాగా 320 మి.మీలు నమోదైంది. అక్టోబర్ మాసం వర్షాలతో బాగా నెమ్ము ఎక్కిన భూమిపై నవంబర్ వర్షాలతోపాటు ఫెంగల్ తుఫానుతో ప్రాజెక్టులు పొంగి పొర్లాయి.

**ప్రాజెక్టులలో నీటి పరిస్థితి:** తిరుపతి జిల్లాలో ఫెంగల్ తుఫాన్‌తో సాగునీటి ప్రాజెక్టుల పొంగిపొర్లాయని ఎస్ఇ నందగోపాల్ వివరించారు. శ్రీకాళహస్తి పట్టణం గుండా పారే స్వర్ణముఖి నది నుంచి 11275.55 క్యూసెక్కుల నీరు సముద్రం పాలౌతుంది.కాగా ఆరణియార్‌కు సంబంధించిన నాలుగు గేట్లు తెరచినారు.ఎఫ్ఆర్ లెవల్ 281 అడుగులు కాగా ఆదివారం ఉదయం 276.8 అడుగుల నీరు చేరింది.ఇన్‌ఫ్లో 4050 క్యూసెక్కులుండగా గేట్లు తెరచి నీటిని వదలిపెట్టారు.అలాగే మల్లిమడుగు రిజర్వాయర్ 366 అడుగులు కాగా రిజర్వాయర్ నిండటంతో 4250క్యూసెక్కుల నీటిని స్వర్ణముఖికి వదలి పెట్టినట్లు ఎస్ఇ నందగోపాల్ వివరించారు.

# ఆధిపత్యం కోసమే హత్య

## హిజ్రా హాసిని హత్య కేసు ఛేదించిన పోలీసులు


వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ కృష్ణకాంత్

**నెల్లూరు క్రైమ్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** జిల్లాలో సంచలనం రేపిన హిజ్రా నాయకురాలు హాసిని హత్య కేసును పోలీసులు ఛేదించారు. హిజ్రాలలో ఉన్న రెండు గ్రూపుల మధ్య ఆధిపత్యమే ఈ హత్యకు దారి తీసినట్లు, అందుకు కొందరు పాత నేరస్తులు సహకరించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు కు సంబంధించిన వివరాలను ఆదివారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు.. చిన్న చెరుకూరు గ్రామానికి చెందిన మాణికల హాసిని (33) హిజ్రాల సంఘానికి నాయకురాలిగా వ్యవహరిస్తున్నారు. కేవలం నెల్లూరు నగరం మాత్రమే కాకుండా రాయలసీమలోని అన్ని జిల్లాలు, కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి, రాయచూరు, ధార్వాడ్ తదితర ప్రాంతాల్లోని హిజ్రాలందరికి హాసిని నాయకిగా వ్యవహరిస్తున్నారు. అంతకుముందు ఇదే తరహాలో హిజ్రాల అందరికీ నాయకురాలిగా వ్యవహరిస్తున్న రాయపనేని అలేఖ్య కు, హాసినికి మధ్య విభేదాలు నెలకొన్నాయి. తనకంటే చిన్నది అయిన హాసిని ఎదగడం సహించలేకపోయిన అలేఖ్య సమయం కోసం ఎదురు చూస్తూ ఉన్నది. ఇదే సమయంలో మరో రెండు హిజ్రా గ్రూపులకు నేతృత్వం వహిస్తున్న సులోచన, షీలాలకు హాసినితో విభేదాలు ఉన్నాయి. ఈ క్రమంలో అలేఖ్యతో జత కూడిన సులోచన, షీలాలు హాసిని అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయంలో తమకు సహకరించాలని సుందరయ్య కాలనీకి చెందిన చింతల భూపతిని కోరగా అతను తన స్నేహితులతో కలిసి హాసినిని చంపేందుకు నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో నవంబర్ 26వ తేదీ విడవలూరు మండలం పార్లపల్లి లోని మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో పూజా కార్యక్రమాలు ముగించుకుని కారులో వస్తున్న హాసినిని కొడవలూరు మండలం టపాతోపు రైల్వే అండర్ పాస్ వద్ద తమ వాహ నాలతో అడ్డగించి 15 మంది ముద్దాయిలు అతి దారుణంగా హాసినిని చంపి వేశారు. ఈ సంఘటనపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి నిందితుల్లో 12 మందిని అరెస్టు చేశారు. అరెస్టు కాబడిన ముద్దాయిలు: ఇల్లపు వంశీకృష్ణ (నాలుగో మైలు), మొలతాటి రాము (మార్టూరు మండలం, బాపట్ల జిల్లా), తాండ్ర కార్తీక్ (అల్లీపురం), అంబూరు (4వ మైలు), షేక్ మస్తాన్ వలి (4వ మైలు), కొత్త పార్టీ వెంకటాద్రి (నాల్గవ మైలు), కొత్తపల్లి రాజేష్(కిసాన్ నగర్), గురునాథం నరసింహ (4వ మైలు), నెల్లూరు వంశీ (జేజే పేట, ఇందుకూరుపేట మండలం), ఊటుకూరి శివ (బోడిగాడి తోట), రాయపనేని అలేఖ్య ( జనార్దన్ రెడ్డి కాలనీ), చింతల భూపతి (సుందరయ్య కాలనీ). మరో ముగ్గురు నిందితులు అరెస్టు కావాల్సి ఉందని, వారికోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు.

నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు, కొడవలూరు, వెంకటాచలం, నెల్లూరు రూరల్ సీఐలు సురేంద్రబాబు, సుబ్బారావు, వేణు లతోపాటు వారి సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి సిహెచ్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయాభివృద్ధి పనులపై విస్తృత సమీక్ష


హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె శ్రీనివాసరెడ్డికి, నిత్యాన్నదాన ప్రసాదంకు విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, డిసెంబరు 1, ప్రభాతవార్త :** రాబోయే 100 సంవత్సరాలకు భక్తులకు కావాల్సిన సౌకర్యాల కల్పన దిశగా మాస్టర్‌ప్లాన్‌ను అమలు చేస్తామని రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఆదివారం మహామండపంలో జరిగిన మాస్టర్‌ప్లాన్ అభివృద్ధి పనులపై జరిగిన విస్తృత సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ పనులు గతంలో కొంతమేర అమలు చేసి మధ్యలో ఆపినందున తిరిగి కొనసాగిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి అమలుచేస్తున్న ప్రసాదం స్కీం ద్వారా నిధులు పొందేందుకు వీలుగా కాటేజీలు, వెయిటింగ్ రూంలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేంద్రం అమలు చేస్తున్న టెంపుల్ టూరిజం ద్వారా నిధులు విడుదల చేయడం జరుగుతుందని, వీలైనన్ని ఎక్కువ నిధులు అందుకునేలా విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ఈ సమీక్షలు పలు సూచనలు చేశారని, వాటిని మాస్టర్‌ప్లాన్‌లో పొందుపరుస్తామన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మాస్టర్‌ప్లాన్‌ను వివరంగా తెలిపారు.

**ఆలయాభివృద్ధికి కృషిచేస్తామన్న ఎంపి:** దుర్గమ్మ ఆలయాభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) వెల్లడించారు. ఈ సమీక్షలో దేవదాయశాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, ఇఒ కెఎస్ రామారావు, ఆలయ ఇంజనీరింగ్ అధికారులు, దేవదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలోజరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి రు.1లక్షను విజయవాడకుచెందిన జి రామిరెడ్డి ఫ్రూట్స్ అధినేత జి రామిరెడ్డి సతీసమేతంగా అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనానంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.

# చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై కేసు పెట్టలేదు: బాలిక తండ్రి రమణ వివరణ

**తిరుపతిరూరల్, డిసెంబరు 1 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై కేసు పెట్టాలని నేను పోలీసులకు చెప్పలేదు. నా కూతురుపై దాడి జరిగితే మేమే స్వయంగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని పిలవడం జరిగిందని బాలిక తండ్రి రమణ మీడియాకు తెలియజేసారు. యర్రావారిపాళ్యం మండలం, యలమందలో ఓ బాలికపై దాడి జరిగిన విషయం తెల్సిందే. వాస్తవాలు తెలియకుండా అన్ని పత్రికలలో కథనాలు వచ్చాయి. దీనిపై యర్రావారిపాళ్యం పోలీసుస్టేషన్‌లో చెవిరెడ్డిపై కేసు నమోదైన విషయం తెల్సిందే. దీనిపై స్పష్టత ఇవ్వటానికి బాలిక తండ్రి రమణ మీడియా ముందుకు వచ్చారు. ఆదివారం పద్మావతిపురంలో టిటిడి మాజీ ఛైర్మెన్ భూమన కరుణాకర్‌రెడ్డి నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రమణ మాట్లాడుతూ నా కూతురుపై దాడి జరిగితే మేము స్వయంగా పిలవడం జరిగిందని, చెవిరెడ్డిపై కేసు పెట్టమని ఎవరికి చెప్పలేదన్నారు. తాను చదువుకోలేదని, పోలీసులు సంతకం పెట్టమంటే పెట్టానే తప్ప, చెవిరెడ్డిపై కేసు పెట్టలేదన్నారు. నా బిడ్డకు అన్యాయం జరిగితే సహాయం చేయడానికి వచ్చిన మంచి మనిషిపై కేసు ఎలా పెడతామని వాపోయారు.

# శివయ్యను దర్శించుకున్న 30వేల మంది భక్తులు

**శ్రీకాళహస్తి, డిసెంబరు 1 ప్రభాతవార్త:** ఆదివారం సుమారు 30 వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం. ఓ వైపు వర్షం కురుస్తున్నా భక్తులు పట్టించుకోకుండా హాజరయ్యారు. రాహుకేతుదోష నివారణ పూజలు ఐదువేలు జరగగా అభిషేకాలు ఏనిమిది పదులు వరకు జరిగాయి. అయితే ఉదయం నుంచి ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి, డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఎఇఓ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనంలు ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఇఓ బాపిరెడ్డి స్వతహాగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో తమిళనాడు, కర్నాటకలకు చెందిన భక్తుల సంఖ్య అదికంగా ఉంటుంది. అలాగే వివిపిలతాకిడి కూడా అధికంగానే ఉంటుంది.


**6వేల రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఆదివారం రూ.200 దర్శనం టిక్కెట్లుతో 2070 మంది, రూ.50ల దర్శనం టిక్కెట్టులో 1620 మంది రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి రూ.500లు టిక్కెట్లు 3179 మంది, రూ.750టిక్కెట్లతో 1494, రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన 435 మంది భక్తులు రూ.2500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 379 మంది, రూ.5వేల టిక్కెట్లు 105 కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్నారు. కాగా అభిషేకాలు 123 శనీశ్వరాభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 37 శనీశ్వరాభిషేకాలు 24,నిత్యకళ్యాణ సేవల్లో 7 జరిగినట్లు సమాచారం అందించారు.

# మేకలకాపరిని హత్యచేసిన వ్యక్తి అరెస్ట్

## కావలి డిఎస్పీ శ్రీధర్


**కావలి (నెల్లూరు), డిసెంబరు 1 ప్రభాతవార్త:** కొండాపురం మండలం గానుగపెంటలో మేకలకాపరి బంకా తిరుపాలును హత్యచేసిన వ్యక్తిని అరెస్ట్‌చేసి అతనివద్ద ఉన్న కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు కావలి డిఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. కావలి డిఎస్పీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. డబ్బు ఆశతో మేకలకాపరి బంకా తిరుపాలును కావడిమల్లి అలియాస్ గురునాథం మాల్యాద్రి కత్తితో హత్యచేశాడన్నారు. పొలంలో పశువులకాపరివద్ద ఉన్న 23 మేకలను అపహరించాడన్నారు. గత నెల 27వ తేది మద్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో బంకా తిరుపాలును హత్యచేసి అతను మేపుకుంటున్న 23 మేకలను అపహరించాడన్నారు. ఈ మేకల విలువ 2లక్షల 30వేలు ఉంటుందన్నారు. ఈ మేకలను తోలుకుని అగ్రహారం రోడ్డులో పోతుండగా నలుగురు వ్యక్తులు మాట్లాడుకోవడం చూసి వారివద్దకు పోయి డబ్బులుకు ఇబ్బందిగా ఉందిఅని చెప్పి తక్కువ ధరకు మేకలను అమ్ముతానని చెప్పాడన్నారు. వారిలో ఇద్దరువ్యక్తులు గోపి, నవీన్‌లకు చెరొక మేకను అమ్మి 4500లు తీసుకున్నాడన్నారు. మరో వ్యక్తి గోవర్ధన్‌కు అనుమానం వచ్చి తనఫోన్‌లో వీడియో తీశారన్నారు. అది గమనించిన కావడి మల్లి అలియాస్ గురునాథం మాల్యాద్రి భయపడి మేకలను అక్కడే వదిలేసి తప్పించుకుని పారిపోయాడన్నారు. కత్తితో పొడిచిన తిరుపాలు చనిపోయాడని తెలిసి పోలీసులు ముద్దాయికోస వెతుకులాట ప్రారంభించారన్నారు. ఈ విషయం తెలుసు కుని సత్యావోలు విఆర్ లో వద్ద కావడిమల్లి లొంగిపోయారన్నారు. ఈ కేసులో కలిగిరి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వి.వెంకటనారాయణ, కొండాపురం ఎస్ఐ ఎం.వెంకటరావు, వింజమూరు ఎస్ఐ కె.ప్రతాప్, హెడ్‌కానిస్టేబుల్ బి.రమేష్ కుమార్, కానిస్టేబుళ్లు ఆర్ మహేష్, పి.సుబ్రహ్మణ్యం, యు.రాజశేఖర్, యన్.సురేష్, వింజమూరు కానిస్టేబుల్ యస్‌కె.సుల్తాన్‌బాష, కొండాపురం కానిస్టేబల్ యం.ప్రతాప్, ఏఆర్‌పిసి కె.శ్రీకాంత్‌లు ఈ కేసులో కృషిచేశారన్నారు. ఈ సమావేశంలో కలిగిరి సి.ఐ వెంకటరమణ, కొండాపురం ఎస్ఐ వెంకటరావులు పాల్గొన్నారు.



# కల్పవృక్ష వాహనంపై కోర్కెలు తీర్చే అలివేలు మంగ

**తిరుచానూరు, డిసెంబరు 1, ప్రభాత వార్త:**కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లి అలివేలుమంగమ్మ కల్పవృక్ష వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన ఆదివారం ఉదయం కల్పవృక్ష వాహనంపై రాజగోపాలస్వామివారి అలంకారంలో చంద్రకోలు, దండం ధరించి పద్మావతి అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. ఇందులో భాగంగా అమ్మవారిని సుప్రభాతంతో మేలుకొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన నిరహించారు. అనంతరం ఉత్సవర్లను వాహనం మండపంకు వేంచేపు చేసి సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం తిరువీధులో తులకరి చినుకుల నడుమ కల్పవృక్ష వాహనంలో అలివేలుమంగమ్మ భక్తులను అనుగ్రహించారు.పెద్ద సంఖ్యలో భక్తులు కర్పూర నీరాజనాలతో అమ్మవారి అనుగ్రహానికి పాత్రులైనారు. పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో జె శ్యామల రావు, జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈఓ దేవరాజులు, ఆలయ అర్చకులు బాబు స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుభాష్, చలపతి, ఏవియస్ఓ సతీష్ పాల్గొన్నారు.



# ఏడుగంగమ్మల జాతరకు దక్షిణకైలాసం ముస్తాబు

## పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, డిసెంబరు 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం డిసెంబర్ మాసంలో జాతర నిర్వహణకు ముస్తాబౌతుంది.ఈ నేపథ్యంలో దేవస్థానం ఇఓ టి.బాపిరెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఏడుగంగమ్మల జాతర పోస్టర్లను ఆవిష్కరించారు. జాతరలు మన సంప్రదాయాలకు దిక్సూచిలని ఎంఎల్ఏ అన్నారు. ప్రతి ఏడాది నిర్వహించే ఏడుగంగమ్మల జాతర ప్రభుత్వ కార్యక్రమం అని వివరించారు. ఈ ఏడాది జాతరలో దేవస్థానం ప్రధాన పాత్ర వహించాలని సూచించారు. సాధారణంగా ఏ ప్రాంతంలో అయినా రాష్ట్రంలో అయినా ఒక చోట గంగమ్మను ప్రతిష్ఠించి పూజలు జరపటం ఆనవాయితి కానీ శ్రీకాళహస్తిలో ఏడు చోట్ల ఏడు గంగమ్మలను ప్రతిష్టించి పూజలు నిర్వహించటం ఆనవాయితి అన్నారు. ఈ ఏడాది గతం కన్నా భిన్నంగా జాతరను నిర్వహించుటకుఏర్పాట్లు చేయాలని దేవస్థానం అధికారులకు ఎంఎల్ఏ సూచించారు.

**8న చాటింపు,11,12న జాతర:** ఓ వైపు చలి,మంచు దడపుట్టిస్తుంటే మరో వైపు జారత కమిటిలు ఏర్పాట్లులో తలమునకలై ఉన్నారు.ఈ నెల 8 రాత్రి చాటింపు కార్యక్రమాలకు సిద్ధం చేస్తు న్నారు. డిసెంబర్ 11,12 తేదుల్లో జాతర నిర్వహించుటకు సిద్ధం చేస్తున్నారు.

# జాతీయ స్థాయిలో మహిళా ఫుట్‌బాల్ క్రీడాకారిణిల ప్రతిభ



**సచివాలయం,డిసెంబరు 1,ప్రభాతవార్త :** 2024 అండర్ 20 జాతీయ మహిళా ఫుట్‌బాల్ జట్టు ట్రయల్ కోసం ఇద్దరు ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రతిభావంతులైన క్రీడాకారిణిలు ఆలిండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ ఎంపికచేసింది. అనంతపురం జిల్లా మందల అనూష,కడప జిల్లాకు చెందిన తమటపు అరుణ ఈ ట్రయల్‌రన్‌కు ఎంపికయ్యారు.గతేడాది కూడా ఆంధ్రప్రదేశ్ నుండి ఇద్దరు జూనియర్ అమ్మాయిలు జాతీయ జట్టు ప్రాబబుల్స్‌గా ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్రంలో టోర్నమెంట్‌లు ఎక్కువగా నిర్వహిస్తూ ప్రోత్సహిస్తుండడంతో ఏపి క్రీడాకారిణిలు జాతీయ స్థాయిలో ప్రతిభ చూపుతున్నారు.ఆటలో తమను ప్రోత్సహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్య దర్శులు కోటగిరి శ్రీధర్, డేనియల్ ప్రదీప్‌లకు ఈ సందర్భంగా మందల అనూష,తమటపు అరుణ కృతజ్ఞతలు తెలిపారు. మందల అనూష,తమటపు అరుణలు మరిన్ని విజయాలు అందుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలని,పేరు ప్రఖ్యాతలు జాతీయస్థాయిలో పెంచాలని ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు కోటగిరి శ్రీధర్,డేనియల్ ప్రదీప్‌లు ఆకాంక్షిస్తూ వారికి అభినందనలు తెలిపారు.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

సోమవారం 02 - డిసెంబర్ - 2024



# రిఫరల్ లో ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం

## - ఎయిడ్స్ రోగులకు అపన్న హస్తమందిస్తున్న రిఫరల్ ట్రస్ట్



**శంఖవరం , డిసెంబర్ 01 ( ప్రభాతవార్త ) :**

శంఖవరం మండలంలోని సీతంపేటలో గల రూరల్ ఇండియా సెల్ఫ్ డవలప్మెంట్ ట్రస్ట్ (రిఫరల్)లో ఛైర్మన్ ఎన్ స్లెస్సర్ బాబు ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆర్ ఐ ఎస్ డి టి ఆధ్వర్యంలోని రిఫరల్ విధ్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది, లింకు వర్కర్లు, సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రిఫరల్ ఛైర్మన్ స్లెస్సర్ బాబు మాట్లాడారు. ఆర్ఐఎస్‌డిటి ఆసుపత్రిలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఎల్ ఎ సి సెంటర్ లింక్, ఎఆర్టీ సెంటర్ ద్వారా 200మంది ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఎఆర్టీ మందులను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఈ రోగుల సంఖ్యను 300 నుండి 500 మంది వరకు పెంచేందుకు కూడా తమ ఆర్ఐఎస్‌డిటి ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఎయిడ్స్ రోగులను ఆదుకోవడంలో రిఫరల్ ట్రస్ట్ ఎప్పుడూ అపన్న హస్తం అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఆర్ ఐ ఎస్ డి టి ఆధ్వర్యంలో నడుస్తున్న ఆర్ ఆర్ ఆసుపత్రి వైద్య పర్యవేక్షణాధికారి డాక్టర్ శ్రీరామ్ రాజీవ్ మాట్లాడుతూ ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అన్నారు. ఎయిడ్స్ వ్యాధి నివారణకు మందులు లేవని, జాగ్రత్తలతోనే నివారణ సాధ్యమని, సురక్షిత సంభోగం ఒక్కటే మార్గమన్నారు. అనంతరం రిఫరల్ విధ్యార్థులు, ఆసుపత్రి సిబ్బందితో ఎయిడ్స్ నివారణ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రిఫరల్ ట్రస్ట్ మేనేజర్ ఆర్ కేశవరావు, పిఆర్వో ఎన్ ప్రసాద్, కో ఆర్డినేటర్ ఆర్ ప్రవీణ్ దాస్, విధ్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన సదస్సు



**ప్రత్తిపాడు , డిసెంబర్ 01 ( ప్రభాతవార్త ) :**

ప్రత్తిపాడు మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండలంలోని రాచపల్లి పిహెచ్సి వద్ద న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ప్యానల్ న్యాయవాది అవసరాల దేవి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పిహెచ్సి వైద్య అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. హెచ్.ఐ.వి ఏ విధంగా సంక్రమిస్తుంది, దాని నివారణ చర్యలు మీద అవగాహన కల్పించారు. ఏపీలో హెచ్.ఐ.వి మొదటి స్థానంలో ఉండడం దురదృష్టకరమని , దీనికి నివారణ ఒక్కటే మార్గమని, హెచ్.ఐ.వి సోకిన పేషెంట్లు పట్ల వివక్ష చూపకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బుగతా శివ, బొంగులూరి మధుబాబు, కోర్టు సిబ్బంది శ్రీలక్ష్మి ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రత్తిపాడు సిహెచ్సి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అలాగే హెచ్ఐవి పేషెంట్లకు సిహెచ్సి సూపరెంటెంట్ డాక్టర్ సౌమ్య మైకెల్ చేతుల మీదుగా న్యూట్రిషన్ ఫుడ్ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా 12వ మహా కుంభాభిషేకం



- భక్తులతో కిటకిటలాడిన శివాలయం
- ఆలయంలో భారీ అన్నదానం
- శివనామ స్మరణతో మారుమోగిన గ్రామం

**శంఖవరం , డిసెంబర్ 01 ( ప్రభాతవార్త ) :**

మండలంలోని కత్తిపూడి గ్రామంలో ఉన్న శ్రీ కాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో12 వ మహా కుంభాభిషేకం మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కుంభాభిషేక మహోత్సవంలో భాగంగా ఆలయంలో ఉదయం నుండి మహాగణపతి పూజ పుణ్యా వచనం రక్షాబంధన పూజ దీక్ష వస్త్రధారణ పంచగవ్య ప్రాశన నవగ్రహ మండపారాధన అఖండ 621 కలశ స్థాపన మహా రుద్ర పారాయణ నీరాజన మంత్ర పుష్పము లు చతుర్వేద స్వస్తి దర్బార్ సేవ వంటివి బ్రహ్మశ్రీ ఆగమ ప్రతిష్ట చార్య గాయత్రి దేవి ఉపాసకులు ఘంటసాల సోమేశ్వర శర్మ ఆలయ పూజారి ర్యాలీ సుబ్రహ్మణ్య కుమార్ ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త మంచాల సత్యనారాయణ చేతుల మీదుగా నిర్వహించారు కుంభాభిషేకం లో భాగంగా పరమపవిత్రమైన సప్తనదీ జలాలతో కూడిన 621 కలశములతో 621 సువాసిని మరియు ముత్తయిదువులు 21 మంది వేద పండితులతో స్వామివారి ఉత్సవ విగ్రహాలు సుందరంగా అలంకరించిన పల్లకిలో ఉంచి కలశాలతో గ్రామ పురవీధుల్లో బాజా భజంత్రీలు బాణాసంచాల కలహాలము నడుమ భక్తుల శివనామస్మరణ మధ్య ఊరేగింపు గావించారు ఊరేగింపు అనంతరం సప్తనదీ జలాలతో స్వామి అమ్మవార్లకు ఆలయ





శిఖరం నుండి గర్భాలయంలోని స్వామివారికి ఏకకాలంలో అభిషేకం గావించారు అనంతరం వివిధ రకాల సుగంధ పుష్పాలతో స్వామి వారిని కన్నుల పండుగగా అలంకరించారు అనంతరం సర్వదర్శనం పూర్ణాహుతి అప్పబ్రదస్నానం నీరాజన మంత్ర పుష్పం రాములు గావించారు మహాకుంభాభిషేకం లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది అనంతరం ఆలయ ఆవరణలో పలువురు దాతల సహాయంతో తో భారీ అన్నదానం గావించారు ఈ సందర్భంగా ఆలయ పూజారి ర్యాలీ సుబ్రహ్మణ్య కుమార్ మాట్లాడుతూ ఆలయంలో ఏ కార్యక్రమం చేపట్టినా భక్తులు ప్రజలు విశేష సహకారం అందిస్తున్నారని మొదట 121 కలశాలతో కుంభాభిషేకం ప్రారంభించామని నేడు 621 కలశాలతో అభిషేకం నిర్వహిస్తున్నామన్నారు అనంతరం బ్రహ్మశ్రీ ఘంటసాల సోమేశ్వర శర్మనీ కమిటీ సభ్యులు దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్నదానం నిర్వహించారు పూజా కార్యక్రమంలో వేద పండితులు చెరుకూరి వీరబాబు సోదరులు ఆగమ పండితులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# శ్రీరామజ్యోతి వార్షికోత్సవం సందర్భంగా యాకాహం భజన కార్యక్రమం

**ప్రత్తిపాడు , డిసెంబర్ 01 ( ప్రభాతవార్త ) :**



మండలంలోని ధర్మవరం గ్రామం, మంగయ్యమ్మ పేట రామాలయం వద్ద శ్రీరామ జ్యోతి వార్షికోత్సవం సందర్భంగా ఏకాహ కార్యక్రమాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి మురళి రాజు ప్రారంభించారు. అనంతరం శ్రీ వేణుగోపాలస్వామి వారిని దర్శించుకున్నారు. ఏలేశ్వరం లో నిర్వహించే శ్రీ గౌరీ శంకర్ల మహోత్సవ కార్యక్రమానికి పాల్గొనాలని మురళి రాజును ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు , బొల్లు నాగేశ్వరరావు వార్డు మెంబర్ కుప్పిన శ్రీను , బొల్లు సత్తాలు , మాగపు శివ ,పంపన శ్రీను , మగాపు నాని , తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం



**రాజమహేంద్రవరం , డిసెంబర్ 01 ( ప్రభాతవార్త ) :**

లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లొ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భం గా జనకల్యాణ్ సంస్థ లో గల ఎయిడ్స్ భాదిత పిల్లలకు క్లబ్ అధ్యక్షుడు మద్దుల వి ఎస్ శ్రీరామ గుప్త సారథ్యం లో పళ్ళు,బిస్కెట్స్ పంచి పెట్టారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన లయన్స్ పూర్వపు గవర్నర్ లయన్ గ్రంథి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ విధి వంచి తులయిన ఎయిడ్స్ రోగులకు మానవతా సాయంతో పాటు మానసిక ధైర్యం కలిగించడానికి మేము మీ దగ్గరికి వచ్చామని తెలిపారు. వారికి అవసరమైన అన్నిరకాల సాయం చేయడానికి ఎల్లప్పుడు మా క్లబ్ ముందుం టుంది అన్నారు. ఈ కార్యక్రమం లో క్లబ్ కార్యదర్శి లయన్ వెన్నా కుమారస్వామి, అడ్మిన్ లయన్ గ్రంథి లక్ష్మి వసంత కుమారి,మద్దుల గౌరి తదితరులు పాల్గొన్నారు.

# మరిడమ్మ వారి ఆలయంలో అన్నదానం

**పెద్దాపురం,డిసెంబర్ 01 ( ప్రభాతవార్త ) :**



పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం అనగా శ్రీ అమ్మవారి దర్శనమునకు సుదూర ప్రాంతాలనుండి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కార్య నిర్వహణ అధికారి దేవదాయ శాఖ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో భక్తులకు అన్న దాన వితరణ నిర్వహించారు. అన్న వెతర ణకు గాను ధాతలు కాకినాడ వాస్తవ్యులు నల్లా. శివరామ కృష్ణ ప్రసాద్,సుదీప్తి దంపతులు, నాగం శ్రీనివాస రావు వెంకట సత్యవతి దంపతులు, కాకినాడ, దీవి శెట్టి శ్రీ బాలాజీ పెద్దాపురం దాతలు సహకారం అందించినట్లు తెలిపారు కార్యక్రమంలో ఆలయ పౌండరు ట్రస్ట్ చింతపల్లి బ్రహ్మజీ పురోహితులు ఆసాధులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో అత్యధిక వర్షపాతం నమోదు : పెద్దాపురం ఆర్డీవో శ్రీ రమణి



**పెద్దాపురం , డిసెంబర్ 01 ( ప్రభాతవార్త ) :**

పెంగస్ తుఫాన్ కారణంగా డివిజన్లో ఒక మాస్టర్ వర్షాలు కురిసినట్టు ఆర్డీవో శ్రీ రమణి తెలిపారు. జగ్గంపేటలో అత్యధికంగా 13.9 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైనట్టు తెలిపారు డివిజన్ పరిధిలో నమోదైన వర్షపాతాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి రౌతులపూడి 9.8మిమి, కిర్లంపూడి 9మిమి, తుని 7 మీ మీ లు పెద్దాపురం 6.8 మిమీలు, తొండంగి 6.6, గండేపల్లి 6.4, ప్రతిపాడు 6.2 శంఖవరం 5 మీ మీ, కోటనందూరు 4 మీ మీ, ఏలేశ్వరం 3 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. పెంగస్ పుదుచ్చేరి సమీపంలో తీరం దాటినందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఘనంగ లక్ష బిల్వపత్ర పూజ



**గోపాలపురం , డిసెంబర్ 01 ( ప్రభాతవార్త ) :**

మండలంలోని చెరుకుమిల్లి గ్రామంలో వెంచేసియున్న ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో ఆదివారం లక్ష బిల్వపత్ర పూజ కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం పుణ్యదినాలను పురస్కరించుకుని స్వామివారి ఆలయంలో నిత్యం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు చేశారు. అనంతరం మారేడు దళాలతో స్వామివారికి అభిషేకం పూజ చేపట్టారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు మధ్య స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# రైతులు అప్రమత్తంగా ఉండాలి

**కె గంగవరం , డిసెంబర్ 01 ( ప్రభాతవార్త )**

మూడు రోజులు పాటు వర్షాలు కురుస్తున్న కారణంగా.రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బి.రవి రైతులకు సూచనలు చేశారు.వాతావరణ శాఖ సూచన మేరకు డిసెంబర్ 3వ తారీఖున అధిక వర్షపాతం వచ్చే అవకాశం ఉండడం వలన రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కల్లాలలో వడ్లు ఉంటే తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రైతులకు అవసరం అయితే సొసైటీ వద్ద తార్పలిన్ లు అందుబాటులో ఉన్నాయన్నారు.తార్పలిన్ ఉచితంగా ఇస్తారని వాటిని తీసుకుని ఉపయోగించుకుని ఎటువంటి డ్యామేజ్ లేకుండా తిరిగి అప్పగించాలన్నారు.అలాగే వీలు చేసుకుని ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా మిల్లులకు సరఫరా చేయాలన్నారు.తేమశాతంలో ఏవైనా ఇబ్బందులుంటే సిబ్బంది పరిష్కరించి ధాన్యం దిగుమతి చేయిస్తారని తెలియజేశారు.

# ఎయిడ్స్ హెచ్ఐవిలపై అవగాహన కలిగి ఉండాలి

**పెద్దాపురం , డిసెంబర్ 01 ( ప్రభాతవార్త ) :**



ప్రపంచాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్న ఎయిడ్స్ హెచ్ ఐవి వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని వక్తలు సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవ సందర్భంగా పట్నంలో వైజ్ టి ఐ సంస్థ, మండల న్యాయ సేవాధికార సంస్థ, ఏరియా ఆసుపత్రి ఐసీటీసీ విభాగం ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు నుండి మున్సిపల్ సెంటర్ వరకు సాగిన ర్యాలీలో పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నవోదయ పాఠశాల ఎన్ సి సి క్యాడెడ్లు పాల్గొన్నారు ర్యాలీలో ఎయిడ్స్ పై అవగాహన ప్రచారం నిర్వహిస్తూ ర్యాలీ సాగింది మున్సిపల్ సెంటర్లో అంబేద్కర్ సర్కిల్ వద్ద మన భారం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అవగాహన ద్వారా మాత్రమే హెచ్ఐవి ఎయిడ్స్వంటీ రుగ్మతలకు దూరంగా ఉండగలరని పేర్కొన్నారు వ్యాధి బారిన పడిన వారు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ద్వారా అందించే మందులను క్రమం తప్పకుండా వాడడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు అన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ రైతు సమాజ నిర్మాణంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని దీనిపై విస్తృతంగా చర్చ జరగాలని ఎస్సై మౌనిక సూచించారు కార్యక్రమంలో వైస్ కార్యదర్శి మల్లేశ్వరి ఐ సి టి సి కౌన్సిలర్ శ్రీనివాసరావు అప్పలకొండ నాని బాబు డాక్టర్ విజయకుమార్, జయ శైలజ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# సిరివాడలో ఘనంగా శివలింగ ప్రతిష్టాపన



**పెద్దాపురం , డిసెంబర్ 01 ( ప్రభాతవార్త ) :**

పెద్దాపురం మండలం సిరివాడ గ్రామంలో గల శివాలయంలో ఆదివారం మహా శివలింగ ప్రతిష్టాపనను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. శిరివాడ గ్రామం శివాలయం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్టులంతా కలిసి కార్తీకమాసం ముగింపు సందర్భంగా వివిధ రకాల ద్రవాలు, ముడి వస్తువులతో తయారు చేసిన భారీ శివ లింగాన్ని గ్రామ పుర వీదుల గుండా ఊరేగింపు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్ని పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

# చిన్నారి జాహ్నవి వైద్య సహాయానికి కటకంశెట్టి ఆర్థిక చేయూత

**కాకినాడ రూరల్ , డిసెంబర్ 01 ( ప్రభాతవార్త ) :**



కాకినాడ క్యాపిటల్ హాస్పిటల్ లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాన్ని గురైన చిన్నారి జాహ్నవి కి చికిత్స నిమిత్తం కాకినాడ రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కో కో ఆర్డినేటర్ ప్రభాకర్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తల్లిదండ్రులు నిరుపేదలు అవటంతో తండ్రి ఆటో డ్రైవర్ కావటంతో శక్తికి మించి వైద్యానికి ఇప్పటివరకు సుమారు 4 లక్షల వరకు ఖర్చు చేశారు. ఇప్పటివరకు చిన్నారికి ప్లాస్టిక్ సర్జరీ చేయటం ద్వారా తిరిగి పూర్వ రూపం తీసుకువచ్చేందుకు వైద్యులు ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో కటకంశెట్టి వీర వెంకట సత్యనారాయణ మూర్తి చారిటబుల్ ట్రస్ట్ ద్వార ఆపదలో ఉన్న చిన్నారి వైద్య సహాయానికి అండగా నిలవటం ఆనందంగా ఉందని కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) అన్నారు. దాతలు ముందుకు వచ్చి చిన్నారి చికిత్సకు సహకారం అందించాలని కటకంశెట్టి కోరారు. ఈ కార్యక్రమంలో. యంగ్ మైండ్స్ అధ్యక్షులు వెంకటరమణ (చిన్న మాస్టర్) గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా ప్రకాష్ గౌడ్, కరప మాజీ ఎంపీపీ గులిపల్లి శ్రీనివాస్, వాసంశెట్టి సత్తిబాబు, దాసరి దొరబాబు, పిల్లి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# మధురపూడి నుంచి ముంబై నేరుగా విమానయానం

**- తొలి సర్వీస్ 120 మంది ప్రయాణికులతో రా. 7.15 కు ముంబై కు బయలు దేరింది**
**- డిసెంబర్ 12 నుంచి న్యూ ఢిల్లీ కి నేరుగా విమాన సర్వీస్**
**- ఎయిర్పోర్ట్ డైరెక్టర్ జ్ఞానేశ్వర**



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 01 ( ప్రభాతవార్త ) :**

మొట్ట మొదటి సారిగా రాజమండ్రి విమానాశ్రయం నుండి ముంబై మహనగరానికి ఎయిర్ బస్ ఆపరేషన్స్ మొదలు అయినట్లు రాజమండ్రి విమానాశ్రయం ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ఎస్. జ్ఞానేశ్వర రావు తెలియ చేశారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకి మధురపూడి విమానాశ్రయం నుంచి ముంబై విమాన సర్వీస్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ఎస్. జ్ఞానేశ్వర రావు వివరాలు తెలియ చేస్తూ, 1 డిసెంబర్ 2024 న సాయంత్రం ముంబై నుండి రాజమండ్రి, రాజమండ్రి నుండి ముంబై ఎయిర్ బస్ ఫ్లైట్ బయలుదేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరిగింది అని పేర్కొన్నారు. ఇప్పుడు నేరుగా ముంబై కు వెళ్లాలని అనుకునే ప్రయాణికులకు ఇండిగో విమాన సర్వీస్ లు రాజమండ్రీ - మధురపూడి విమానాశ్రయం నుంచి అందుబాటులోకి రావడం జరిగిందన్నారు. ముంబై నుంచి రాజమండ్రీ, రాజమండ్రీ నుంచి ముంబై కు నేరుగా ఈ ఇండిగో విమాన సర్వీసు లు నేటి నుంచి అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందన్నారు. తొలి సర్వీస్ ఆదివారం సాయంత్రం "6 ఈ 582" ముంబై నుంచి రాజమండ్రికి ముంబై లో సాయంత్రం 4 గంటల 50 నిమిషాలు కు బయలుదేరి రాజమండ్రికి సాయంత్రం 6 గంటల45 నిమిషాలుకు చేరుకుంటుందని తెలిపారు. అనంతరం "6 ఈ 583 " రాజమండ్రి నుంచి ముంబై కు రాజమండ్రి లో రాత్రి 7 గంటల15 నిమిషాలు కు బయలుదేరి ముంబై కు రాత్రి9 గంటల5 నిమిషాలుకు చేరుకోనున్నట్లు తెలిపారు. మొత్తం ఇరు నగరాల మధ్య ప్రయాణ సమయం ఒక గంట 50 నిమిషాల వ్యవధి పడుతుందని ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ఎస్. జ్ఞానేశ్వర రావు పేర్కొన్నారు. ముంబై నుంచి 172 మంది ప్రయాణీకులతో రాజమండ్రికి రావడం జరిగిందన్నారు. అదే విధంగా తొలి సర్వీస్ లో రాజమండ్రి నుంచి ముంబై కు 120 మంది ప్రయాణించడం జరిగిందని తెలిపారు. ముంబై నుంచి రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకున్న ఇండిగో విమానానికి పైపుల ద్వారా నీటిని వెదజల్లి స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో విమానాశ్రయ అధికారులు, ప్రయాణీకులు పాల్గొన్నారు. డిసెంబర్ 12 న న న్యూ ఢిల్లీ నుంచి రాజమండ్రి కి నేరుగా" 6 ఈ 364 " ఇండిగో విమాన సర్వీస్ ఉదయం 7 గంటల30 నిమిషాలు బయలు దేరి రాజమండ్రీ కి ఉదయం 9 గంటల 45 నిమిషాలుకు చేరుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. డిసెంబర్ 12 ఉదయం 10 గంటల30 నిమిషాలు కు రాజమండ్రి నుంచి బయలుదేరి న్యూ ఢిల్లీ కి మ. 1గంటకి చేరుకుంటుందని తెలిపారు. మొత్తం ఇరు నగరాల న్యూ ఢిల్లీ - రాజమండ్రి మధ్య ప్రయాణ సమయం రెండు గంటల 15 నిమిషాల వ్యవధి పడుతుందని ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ఎస్. జ్ఞానేశ్వర రావు పేర్కొన్నారు.

# శివార్చన తోనే మోక్షం లభిస్తుంది : గాయత్రీ దేవి ఉపాసకులు సోమేశ్వర శర్మ

**ఆకట్టుకున్న ప్రతిష్ట ఆచార్య ప్రసంగం..దైవత్వమే అన్నింటికీ మూలం**

**శంఖవరం , డిసెంబర్ 01 ( ప్రభాతవార్త ) :**



నిత్యజీవితంలో శివార్చన ద్వారానే మోక్షం లభిస్తుందని బ్రహ్మ శ్రీ ఆగమ ప్రతిష్ట ఆచార్య గాయత్రి దేవి ఉపవాసకులు ఘంటసాల సోమేశ్వర శర్మ పేర్కొన్నారు. మండలంలోని కత్తిపూడి లో గల కాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో 12వ మహా కుంభాభిషేకము ప్రారంభ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టికి లయ కారకుడు విశ్వేశ్వరుడని నిత్యం శివుని ఆరాధించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని అని పేర్కొన్నారు. గ్రామంలో ఆలయ చైర్మన్ మంచాల సత్య నారాయణ నిర్వహిస్తున్న కుంభా భిషేకంలో గత 11 సంవత్సరాలుగా పాల్గొనడం జరుగుతుందని, ఇంతటి మహత్తర కార్యక్రమం గ్రామంలో చేపట్టడం ద్వారా గ్రామంలోని ప్రజలు సుభిక్షంగా ఉంటారని ఆయన తెలిపారు. మహిళలు పూజా కార్యక్రమంలో ఆత్మను అర్పిస్తూ పూజలు చేపట్టాలని అప్పుడే అనుకున్న కోరికలు తీరుతాయని ఆయన తెలిపారు . కుంభాభిషేకం తలపెట్టినప్పటికీ తుఫాన్ ప్రభావం ఉండడంతో ఎంతవరకు విజయవంతం అవుతుందని ఆందోళన చెందే వారిని అయితే ఆలయ పురోహితులు రాత్రి పూజానంతరం పరమేశ్వరుని కుంభాభిషేకం విజయవంతం అయ్యేవరకు వాతావరణాన్ని సహకరించాలని వేడుకున్నారని, పరిసర ప్రాంతాల్లో కుంభవృష్టిగా వర్షం పడినప్పటికీ ,పరమేశ్వరుడి అనుగ్రహం తోనే కుంభాభిషేకం ప్రారంభం నుండి చివరి వరకు వాతావరణ సహకరించిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు అనంతరం మహిళలచే లలితా సహస్రనామంతో కుంకు మార్చన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆల యపురోహితులు ర్యాలీ సుబ్రహ్మణ్యం కుమార్ శర్మ, ప్రధాన రుత్వికులు చెరుకూరి వీరబాబు ఆలయ సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ఘనంగా యాదవుల కార్తిక వన సమారాధన

**- హాజరైన ఎమ్మెల్యే నెహ్రూ,రమేష్, నవీన్,రాంజీ**



**జగ్గంపేట / గండేపల్లి , డిసెంబర్ 01 ( ప్రభాతవార్త ) :**

జగ్గంపేట నియోజకవర్గంలోని యాదవులు కార్తీక వన సమారాధన ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని జగ్గంపేట,గండేపల్లి, కిర్లంపూడి,గోకవరం మండలాల్లోని యాదవులు కుటుంబ సభ్యులతో సహా వచ్చి ఆహ్లాదకరమైన వాతావరణంలో వన సమారాధన నిర్వహించి వన భోజనాలు చేశారు. ఈ కార్యక్రమానికి టీటీడీ పాలక మండలి సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, వైసీపీ యువ నాయకుడు తోట రాంజీ హాజరయ్యారు. అతిథులందరిని యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కూటమి ప్రభుత్వం నూతనంగా యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ లు నియమించిన పిఠాపురం నియోజకవర్గం కు చెందిన నక్క నారాయణమూర్తిని రాజానగరం నియోజవర్గం కు చెందిన బత్తుల నాగేశ్వర రావుని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ నియోజవర్గంలోని యాదవ కులస్తులందరూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరిం చుకుంటూ వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ వన సమారాధన నిర్వహించుకోవడం దామోదరుడికి పూజలు నిర్వహించడం చాలా ఆనంద దాయకమని టిడిపి ప్రభుత్వం యాదవ కులస్తులను ఎప్పుడూ గౌరవిస్తూ ఉందని దానికి నిదర్శనం యనమల రామకృష్ణుడుకి ఎప్పుడు అధికారం ఉన్నా లేకపోయినా ఆయన కు వివిధ పదవులు ఇచ్చి గౌరవిస్తున్నారంటే యాదవు లను గౌరవించినట్టేనని ఎమ్మెల్యే అన్నారు. జగ్గంపేట నియోజకవర్గం లో యాదవ కులస్తులకు ఒక ఎకరం స్థలంలో సామాజిక భవనం నిర్మిస్తానని విద్యా, వైద్యం,ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్ విఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం,జీను మణిబాబు, యాదవ సంఘంఆహ్వాన కమిటీ అడపా భరత్ బాబు, ఓమ్మి రఘు రామ్, మోరుకుర్తి రాజు, వైభోగుల కొండ బాబు యాదవ్,రేఖ బుల్లి రాజు, సర్వసిద్ధి లక్ష్మణరావు, రాజ నాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజం మన లక్ష్యం

**: ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ శ్రీనివాస రెడ్డి**



**గండేపల్లి , డిసెంబర్ 01 ( ప్రభాతవార్త )**

గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామంలో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ హా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్స వం 2024 ని పురస్కరించుకుని డబ్ల్యూహెచ్.ఓ భాగస్వా ములు కమ్యూనిటీలు' 'హక్కుల మార్గాన్ని అనుసరించండి: నా ఆరోగ్యం, నా హక్కు! ",అనే నినాదంతో ఎయిడ్స్‌ను అంతం చేయడంలో పురోగతికి ఆటంకం కలిగించే అసమానతలను పరిష్కరించడం ద్వారా ఆరోగ్య హక్కు కోసం ప్రపంచ నాయకులు పౌరులకు పిలుపునిస్తోం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు కుంచే రాజా,పోసిన బాబురావు, గ్రామ పెద్దలు, డీన్ క్యాంపస్ లైఫ్ మేనేజ్మెంట్ ప్రో. వి. సత్య నారాయణ, ప్రోగ్రాం కన్వీనర్ డా. బి. హెచ్. వి. వరప్రసాద్, ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్ బి. రాంబాబు, ఐ వి వీరాంజనేయులు, విద్యార్థులు ,జాతీయ సేవా పథకం వాలంటీర్లు పాల్గొన్నారు.




# ఘనంగా పాన్ షాపు కార్తీక వన సమారాధన

**: ముఖ్యఅతిథిగా పాల్గొన్న సివిల్ సప్లై చైర్మన్ తోట సుధీర్**



**కాకినాడ , డిసెంబర్ 01 ( ప్రభాతవార్త ) :**

కాకినాడ పాన్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు మాధవరపు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్తీక వన సమారాధన ఆదివారం ఘనంగా జరిగింది. కాకనాడ అన్నదాన సమాజంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సుధీర్ ను పాన్ షాపు జిల్లా అధ్యక్షులు గోపిశెట్టి బూరయ్య, అరిగెల వెంకటకృష్ణా రావు సాదరంగా ఆహ్వానించి అధ్యక్షుడు శ్రీనివాసరావు చేతుల మీదుగా దుస్తాలువతో ఘనంగా సత్కరించారు. తోట సుధీర్ మాట్లాడుతూ పాన్ షాపు వన సమారాధనకు హాజరు కావడం సంతోషంగా ఉందని, ప్రభుత్వపరంగా యూనియన్ కు కావలసిన పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరిగెల వెంకట కృష్ణారావు మాట్లాడుతూ జోరు వాన సైతం లెక్కచేయకుండా వన సమారాధనకు విచ్చేసిన పాన్ షాపు కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన విజన్, వాసన్ ఐ కేర్ ఉచిత వైద్య శిబిరాలలో బిపి ,షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. హౌసి, క్విజ్, ఆటల పోటీలలో విజేతలకు బహు మతు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పాన్ షాపు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మేళం వెంకటరమణ, సెక్రటరీ నందికోళ్ల సత్తిరాజు, పరిమి వీరభద్ర రావు, వనిమిశెట్టి సుబ్బారావు, సరగడ లక్ష్మణరావు, ఆకేటి వెంకటేశ్వరరావు, పూసర్ల సత్యనారాయణ ,పసుపులేటి వెంకటేశ్వరరావు, ఇంధన సత్తిబాబు, వెలనాటి సూర్యారావు పాన్ షాప్ అసోసియేషన్ సంఘ సభ్యులు, శీతల పానీయాల కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నిర్మూలన సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత



**నిడదవోలు , డిసెంబర్ 01 ( ప్రభాతవార్త ) :**

ఎయిడ్స్ నిర్మూలన సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు . అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆదివారం నిడదవోలు రూరల్ మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో లైన్స్ వృద్ధాశ్రమం నందు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అవగాహన సదస్సులో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల కోసం నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయంగా వారికి ఆహారం, పళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను సమాజం చిన్నచూపు చూడకుండా వారిలో మనోధైర్యాన్ని పెంపొందించాలని సూచించారు. తద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే వారవుతామరన్నారు. హెచ్ఐవి సోకినంత మాత్రాన ఎయిడ్స్ వ్యాధి రాదు అని హెచ్ఐవి సోకినా కూడా తగిన జాగ్రత్తలు మందులతో చాలా సంవత్సరాలు ఎయిడ్స్ బారిన పడకుండా కాపాడుకోవచ్చన్నారు. హెచ్ఐవి సోకగానే ఇక జీవితం సమాప్తం అయిపోయిందని చాలామంది జీవితంపై ఆశలు వదులుకొని, మానసిక క్షోభతో తమ ఆరోగ్య పరిస్థితిని ఇంకా పాడు చేసుకుంటున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మవిశ్వాసంతో సరైన మందులు వాడితే పూర్తిస్థాయిలో తగ్గే అవకాశం కూడా ఉందని తెలిపారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు ఎవరూ కూడా అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఎయిడ్స్ ప్రాణాంతక వ్యాధి కాదని చెప్పారు. వ్యాధి నివారణపై ప్రజల్లో ఇంకా అవగాహన పెరగాలన్నారు. ఎయిడ్స్ పై బాధితులకు అవగాహన కల్పించడంలో చురుకుగా పాల్గొన్న సభ్యులను మంత్రి అభినందించారు.

# సూర్య గ్లోబల్ హాస్పిటల్‌లో ఉత్తమ వైద్య సేవలు

**: మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ వీర్రాజుకు అత్యుత్తమ పురస్కారం**

**కాకినాడ రూరల్ , డిసెంబర్ 01 ( ప్రభాతవార్త )**



అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్న సూర్య గ్లోబల్ , టీమ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్, ప్రముఖ వైద్యులు బిహె పి ఎస్ వీర్రాజుకు టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూపు వారు 2023-24 గాను టైమ్స్ హెల్త్ ఎక్స్ లెన్స్ అవార్డును హైదరాబాదులో తెలంగాణ గవర్నర్ బిష్ణుదేవ్ వర్మ , ప్రముఖ నటి సోనాలి బింద్రే చేతుల మీదుగా అందజేశారు. శనివారం టీమ్ హాస్పిటల్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ప్రముఖ వైద్యులు వీర్రాజు మీడియాతో మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి సూర్య గ్లోబల్ హాస్పిటల్ లో క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ఉత్తమ చికిత్స అందజేయడం జరుగుతుందని, సుమారు రోజుకు 90 మందికి రేడియేషన్ చికిత్స అందించి క్యాన్సర్ వ్యాధికి నిపుణులైన వైద్య బృందం చే మంచి వైద్యం అందించి వారిని ఇంటికి సంతోషంగా పంపించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ అవార్డు సూర్య గ్లోబల్, టీమ్ ఆసుపత్రిలో తన సిబ్బంది పూర్తి సహాయ సహకారాలతో ఈ అవార్డు దక్కించుకోవడం జరిగిందన్నారు. అవార్డు రావడంతో మరింత బాధ్యత పెరిగిందని నిరంతరం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో తిరుపతిరావు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీస్తు మార్గమే ప్రపంచానికి అనుకరణీయం : బ్రదర్ కొడవటి గాబ్రియేలు బాబు

**దేవరపల్లి , డిసెంబర్ 01 ( ప్రభాతవార్త ) :**



సర్వమానవాళి రక్షణార్థం యేసుక్రీస్తు జన్మించారని ఆయన చూపిన సత్య మార్గం ఆచరిస్తే మానవులకు నిత్య జీవ ప్రాప్తి కలుగుతుందని షాలోమ్ మందిర డైరెక్టర్ బ్రదర్ కొడవటి గాబ్రియేల్ బాబు అన్నారు. ఆదివారం క్రిస్టమస్ నెల మొదటి వారం ప్రారంభం సందర్భంగా క్రైస్తవులు మందిరాలలో పెద్ద ఎత్తున పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రదర్ గాబ్రియేల్ బాబు విశ్వాసులనుదేశించి ప్రసంగిస్తూ సర్వ మానవాళి పాప పరిహారార్థం యేసుక్రీస్తు పుణ్య రక్తం సిలువలో చిందించారని అనుకరణీయమని,.దేవుడు మాటవిని ఆయన మార్గాన్నిఆచరిస్తే ప్రపంచానికి శాంతి కలుగుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రెవ కొడవటి సద్గుణరావు క్రిస్టమస్ కేక్ కట్ చేశారు. అనంతరం సంఘ సభ్యుడు కత్తుల సతీష్ ఆధ్వర్యంలో ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ విశ్వాసుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అదిక వర్షాలు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు : డాక్టర్ నరసింహారావు

**సీతానగరం , డిసెంబర్ 01 ( ప్రభాతవార్త ) :**



ఫెంగల్ తుఫాన్ వల్ల అధిక వర్షాలు కురవనున్న సందర్భంలో రైతులు పంటలను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు పాటిస్తే పంట నష్టాన్ని నివారించవచ్చునని జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. చల్లా వెంకట నరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 72246 హెక్టార్లలో వరి పంటను సాగు చేశారని ప్రస్తుతం 70శాతం కోతలు అవ్వగా కొత్త కోసిన ధాన్యం ఇప్పటికీ పొలాల్లో వుందని అన్నారు. కొత్త కోసిన పంటను, కోత కోయాల్సిన పంటను రైతులు కోతకి సిద్ధంగా ఉన్న వరి పంటని వర్షాలకు ముందు కోయరాదనీ, కోసిన పూర్తిగా ఆరని పనలను తుఫాను వాతావరణ నేపథ్యంలో కుప్పలు వేసేటప్పుడు ఎకరాకు 25 కిలోల ఉప్పును పనలపై చల్లుకుంటూ కుప్పవేసుకోవడం వల్ల నష్టాన్ని నివారించుకోవచ్చునీ అన్నారు. కోత కోసి పొలంలో ఉన్న పనలు వర్షానికి తడిచినట్లైతే గింజ మొలకెత్తకుండా ఉండడానికి 5% ఉప్పు ద్రావణాన్ని పనలపై పడేవిధంగా పిచికారీ చేయాలి. ఒక వేళ పొలం లో నీరు నిలిచి ఉన్నట్లయితే పనలను గట్ల పైకి తెచ్చుకొని విడగొట్టి ఉప్పు ద్రావణం చల్లుకోవాలి. వర్షాలు తగ్గి ఎండ రాగానే పనలను తిరగేసి ఎండబెట్టి నూర్చుకోవాలి. కల్లాల మీద ఉన్న ధాన్యం వర్షానికి తడిచి 2-3 రోజులు ఎండ బెట్టడానికి వీలు కాకపోతే కుప్పలలో గింజ మొలకెత్తడమే కాక రంగు మారి చెడు వాసన వస్తుంది. ఈ పరిస్థితి రాకుండా ఒక క్వింటాలు ధాన్యానికి ఒక కిలో ఉప్పు మరియు 20 కిలోల పొడి ఊక కలిపి ధాన్యం పోగు పెట్టడం వల్ల గింజ మొలకెత్తకుండా, చెడిపోకుండా నివారించుకోవచ్చు అన్నారు. రంగు మారి, తడిచిన ధాన్యం పచ్చి బియ్యం కంటే ఉప్పుడు బియ్యం గా అమ్ముకోవడం వల్ల నష్టాన్ని కొంత వరకు తగ్గించుకోవచ్చునీ సూచించారు. విత్తిన 7 నుండి 30 రోజుల మధ్యలో నారుమడి 5 రోజుల కన్నా ఎక్కువగా నీట మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉంది, కాబట్టి నారు నీట మునిగిన 5 రోజుల లోపు, నీటిని పూర్తిగా బయటకు తీసివేసి పంటకు గాలి తగిలేలాచేయాలి. నష్ట నివారణకు నీటిని తీసివేసిన తరువాత, 5 సెంట్ల నారు మడికి ఒక కిలో యూరియా మరియు ఒక కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవడం వలన కొత్తఆకు వచ్చి ఊడ్పులకు అందుతుంది. అధిక వర్షాలకు నారు మడి దశలో పంట తెగుళ్ళ బారిన పడకుండా, నీరు పూర్తిగా తీసివేసి మొక్క నిలదొక్కుకున్న తరువాత లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజం లేదా రెండు గ్రాముల కార్బెండిజం o మాంకోజెబ్ కలిసిన మిశ్రమమందు గానీ కలిపి పిచికారి చేసి పంటల్లో నష్ట నివారణ తగ్గించుకోవచ్చు అని తెలిపారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# కిషన్‌రెడ్డికి తెలంగాణపై మాట్లాడే హక్కులేదు


## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు1:** రాష్ట్ర బిజెపి విడుదల చేసిన చార్జ్‌షీట్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణ గురించి ప్రశ్నించేందుకు ఏం హక్కు ఉందని, ఆయనకు తెలంగాణతో ఏం సంబంధం ..మాట్లాడటానికి ఆయనకు ఏం అర్హత ఉందని ప్రశ్నించారు. ఆయన గుజరాతీ గులాం, అందుకే గుజరాత్ వెళ్తున్నానని గతంలో కిషన్‌రెడ్డి చెప్పారంటూ వ్యాఖ్యానించారు. అలాగే కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి గతంలో ఇచ్చిన హామీలపై మ్యానిఫెస్టోపై చర్చలకు సిద్దంగా ఉన్నామని, మా మంత్రులు చర్చకు సిద్దంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. కేంద్రంలో 11 ఏళ్లలో బిజెపి మ్యానిఫెస్టో హామీల అమలుపై, 11 నెలల్లో మా మేనిఫెస్టో హామీలపై చర్చించడానికి మేం సిద్ధమని సవాల్ చేశారు. గుజరాత్ లో మద్య నిషేధం ఉందని బీజేపీ చెబుతోంది కానీ, కావాలంటే అక్కడ ఏ బ్రాండ్‌లు దొరుకుతాయే తీసుకెళ్లి చూపిస్తా.. అని ఓ ప్రశ్నకు సమాధానంగా సిఎం రేవంత్ చెప్పారు. రాష్ట్ర ప్రజలకు మొత్తం బిజెపి వైపు చూస్తున్నారని బిజెపి నేతలు అంటున్నారని స్పందిస్తూ దీనికి సమాధానంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ కాకి పిల్ల కాకికి ముద్దు అంటూ సమాధానం ఇచ్చారు.

# విజయవంతంగా రైతు పండుగ

## వెల్లడించిన వ్యవసాయ, రైతు కమిషన్

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** మూడు రోజులపాటు జరిగిన రైతు పండుగ విజయవంతంగా సాగిందని వ్యవసాయ మరియు రైతు కమిషన్ వెల్లడించింది. హైదరాబాద్‌లో ఆదివారం కమిషన్ కార్యాలయం లో చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు కెవిన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, భవాని తదితరులు సమావేశమై వివిధ అంశాలపై చర్చించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, నిన్న రైతు పండగలో మరో 3 వేల కోట్ల రుణమాఫీ చేస్తున్నట్లు సీఎం ప్రకటించడం సంతోషమన్నారు. భూమి ఉన్న రైతులతోపాటు కౌలు రైతులకు కూడా సర్కార్ సాయం చేస్తున్నారు. వరదలకు నష్టపోయిన పంటలకు ఎకరాకు 10 వేలు ఇచ్చిందని, సన్నాలకు 500 బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ సర్కార్‌దేనన్నారు. అలాగే రైతులకు మార్కెట్ దగ్గర చేయడం, కల్తీ విత్తనాల్ని అరికట్టడానికి చేపట్టాల్సిన చర్యలు, సమగ్ర, సహకార వ్యవసాయం ఎట్లా అనే అంశాలపై చర్చించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఈటల రాజేందర్

# రైతులను వంచిస్తే బిజెపి ఊరుకోదు

## ఎంపి ఈటల రాజేందర్

### 7న సరూర్‌నగర్ స్టేడియంలో భారీ సభ

**హైదరాబాద్ (ఎల్‌బినగర్), డిసెంబరు 1, ప్రభాతవార్త:** రైతులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిని వంచిస్తే బిజెపి చూస్తూ ఊరుకోదని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల గ్యారడి ఆరు అబద్దాల 66 మోసాలపై రంగారెడ్డి జిల్లా బిజెపి అర్బన్ అధ్యక్షుడు సామారంగారెడ్డి ఆధ్వర్యంలో దిల్‌సుక్‌నగర్‌లో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని ఏడాది కాలంలోనే కాంగ్రెస్ నిజస్వరూపం బటబయలైందన్నారు. రైతుల భూములు లాక్కొని రియల్‌ఎస్టేట్ వ్యాపార బ్రోకర్ల కాంగ్రెస్ వ్యవహరించాలని చూస్తే బిజెపి ప్రజాసమస్యలపై బాధ్యతగా పోరాటం చేస్తుందన్నారు. యేడాది కాలంగా రాష్ట్రానికి ఏం వరగపెట్టారని కాంగ్రెస్ సంబరాలు చేసుకుంటుందని ఎద్దేవా చేశారు. అభివృద్ధికి బిజెపి అడ్డంకి కాదని, కోట్లాది రూపాయల విలువ చేసే భూములను తీసుకొని లక్షలు ఇస్తామంటే బిజెపి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 7న సరూర్‌నగర్ స్టేడియంలో భారీసభను నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు ప్రేమేందర్‌రెడ్డి, బేతి సుభాష్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీరాములుయాదవ్, వేణుగోపాల్‌రెడ్డి, చింతల సురేందర్‌యాదవ్, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, దాసరి జయప్రకాష్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

# దేశంలో బిజెపి బలపడడం ప్రమాదకరం

## రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై అసంతృప్తితో జనం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**గజ్వేల్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** దేశంలో బిజెపి బలపడడం అత్యంత ప్రమాదకరమని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో కోల అభిరాం గార్డెన్‌లో సిపిఐఎం సిద్దిపేట జిల్లా మూడవ మహాసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. దేశంలో బిజెపి మతోన్మాద విచ్ఛిన్న రాజకీయాలకు పాల్పడుతుందని, మోడీ కులమతాలను రెచ్చగొడుతూ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. అంబానీ, ఆదానీలను ప్రోత్సహిస్తూ దేశాన్ని ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. ఆదానిని అరెస్ట్ చేయాలని అమెరికన్ ప్రభుత్వం చెప్పినా పార్లమెంటులో చర్చ జరగాలని ప్రతిపక్షాలు పట్టుబట్టిన ప్రధాని మోడి మాత్రం మౌనం వహిస్తున్నారని ఆయన ఎద్దేవ చేశారు. మోడి మౌనం వెనుక ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. అమెరికాలో జరిగిన కుంభకోణంలో ఆంధ్రప్రదేశ్‌తో సహా ఇతర రాష్ట్రాలు దోపిడీకి నివేదికలు వెలువడుతున్నప్పటికీ వాటిపై చర్చించేందుకు మోడి ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. మోడి మూలంగా దేశానికి భద్రత లేదని, ప్రమాద అంచున దేశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులు పార్టీలు చట్టసభల్లో సీట్లు లేవని బలహీనంగా ఉన్నారని ప్రచారం చేస్తున్నా తమ పోరాటాలు ప్రజల సమస్యల కోసం పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐఎం అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అవలంభిస్తుందని, రెండు పార్టీలు ప్రజా వ్యతిరేకాన్ని కూడగట్టుకున్నాయన్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టుల కోసం భూములు తీసుకుంటున్న నేపథ్యంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వ్యతిరేకించారని, ఇప్పుడు కొడంగల్ నియోజకవర్గంలో లగిచర్ల పరిశ్రమ విషయంలో రేవంత్‌రెడ్డి అనుకూలంగా తీసుకొని రైతుల భూములు లాక్కుంటున్నారని ఆయన విమర్శించారు.

# తెలంగాణ ఐకాన్, స్ఫూర్తిప్రదాత ఈశ్వరీబాయి

## నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

### అధికారికంగా 106వ జయంతి ఉత్సవాలు


ఈశ్వరీబాయి స్మారక అవార్డుతో పల్లె నాగేశ్వరరావును సత్కరిస్తున్న మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కృష్ణారావు, పొన్నం, శ్రీధర్‌బాబు. పాల్గొన్న గీతారెడ్డి, మహేష్‌గౌడ్, మామిడి హరికృష్ణ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 1, ప్రభాతవార్త :** తెలంగాణ ఐకాన్, గొప్ప యాక్టివిస్ట్, ఎందరికీ స్ఫూర్తి ప్రదాత జె.ఈశ్వరీబాయి అని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆమె ఆలోచనలు, ఆశయాలను పుణికిపుచ్చుకున్న మంచి నాయకురాలు డా. జె.గీతారెడ్డి అని, శాసనసభ్యురాలిగా, మంత్రిగా మంచి పేరుప్రఖ్యాతులు సంపాదించారని, అందరికీ స్ఫూర్తిదాయకమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్ట్, హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి రవీంద్ర భారతిలో రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సభాధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వపరంగా అధికారికంగా నిర్వహిస్తున్న జె.ఈశ్వరీ బాయి 106వ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విశిష్ట అతిథులు రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, వాణిజ్యశాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే శ్యామ్యూల్, రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు, మహేష్‌గౌడ్, ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ డా. జె.గీతారెడ్డి, జస్టిస్ చంద్రయ్య, భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, వెన్నెల తదితర ప్రముఖులతో కలిసి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావును ఘనంగా సత్కరించి శ్రీమతి ఈశ్వరీబాయి స్మారక అవార్డు ప్రదానంచేసి ఎంతగానో అభినందించారు. ముందుగా డా. జె.గీతారెడ్డి స్వాగతో పన్యాసంలో తెలంగాణ పోరాట యోధురాలైన ఈశ్వరీ బాయి జయంతిని పదేళ్లుగా ప్రభుత్వపరంగా నిర్వ హించడం జరుగుతుందని, ఆమె రాజకీయ ప్రస్థానాన్ని వివరించారు.

ఆత్మవిశ్వాసం, ధైర్యం ఆమె స్వంతమన్నారు. ఎల్లారెడ్డిలో త్వరలో ఈశ్వరీబాయి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నామని ప్రకటించారు. ఈశ్వరీబాయి పోరాటపటిమ ఎనలేనిది, అనితర సాధ్యమని, సమసమాజ స్థాపనకు కృషిచేశారని, ఏవిధమైన పదవులకు లొంగలేదని, ఆమె జీవితం ప్రతీఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జూపల్లి కృష్ణారావు ప్రారంభోపన్యాసంలో అన్నారు. పొన్నం అధ్యక్షోపన్యాసంలో ఈశ్వరీ బాయి ముందుతరాలకు మరింతగా జ్ఞాపకం ఉంచుకునే పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. శ్రీధర్‌బాబు మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాలకు గొంతుక ఈశ్వరీబాయి ధీర సాహస వనితని, ఎంతోమందికి మార్గదర్శి, తెలుగుతనానికి ముఖ్యంగా మహిళలకు ఆదర్శప్రాయినని కొనియాడారు. చివరిగా ఈశ్వరీబాయి స్మారక అవార్డు గ్రహీత పల్లె నాగేశ్వరరావు తన స్పందనలో ఈ అవార్డు పొందడం ఎంతో ఆనందంగా ఉందని, ఇందుకు కారకులైన డా. జె.గీతారెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వచ్చే యేడాది రెండు సూర్య, రెండు చంద్ర గ్రహణాలు

## సూర్య గ్రహణాలు భారత్‌లో పాక్షికం.. చంద్రగ్రహణం సంపూర్ణం

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది అంటే 2025లో రెండు సూర్య గ్రహణాలు మరో రెండు చంద్ర గ్రహణాలు సంభవించనున్నాయి. ఇందులో సూర్య గ్రహణాల వరకు వస్తే ఇవి భారత్‌లో పాక్షికంగానే కనిపించనున్నాయి. మొదటి సూర్య గ్రహణం మార్చి 29వ తేదీన ఉదయం 8.50 గంటలకు మొదలై మధ్యాహ్నం 12.43 గంటలకు ముగుస్తుంది. ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, అట్లాంటిక్, అర్కిటిక్ సముద్రాల ప్రాంతంలో ఈ సూర్య గ్రహణం సంపూర్ణంగా కనిపి స్తుంది. కాగా రెండవ సూర్య గ్రహణం సెప్టెంబర్ 21వ తేదీన సంభవించనుంది. సాయంత్రం 5.29 గంటల నుంచి రాత్రి 9.53 గంటల వరకు గ్రహణం వుంటుంది. ఈ సూర్య గ్రహణం ఆస్ట్రేలియా, అంటార్కిటికా, ఉత్తర, దక్షిణ అమెరికాలతో పాటు పసిఫిక్, అట్లాంటిక్ సముద్రాల ప్రాంతంలో సంపూర్ణంగా కనిపిస్తుంది.

రెండు సూ ర్య గ్రహణాలు భారత్‌లో పాక్షికంగానే కనిపిస్తాయని ఆగమన పండితులు చెబుతున్నారు. దీంతో పాటు సూతక్ కాలం ప్రభావం ఏ రాశుల వారి పైనా వుండదని వా రంటున్నారు. ఇక వచ్చే ఏడాది రెండు చంద్ర గ్రహణాలు సంభవించనున్నాయి. ఇందులో మొదటిది మార్చి 14వ తేదీన ఉదయం 10.41 గంటల నుంచి మధ్యాహ్నం 2.18 గంటల వరకు వుండనుంది. ఇది భారత్‌లో కనిపించదు. కాగా సెప్టెంబర్ ఏడవ తేదీనాటి చంద్ర గ్రహణం సంపూర్ణ చంద్ర గ్రహణం.

ఇది భారత్‌లో రాత్రి 8.58 గంటలకు మొదలై అర్ధరాత్రి 12.22 గంటల వరకు వుంటుంది. ఈ గ్రహణం భారత్‌లోని అన్ని ప్రాంతాలలో వీక్షించే అవకాశం వుంది. కాగా 2024లో నాలుగు గ్రహణాలు సంభవించాయి. ఇందులో రెండు సూర్య గ్రహణాలు కాగా మరో రెండు చంద్ర గ్రహణాలు.

ఈ ఏడాది ఏప్రిల్ నెలలో మొదటి సూర్య గ్రహణం ఏర్పడగా చివరిదైన చంద్ర గ్రహణం సెప్టెంబర్ 18వ తేదీన సంభవించింది.



# కనీస మద్దతుధర శాస్త్రీయంగా నిర్వహించని కేంద్రం

## తెలంగాణ రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర శాస్త్రీయంగా నిర్వహించడం లేదని తెలంగాణ రైతు కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో 5వ వార్షికోత్సవ సభ ఘనంగా నిర్వహించడం జరిగింది. కోదండ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర శాస్త్రీయంగా నిర్వహించడం లేదని, రైతు కుటుంబ సభ్యుల (భార్యా, భర్త) కష్టం ( శ్రమ కూలీ) కూడా ఖర్చులకు కలిపి కనీస మద్దతు ధర నిర్ణయించాలని మనం కలిసి పోరాడాలని చెప్పారు. కనీస వేతన చట్టం, విత్తన చట్టం రైతుకు అనుకూలంగా మార్చాలని సహకార వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించాలని చెప్పారు. తెలంగాణ రైతు సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్రాంత న్యాయమూర్తి మాట్లాడుతూ రెడ్డి ప్రతి ప్రాణి జీవించడానికి గాలి, నీరు ఆహారం అవసరమని అశాస్త్రీయ పారిశ్రామిక విధానాల వలన గాలి, నీరు, కాలుష్యం అవుతున్నాయని విపరీతమైన మందుల వాడకం వలన పంటలు కూడా విషతుల్యం అవుతున్నాయని రైతుల పంటలకు న్యాయమైన దొర దొరకడం లేదని చెప్పారు. శాస్త్రవేత్త బాబురావు, ప్రొఫెసర్ వినాయక రెడ్డి, సోగరా బేగం, ఏలేశ్వరం వెంకటేశ్, లక్ష్మీనారాయణ అడ్వకేట్, ప్రొఫెసర్ వెంకట రాజయ్య, సోగరా బేగం, ఎంఎ అజీజ్ ఎం.పి.జె అధ్యక్షులు, నయనాల గోవర్ధన్, మల్లన్న మరియు ఇతర రైతు, ప్రజా సంఘాలు నాయకులు హాజరయ్యారు. దాతల సహకారంతో కొంతమంది ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాల వారికి ఒక్కో కుటుంబానికి వేల ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రతినిధులు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి అధిక సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు, తదితర ప్రజాసంఘాలవారు హాజరయ్యారు.

# విఆర్‌ఓ వ్యవస్థ ఉంటే లగచర్ల ఘటన జరిగేది కాదు

## పూర్వ విఆర్‌ఒ, విఆర్‌ఎలకు అండగా ఉంటా

## వారి సమస్యలను సిఎంకు వివరిస్తా..

### రాష్ట్ర ఉద్యోగుల జెఏసి చైర్మన్ లచ్చిరెడ్డి

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), డిసెంబరు 1, ప్రభాతవార్త:** పూర్వ విఆర్‌ఓల సమస్యలన్నింటిని సిఎం రేవంత్‌రెడ్డికి వివరిస్తానని, రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణంలో పూర్వ విఆర్‌ఓలు భాగస్వాములు కావాలని, గ్రామ స్థాయిలో విఆర్‌ఓ వ్యవస్థ కీలకమని, రెవెన్యూలో పూర్వ వైభవం తీసుకు రావటానికి కిందిస్థాయి నుంచి రెవెన్యూ సంఘాలను బలోపేతం చేస్తామని తెలంగాణ ఉద్యోగుల జెఏసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. పూర్వ విఆర్‌ఓలకు, విఆర్‌ఏలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని అధైర్యపడొద్దని ఆయన భరోసా కల్పించారు. ఆదివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంటలోని మొగుళ్ల వెంకట్‌రెడ్డి పంక్షన్‌హాల్‌లో రాష్ట్ర పూర్వ విఆర్‌ఓల ఆత్మీయ సమ్మేళనం రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేంద్రరావు అధ్యక్షతన జరిగింది. పూర్వ విఆర్‌ఓలకు తెలంగాణ డిప్యూటీకలెక్టర్ల సంఘం, తహసీల్దార్ల సంఘం, రెవెన్యూ ఉద్యోగుల సంఘం మద్దతు పలికింది. జెఏసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం విఆర్‌ఓలను దోషులుగా చూపి అన్యాయానికి గురిచేసిందని, విఆర్‌ఓ వ్యవస్థను రద్దుచేసి రాత్రికిరాత్రినే విఆర్‌ఓలందరిని వివిధ శాఖల్లోకి సర్దుబాటు చేసిందని, విఆర్‌ఓల ఉనికిని దెబ్బతీసిందని శాఖల్లోకి నెట్టివేసిందని, ఉనికిని దెబ్బతీసి కుటుంబాలనే ఆర్థిక సంక్షోభానికి గురిచేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. విఆర్‌ఓలను ఆదుకోవాలని, పూర్వ విఆర్‌ఓలను ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థలో చేర్చేలా చూడాలని చైర్మన్


పూర్వ విఆర్‌ఓల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఐక్యత, సంఘీభావం పలికిన ఉద్యోగుల జెఏసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి, పూర్వ విఆర్‌ఓల అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు, పాల్గొన్న వివిధ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు

అన్నారు.

రెవెన్యూ వ్యవస్థలో పూర్వ విఆర్‌ఓలను కలుపుకొని వెళ్లెలా ప్రభుత్వానికి తెలియజేస్తానని లచ్చిరెడ్డి వారికి భరోసా కల్పించారు. రాష్ట్రంలో తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నామకరణంతో ఏర్పాటు చేస్తామని లచ్చిరెడ్డి ప్రకటించారు. రాష్ట్ర విఆర్‌ఓల సంక్షేమ అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం విఆర్‌ఓ వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసిందని, విఆర్‌ఓలను, విఆర్‌ఎలను రద్దు చేసి ఇతర లచ్చిరెడ్డిని విఆర్‌ఓల తరపున కోరారు. విఆర్‌ఓ, విఆర్‌ఎ వ్యవస్థను రద్దు చేసిన గత ప్రభుత్వానికి ప్రజలు మంచి గుణపాఠం చెప్పారని అన్నారు. ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర తహసీల్దార్ల సంఘం అధ్యక్షులు సింగారం రాములు, ప్రధాన కార్యదర్శి రమేశ్ పాక, సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్ చౌహాన్, మహిళా అధ్యక్షురాలు పొడపంగి రాధ, పలు జిల్లాల అధ్యక్షులు ప్రకాశరావుతోపాటు అధ్యక్షులు, కార్యదర్శులు, పూర్వ విఆర్‌ఓలు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం ఎన్‌కౌంటర్ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో హైఅలర్ట్

## పెనుగోలులో ఇద్దరి హత్య తర్వాత

### నక్సల్స్ ఏరివేతకు గ్రేహౌండ్స్ బలగాల కూంబింగ్

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ఉమ్మడి వరంగల్ జిల్లా ఏటూరు నాగారంలో ఆదివారం ఉదయం జరిగిన భారీ ఎన్‌కౌంటర్ దరిమిలా ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలను అప్రమత్తం చేశారు. ఏటూరు నాగారం సమీప ప్రాంతమైన వాజేడు మండలం పెనుగోలు గ్రామంలో ఇద్దరు గ్రామస్తులను నక్సలైట్లు పోలీసు ఇన్‌ఫార్మర్ల పేరిట హత్య చేశాక మొత్తం ములుగు జిల్లాలో నక్సల్స్ ఏరి వేతకు హైదరాబాద్ నుంచి భారీగా గ్రేహౌండ్స్ బలగాలు తరలివెళ్లాయి. ఈ క్రమంలోనే ఆదివారం ఉదయం ఏటూరునాగారం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంట ర్‌లో ఏడుగురు మావోయిస్టులు మరణించినట్లు పోలీసులు ప్రకటించారు. గత సెప్టెంబర్ 5న ఏటూరునాగారం అటవీ ప్రాంతానికి సమీపంలోగల భద్రాద్రి జిల్లా కొత్తగూడెం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పది మంది నక్సలైట్లు మరణించాక జరిగిన భారీ ఎన్‌కౌంటర్ ఇదే కావడం గమనార్హం. ఏటూరు నాగారం ప్రాంతంలో పలుమార్లు నక్సలైట్లు పోలీసులను టార్గెట్ చేస్తూ మందుపాతరలు అమర్చగా కూంబింగ్ పార్టీ వీటిని నిర్వీర్యం చేయడంతో ముప్పు తప్పింది.

ఏటూరు నాగారం అటు భద్రాచలం ఇటు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి సమీపంలో వు ంటుండడంతో నక్సలైట్ల కదలికలపై పోలీసులు నిరంతరం ఓ కన్నేసి వుంచుతారు. ములుగులోని వాజేడు మండలం పెనుగోలులో పది రోజుల క్రితం నక్సలైట్లు ఇద్దరి ని ఇన్‌ఫార్మర్ల పేరిట హత్య చేయడం స్థానికంగా సంచలనం రేపింది. ఈ క్రమంలో జరిగిన ఏటూరు నాగారం ఎన్‌కౌంటర్ తరువాత భద్రాద్రి కొత్తగూడెంతో పాటు ములుగు, వరంగల్, భూపాపల్లి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలలో హైఅలర్ట్ ప్రకటించారు. దీంతో పాటు ఇతర నక్సల్స్ ప్రభావిత ఏజెన్సీ ప్రాంతాలలో పోలీసులు అప్రమత్తం చేశారు. ఈ ప్రాంతాలలో రహదారులపై వాహనాలను సాయుధ పోలీసులు తనిఖీ చేయసాగారు. ఏజెన్సీ ప్రాంతాలలో గ్రే హౌండ్స్ బలగాలు ముమ్మరంగా కూంబింగ్ చేయసాగాయి. ఈ జిల్లాల పోలీసులను అప్రమత్తం చేయడంతో పాటు నక్సల్స్ కార్యకలాపాలపై నిఘా వుంచాలని ఆదేశించారు. నక్సలైట్ల సానుభూతిపరులపై నిఘా వుంచాలని, ప్రముఖుల ప్రయాణాలకు తగిన భద్రత కల్పించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

# పర్యావరణ అవగాహనకు ఎల్ఐసి ర్యాలీ

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు ఎల్ఐసీ సిబ్బంది, ఏజెంట్లు సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఆదివారం హైదరాబాద్‌లో ఈ సైకిల్ ర్యాలీని ర్యాలీని జోనల్ మేనేజర్ పునీత్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఇందిరా పార్కు సమీపం లోని ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయం నుంచి సైకిల్ ర్యాలీ సాగింది. అశోక్‌నగర్, ఆర్టీసీ ఎక్స్ రోడ్స్, చిక్కడపల్లి మీదుగా తిరిగి అదే మార్గంలో చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మహత్బుజ్మాన్, సీనియర్ అధికారులు సతీష్ బాబు, ఉతుప్ జోసెఫ్, సరస్వతి గోపకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన హాస్టళ్లకు నాణ్యమైన సరకులే సరఫరా

## సహకార సంస్థ సిజిఎం సీతారాంనాయక్

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** గిరిజన సంక్షేమ హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలకు నిత్యావసరాలు, కాస్మోటిక్స్ అన్నీ తనిఖీ చేయాలని, క్వాలిటీ సరుకులనే సరఫరా చేయాలని గిరిజన సహకార సంస్థ (జీసీసీ) సీజీఎం సీతారాం నాయక్ జీసీసీ గోడౌన్ మేనేజర్లను ఆదేశించారు. రాష్ట్రంలోని గిరిజన హాస్టళ్లు, గురుకులాలను తనిఖీ చేయడంలో భాగంగా భద్రాచలంలోని గిరిజన గురుకుల బాలికల కాలే జీని ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఐటీడీఏ ఆఫీసులో జీసీసీ నిర్వ హించిన రివ్యూ మీటింగ్లో మాట్లాడారు. హాస్టళ్లు, ఆశ్రమాలు, గురుకులాల నుంచి వచ్చిన ఇండెంట్ ప్రకారం సరుకులు పంపించాలన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న ఫుడ్ పాయిజన్ కేసుల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. హెచ్ఎంలు, వార్డెన్లు, ప్రిన్సిపాళ్ల నుంచి ఎన్వోసీ రిపోర్టులు తీసుకోవాలన్నారు. గోడౌన్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రతీదీ రికార్డెడ్గా ఉండాలన్నారు. సివిల్ సప్లయ్ ద్వారా వచ్చే బియ్యం నాణ్యతను తనిఖీ చేయాలని చెప్పారు. అటవీ ఉత్పత్తులు దళారీల బారిన పడకుండా, నేరుగా జీసీసీకే తెచ్చి అమ్ముకునేలా చూడాలన్నారు. సరుకుల్లో నాణ్యత లేదని ఫిర్యాదులు వస్తే స్టాఫ్పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జీసీసీ డీఎం సమ్మయ్య, మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సమస్త సమాచారం మీ చేతుల్లోనే

## క్యూఆర్ కోడ్‌లను విడుదల చేసిన సిఎండి బలరామ్

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** సింగరేణికి సంబంధించిన ప్రగతి, సంక్షేమం తదితర సమా చారం ఎప్పటికప్పుడు కార్మికులకు, ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు సింగరేణి ప్రజా సంబంధాల శాఖ వినియోగిస్తున్న అన్ని సోషల్ మీడియా మాధ్యమాల క్యూఆర్ కోడులను సింగరేణి సిఎండి ఎన్.బలరామ్ హైదరాబాద్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్యూఆర్ కోడ్లను స్కాన్ చేయడం ద్వారా సింగరేణి సమాచారాన్ని ఎప్పటి కప్పుడు తెలుసుకోవచ్చని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి బొగ్గు, విద్యుత్ ద్వారా సేవలందిస్తున్న సింగరేణి తన ఉద్యోగుల సంక్షేమం, కొత్త ఉద్యోగాల కల్పన, సామాజిక బాధ్యత కార్యక్రమాలు, నిరుద్యోగులకి ఉపాధి అవకాశ శిక్షణ, పర్యావరణహిత చర్యలు వంటి అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ముఖ్యంగా రక్షణ, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని చెప్పారు.

ఈ విషయాలను ప్రతీ ఒక్కరికి పారదర్శకంగా వివరించాలన్న ఉద్దేశంతో సింగరేణి సామాజిక మాధ్యమాలకు మరింత ప్రచారం మరియు వినియోగం కల్పించడానికి క్యూఆర్ కోడ్‌లు రూపొందించి విడుదల చేస్తున్నా మన్నారు. వీటిని గనుల్లో, కార్యాలయాల్లో, వివిధ శాఖల్లో ఉంచుతామని కార్మికులు, స్థాని కులు వీటిని స్కాన్ చేసి సింగరేణి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను అనుసరించాలని తద్వారా సింగరేణి గురించి తాజా సమాచారాన్ని పొందవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పి అండ్ పి జి.వేంకటేశ్వర రెడ్డి, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ జి.ఎం ఎస్.డి.సుభానీ పాల్గొన్నారు.



తెర

## 13న రానున్న 'ప్రణయ గోదారి'..


విలేజ్ డ్రామాగా రాబోతోన్న 'ప్రణయగోదారి' చిత్రంలో సదన్ హీరోగా, ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. పిఎల్ విఘ్నేష్ దర్శకత్వంలో రూపొందుతున్న 'ప్రణయ గోదారి' చిత్రాన్ని పిఎల్‌వి క్రియేషన్స్‌పై పారమళ్ళ లింగయ్య నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను మేకర్లు ప్రకటించారు.
డిసెంబర్ 13న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టుగా మేకర్లు అధికారికంగా పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో సినిమాలోని ప్రధాన పాత్రలను చూపించారు. ఇందులో సాయి కుమార్ అత్యంత కీలకమైన పాత్రలో నటిస్తున్నారన్న



సంగతి తెలిసిందే. ఆయన వేషధారణ, ఆహార్యం, నటన ఈ చిత్రానికి స్పెషల్ అట్రాక్షన్ కానున్నాయి. ప్రణయ గోదారి నుంచి ఇప్పటి వరకు రిలీజ్ అయిన కంటెంట్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. పాటలు, పోస్టర్‌లు ఇలా అన్నీ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇక ఈ చిత్రాన్ని డిసెంబర్ 13న రిలీజ్ చేస్తుండటంతో.. ప్రమోషన్ కార్యక్రమాల్లో స్పీడు పెంచనున్నారు మేకర్స్. ముమ్ముందు మరింత కంటెంట్‌తో ఆడియెన్స్‌లో హైప్ పెంచేందుకు చిత్రయూనిట్ ప్లాన్ చేస్తోంది. మార్కండేయ సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు ఈదర ప్రసాద్ కెమెరామెన్‌గా పని చేస్తున్నారు. కో డైరెక్టర్స్ గా జగదీశ్ పల్లి, పురం కృష్ణ, డిజైనర్‌గా కుమార్, వర్క్ చేస్తున్నారు. కొరియోగ్రఫర్స్ కళాధర్, మోహనకృష్ణ , రజిని, ఎడిటర్‌గా కొడగంటి వీక్షిత వేణు, ఆర్ట్ డైరెక్టర్‌గా విజయకృష్ణ ఈ చిత్రానికి పని చేస్తున్నారు.

# 'ఘంటసాల ది గ్రేట్' రిలీజ్ డేట్ పోస్టర్ లాంచ్

పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణమూర్తి.. అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జీవితం మీద తెరకెక్కిన బయోపిక్ 'ఘంటసాల ది గ్రేట్'. కృష్ణ చైతన్య టైటిల్ పాత్ర పోషించారు. ఈ సినిమాలో ఘంటసాల భార్య సావిత్రి పాత్రలో కృష్ణ చైతన్య భార్య మృదుల నటించారు. సిహెచ్ రామారావు దర్శ కత్వంలో సిహెచ్ ఫణి నిర్మించారు. ఫిబ్ర వరి 14న ఈ సినిమాను విడుదల చేయనున్నారు.
హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా రిలీజ్ డేట్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణమూర్తి, నిర్మాత అశోక్ కుమార్, సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్, నటులు అశోక్ కుమార్, సుబ్బరాయ శర్మ, నటి జయవాణి, నిర్మాత దామోదర ప్రసాద్, దర్శకులు కర్రి బాలాజీ తదితరులు హాజరయ్యారు.
మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ... నేను సినిమా కార్యక్రమాలకు వెళ్లను. అప్పుడప్పుడూ సినిమాలు చూస్తాను, ముఖ్యంగా పాత సినిమాలు చూస్తాను. ఘంటసాల గారి జీవితం గురించి నేటి తరానికి తెలియచెప్పే కార్యక్రమం కనుక వచ్చాను. ఘంటసాల వారి సమగ్ర జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకుని సినిమా తీశామని, అన్ని విషయాలు స్పృశించామని చెప్పడంతో వచ్చాను. స్వాతంత్ర సమరయోధుడిగా, ప్రజా గాయకుడిగా, ప్రముఖ సంగీత దర్శకుడిగా, అన్నిటికి మించి అమర గాయకుడిగా దేశానికి, తెలుగు ప్రజలకు పరిచయస్తులు. వారి జీవితం ఆధారంగా తీసిన 'ఘంటసాల ది గ్రేట్' చిత్రాన్ని వీక్షించే అవకాశం




లభించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఘంటసాల గారిపై సినిమా తీయడం సాహసం. ఎందుకంటే... సినిమా తీయడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. అందుకని, నిర్మాత ఫణి గారిని అభినందిస్తున్నా. ఒక సుమధుర గాయకుడి జీవితాన్ని తెరపై ఆవిష్కరించాలనే గొప్ప ఆలోచనతో నిర్మాణంలో పాలు పంచుకున్న జీవీ భాస్కర్, లక్ష్మి ప్రసాద్‌లకు అభినందనలు. ఘంటసాల పాత్రలో నటించిన యువ గాయకుడు కృష్ణ చైతన్య, శ్రీమతి పాత్రలో నటించిన మృదులను ప్రత్యేకంగా అభినందిస్తున్నా. ఘంటసాలను శతాబ్ది గాయకుడు (సింగర్ ఆఫ్ సెంచరీ) అంటారు. నేను ఆయన్ను అమర గాయకుడు అంటాను. సంగీతం ఉన్నంత కాలం ఆయన ప్రజల మనసుల్లో ఉంటారు. ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తారని, ప్రోత్సహిస్తారని, ఘంటసాల అభిమానులు ఆస్వాదిస్తారని ఆశిస్తున్నాను. కమర్షియల్ హంగులతో కాకుండా సదుద్దేశంతో తీశారు కనుక సినిమా చూడటం తెలుగు వారి కర్తవ్యం. నేను ఉపరాష్ట్రపతి అయ్యాక రాత్రి ఏడున్నర తర్వాత కార్యక్రమాలు బంద్. తొమ్మిదిన్నరకు నిద్రపోయేవాడిని. తెల్లవారి నిద్ర లేచాక అన్నమాచార్య కీర్తనలు, ఘంటసాల, ఎస్పీ బాలు పాటలు వినేవాడిని అని అన్నారు.

పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణమూర్తి మాట్లాడుతూ,"ఓ ఎన్టీఆర్, ఓ ఏయన్నార్, ఓ ఘంటసాల. ఎన్టీఆర్, ఏయన్నార్ ఉన్నంత కాలం ఘంటసాల ఉంటారు. ఆ మహనీయుడి చరిత్ర సినిమా తీసి జన్మ ధన్యం చేసుకుంటున్న దర్శకులు రామారావు గారికి, నిర్మాత ఫణి గారికి, ఘంటసాల పాత్రలో నటించిన తమ్ముడు కృష్ణ చైతన్యకు అభినందనలు. ఘంటసాల అంటే గానగంధర్వుడు, సంగీత దర్శకుడిగా తెలుసు. ఆయన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. ఆయనకు భారతరత్న ఇవ్వాలి. ఉత్తరాది గాయకులకు ఇచ్చి ఆయనకు ఎందుకు ఇవ్వలేదు? ఎంజీఆర్‌కు భారతరత్న ఇచ్చి ఎన్టీఆర్‌కు ఇవ్వలేదు. ఆయనకూ ఇవ్వాలి" అని అన్నారు.
'ఘంటసాల: ది గ్రేట్'లో టైటిల్ రోల్ పోషించిన కృష్ణ చైతన్య మాట్లాడుతూ... 'మా చిత్రాన్ని ఆశీర్వదించడానికి విచ్చేసిన వెంకయ్య నాయుడు గారికి ధన్యవాదాలు. నేను ఒక గాయకుడిని. నాకు యాక్టింగ్ పెద్దగా రాదు. పెద్ద పెద్ద నటులు మా సినిమాలో ఉన్నారు. సినిమా బావుండి, నన్ను ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నాకు అవకాశం ఇచ్చిన దర్శకులు రామారావు గారికి థాంక్స్" అని అన్నారు.
దర్శకులు సిహెచ్ రామారావు మాట్లాడుతూ "ఘంటసాల పాట అందరికీ తెలుసు. ఆ పాట ఎంత గొప్పదో తెలుసు. కానీ, ఆయన వ్యక్తిత్వం చాలా కొంతమందికి తెలుసు. కృషితో నాస్తి దుర్భిక్షం, వినయంతో విద్య ప్రకాశిస్తుందని చెప్పడానికి నిలువెత్తు నిదర్శనం ఘంటసాల. ఆయన వ్యక్తిత్వాన్ని, ఆ జీవితాన్ని మా సినిమాలో చెప్పడం జరిగింది. భారతదేశ సినిమా చరిత్రలో ఏ గాయకుడి మీద పూర్తిస్థాయి నిడివి సినిమా రాలేదు. ఆ అవకాశాన్ని నాకు ఇచ్చిన భగవంతుడికి సర్వదా కృతజ్ఞుడిని" అని అన్నారు.
ఘంటసాల వెంకటేశ్వరరావు, సావిత్రి పాత్రల్లో నిజజీవిత దంపతులు కృష్ణ చైతన్య, మృదుల నటించిన 'ఘంటసాల ది గ్రేట్' సినిమాలో సుమన్, సుబ్బరాయ శర్మ, దీక్షితులు మాస్టారు, మాస్టర్ అతులిత్ ఇతర ప్రధాన పాత్రలు పోషించారు.

## సెన్సేషనల్ కాన్సెప్టుతో రాబోతున్న 'ఎమ్4ఎమ్'

మూవీ మేకర్ మోహన్ వడ్లపట్ల దర్శకుడిగా, జో శర్మ (యూఎస్ఏ) హీరోయిన్‌గా తెరకెక్కిన పాన్ ఇండియా మూవీ 'ఎంఫోర్‌ఎం' విడుదలకు ముస్తాబవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ మోహన్ వడ్లపట్ల సినిమా హైలైట్స్ చెప్పారు. వరల్డ్‌వైడ్‌గా అందరికి కనెక్ట్ అయ్యే సబ్జెక్టుతో తెరకెక్కించామని చెప్పారు. 110 ఏళ్ల సినీ చరిత్రలో ఇంతవరకు ఎవరూ తీసుకోని కాన్సెప్ట్‌తో ఈ సినిమా చేసినట్టు తెలిపారు. రాబోయే పదేళ్ల ఈ సినిమా గురించే మాట్లాడుకుంటారనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా డైరెక్టర్ మోహన్ వడ్లపట్ల మాట్లాడుతూ..ఇటీవల 'ఎంఫోర్‌ఎం'మూవీ హిందీ ట్రైలర్ ప్రతిష్టాత్మక గోవా ఫిలిం ఫెస్టివల్‌లో ఇండియన్ మోషన్ పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (ఎమ్‌పిపిఎ) ఆధ్వర్యంలో విడుదల చేయడంతో సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చిందని, అంచనాలు భారీగా పెరిగాయన్నారు. ఎక్సలెంట్ టీంతో సినిమాను ఎంతో అద్భుతంగా పూర్తి చేశామన్నారు. హీరోయిన్ జో శర్మ తన పర్మార్మెన్స్‌తో సినిమాకు హైలైట్‌గా మారిందని డైరెక్టర్ మోహన్ వడ్లపట్ల తెలిపారు. హాలీవుడ్ రేంజ్‌లో తెరకెక్కించామని, కథ, కథనాలను నమ్ముకునే సినిమాను తీశానని చెప్పారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మోహన్ వడ్లపట్ల ఆసక్తికరమైన కాంపిటీషన్ ప్రకటించారు. విడుదలైన ఫస్ట్ డే ఈ సినిమా చూసి ఇందులో కిల్లర్ ఎవరో గెస్ చేస్తే ఒక్కోక్కరికి లక్ష రూపాయలు బహుమతిగా ఇస్తామని ప్రకటించారు.



హీరోయిన్ జో శర్మ మాట్లాడుతూ.. నేను ముందుగా బిగ్ థ్యాంక్స్ చెప్పుకోవాల్సింది మోహన్ వడ్లపట్ల గారికి. నాకు గాడ్‌ఫాదర్ ఆయన. నాకు మంచి అవకాశం ఇచ్చారు. ఈ సినిమా కోసం అమెరికా నుంచి హైదరాబాద్‌కు ఈ ఏడాదే ఆరుసార్లు వచ్చాను. నేను ఇందులో ఇన్విస్టిగేషన్ జర్నలిస్టుగా చేశాను. క్షణక్షణం ఉత్కంఠతో నడిచే ఈ సినిమా.. చూస్తున్నంత సేపు ఊపిరి బిగబెట్టేలా ఉంటుంది. ఇప్పటికే ఈ సినిమా చూసిన వాళ్లందరి ఫీలింగ్ ఇదే. సినిమా బ్లాక్ బస్టర్ అవుతుందన్న నమ్మకం ఉంది.
ఈ సందర్భంగా గోవా తీరంలో హీరోయిన్ జోశర్మ (యుఎస్ఎ) తళుక్కుమంటూ ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'ఎమ్4ఎమ్' మూవీ ట్రైలర్ గోవాలో లాంచ్ చెయ్యడం కొత్త అనుభూతిని ఇచ్చిందని అన్నారు. సీరియల్ కిల్లర్ కాన్సెప్ట్ కొత్తగా ఉందని, చాలాఇంట్రెస్టింగ్‌గా ఉందంటూ ఆనందంవ్యక్తం చేసింది. ఇలాంటి కాన్సెప్ట్ 110 ఏళ్ల సినీ చరిత్రలో ఫస్ట్ టైమ్ అని, తాను ఈ సినిమాలో హీరోయిన్‌గా చేయడం గర్వంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు దర్శకనిర్మాత మోహన్ వడ్లపట్లకు,ఐఎమ్‌పిపిఎ ప్రముఖులకు ఆమె ధన్యవాదాలుతెలిపారు. తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళం భాషలలో తెరకెక్కింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ సిని మాను త్వరలోనే 5 భాషల్లో విడుదల చేయబోతున్నారు.




## రామ్ చరణ్ ఆర్‌సి16లో మున్నాభాయ్ 'దివ్యేందు'

ఆర్‌ఆర్‌ఆర్‌తో గ్లోబల్ సక్సెస్‌ను సాధించి ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను, సినీ ప్రేక్షకులను మెప్పించిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఇప్పుడు తన ఆర్‌సి16 సినిమా షూటింగ్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. తొలి చిత్రం ఉప్పెనతో బ్లాక్ బస్టర్ సాధించి అందరి దృష్టిని ఆకర్షించిన దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ సమర్పణలో ఈ భారీ పాన్ ఇండియా సినిమాను వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి అంచనాలు పెంచుతూ వస్తోన్న ఈ సిని మాను భారీ స్థాయిలో హై టెక్నికల్ వేల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా రూపొందిస్తున్నారు మేకర్స్. తాజాగా ఇప్పుడు బాలీవుడ్ యంగ్ సెన్సేషన్ దివ్యేందు ఇందులో కీలక పాత్రలో అలరించబోతు న్నారు. ఈ సందర్భంగా దర్శకుడు బుచ్చిబాబు దివ్యేందు పాత్రకు సంబంధించి స్పందిస్తూ తనకు ఆర్‌సి16ఎంతో ఇష్టమైన పాత్ర ఇదేనని పేర్కొంటూ తన లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. మెలి తిప్పిన మీసం, రగ్డ్ లుక్‌తో దివ్యేందు సరికొత్త పాత్రలో మెప్పించబోతున్నారని స్పష్టమవుతుంది.



## 'క' బ్లాక్ బస్టర్ ధమాకా ఈవెంట్

త్రిల్లర్ జానర్‌లో ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చి ఘన విజయాన్ని అందుకుంది కిరణ్ అబ్బవరం మూవీ క. ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటించారు. చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మించారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ "క" సినిమాతో తమ ప్రతిభ నిరూపించుకున్నారు. "క" సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేయగా..మలయాళంలో స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫరర్ ఫిలింస్‌పై డిస్ట్రిబ్యూట్ చేశారు. దీపావళి బాక్సాఫీస్ రేసులో విన్నర్‌గా నిలిచిన ఈ సినిమా వరల్డ్ వైడ్ 50 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. "క" బ్లాక్ బస్టర్ ధమాకా ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోదర్శకుడు సుజీత్ మాట్లాడుతూ, మా "క" సినిమాకు థియేటర్స్‌లో వండర్ ఫుల్ రెస్పాన్స్ వచ్చింది. డాల్బీ విజన్ 4కే, అట్మాస్ టెక్నాలజీతో "క" ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ అవుతోంది. డాల్బీలో చూస్తే సీన్స్‌లోని ప్రతి డీటెయిలింగ్ బాగా తెలుస్తుంది. అలాగే అట్మాస్‌లో సౌండ్‌ను క్లియర్‌గా వింటూ దాని థీమ్ ను అర్థం చేసుకుంటారు. ఈ సినిమా విషయంలో మాకు కిరణ్, ప్రొడ్యూసర్ చింతా గోపాలకృష్ణ రెడ్డి ఇచ్చిన సపోర్ట్‌ను మర్చిపోలేం. ఆడియెన్స్‌కు మరోసారి థ్యాంక్స్ చెబుతున్నాం. అన్నారు. దర్శకుడు సందీప్ మాట్లాడుతూ "క" సినిమా టీజర్ రిలీజ్ అయినప్పటి నుంచి ఇప్పటిదాకా మీరు చూపిస్తున్న ఆదరణకు థ్యాంక్స్ చెబుతున్నాం. ఈ సినిమా ఇంత బాగా రావడానికి కారణం కిరణ్ గారు, అలాగే మా ప్రొడ్యూసర్ గారు. గ్రాండ్ రిలీజ్ చేసి సినిమాను అందరికీ రీచ్ చేశారు వంశీ నందిపాటి మా టీమ్‌లోని ప్రతి ఒక్కరూ క సినిమా సక్సెస్‌కు కారణం. డాల్బీ



విజన్ 4కే, అట్మాస్ టెక్నాలజీలో మా మూవీ మరింత ఎఫెక్టివ్ గా మీకు సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. అన్నారు.
హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ పైరసీ అనేది జరగకుండా జాగ్రత్తలు తీసుకుని ప్రతి ఒక్కరి ఇంటికి క సినిమాను చేర్చారు. అలాగే డాల్బీ విజన్ 4కే, అట్మాస్ టెక్నాలజీ నుంచి ఓటీటీలోకి వచ్చిన ఫస్ట్ తెలుగు సినిమా క కావడం విశేషం. అందుకు చాలా సంతోషంగా ఉంది. డాల్బీ విజన్ 4కే, అట్మాస్ టెక్నాలజీలో మా సినిమా మరింత డీటెయిలింగ్ గా సౌండ్, విజువల్స్ మరింతగా ఆకట్టుకుంటాయి. "క" సినిమా సక్సెస్ కు మా ప్రొడ్యూసర్ గోపి గారు, డైరెక్టర్స్ సందీప్, సుజీత్, డిస్ట్రిబ్యూటర్ వంశీ గారు..ఇలా ప్రతి ఒక్కరూ కారణం. అందరికీ కృతజ్ఞతలు చెబుతున్నా. మంచి సినిమా చేస్తే ఆడియెన్స్ ప్రేమను గెల్చుకోవచ్చు అనే ధైర్యాన్ని, నమ్మకాన్ని క సినిమా ఇచ్చింది. అన్నారు.

## కేరళలో '1000 కోట్లు'

మోహన్ లాల్ హీరోగా శ్రీకర్ మూవీ మేకర్స్ పతాకంపై కాసుల రామకృష్ణ (శ్రీధర్), శ్రీకరగుప్త, సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "1000 కోట్లు. గతంలో '100 కోట్లు'వంటి హిట్ చిత్రాన్ని నిర్మించిన కాసుల రామకృష్ణ ప్రస్తుతం "1000 కోట్లు"చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుత ఈ చిత్రం కేరళ లో డబ్బింగ్ జరుపుకుంటుంది.
ఈ సందర్భంగా చిత్ర నిర్మాత కాసుల రామకృష్ణ మాట్లాడుతూ "మలయాళంలో సూపర్ హిట్ అయిన చిత్రాన్ని తెలుగులో 1000 కోట్లు పేరుతో విడుదల చేయుటకు సన్నాహాలు చేస్తున్నాము. మోహన్ లాల్ సరసన కావ్య మాధవన్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఇందులో విశేషమేమిటంటే ప్రముఖ సీనియర్ ఆర్టిస్ట్ నాగ మహేష్ మోహన్‌లాల్‌కు వాయిస్ ఓవర్ ఇస్తున్నారు.ఈ చిత్రానికి ప్రముఖ పీఆర్‌ఓ వీరబాబు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు ముగించుకుని త్వరలో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాం. అని అన్నారు.
మోహన్ లాల్, కావ్య మాధవన్, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: రాతీష్ వేగ, డిఓపి: ప్రదీప్ నాయర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాసింశెట్టి వీరబాబు, నిర్మాతలు: కాసుల శ్రీకర్ గుప్తా, కాసుల రామకృష్ణ, దర్శకత్వం: జోషి.



## 'న్యూ టాలెంట్ రోర్స్' ప్రొడక్షన్ నెం 1 నుంచి వీణారావు ఫస్ట్ దర్శన్ లాంచ్

తెలుగు చిత్రసీమలో విశిష్టమైన నందమూరి వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ, లెజెండరీ ఎన్టీఆర్ మునిమనవడు, హరికృష్ణ మనవడు, దివంగత జానకిరామ్ తనయుడు యంగ్ చాప్ నందమూరి తారక రామారావు ఫిలిమ్స్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ "న్యూ టాలెంట్ రోర్స్" బ్యానర్‌పై యలమంచిలి గీత నిర్మించనున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన నందమూరి తారక రామారావు ఫస్ట్ దర్శన్‌కి వరల్డ్ వైడ్ ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ద్వారా ప్రతిభావంతులైన కూచిపూడి డ్యాన్సర్, తెలుగు అమ్మాయి వీణారావు కథానాయికగా పరిచయం అవుతున్నారు. ఈ రోజు వీణారావు ఫస్ట్ దర్శన్ ని నిర్మాతలు సుప్రియ యార్లగడ్డ, స్వప్న దత్ లాంచ్ చేశారు. అచ్చతెలుగు అందాలరాశి వీణారావు ఫస్ట్ దర్శన్ అందరినీ మెస్మరైజ్ చేసింది. ఫస్ట్ దర్శన్ షో రీల్ లో ట్రెడిషనల్, మోడ్రన్ అవుట్ ఫిట్స్‌లో వీణారావు డిఫరెంట్ బ్యూటీఫుల్ లుక్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి.
కథలు, సన్నివేశాలు, పాత్రలకు అనుగుణంగా నటించి ప్రేక్షకుల్ని రంజింప చేయడంలో తన వంతు నిరంతర కృషి చేస్తానని, తన అభిమాన నటి డాక్టర్ పి భానుమతి రామకృష్ణ గారి సాక్షిగా ప్రమాణం చేశారు వీణారావు. డైరెక్టర్ వైవీఎస్ చౌదరి వద్ద గత 18 నెలల అన్ని విభాగాల్లో శిక్షణ పొందానని సినిమా, నటన పట్ల తన అంకితభావాన్ని తెలియజేశారు వీణారావు.ఈ చిత్రానికి ఆస్కార్‌విజేత ఎమ్ఎమ్ కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. మరొక ఆస్కార్ విజేత చంద్రబోస్ లిరిక్స్ అందిస్తున్నారు. స్టార్ డైలాగ్ రైటర్ సాయి మాధవ్ బుర్రా ఈ భారీ అంచనాల చిత్రానికి డైలాగ్స్ అందిస్తున్నారు.
వీణారావు ఫస్ట్ దర్శన్ ప్రెస్ మీట్ లో డైరెక్టర్ వైవిఎస్ చౌదరి మాట్లాడుతూ,అశ్విని దత్ గారి కాంపౌండ్ లో దాదాపు ఐదేళ్లపాటు ఉన్నాను. నా తొలి సినిమా వారి బ్యానర్‌లోనే చేయాల్సింది. తర్వాత నాకు అన్నపూర్ణలో డైరెక్షన్ ఛాన్స్ వచ్చింది. దత్తుగారు, నాగార్జున గారు ఇద్దరూ నాకు చిరస్మరణీయులు. ఇద్దరు ఫోటోలు నా ఆఫీసులో ఉంటాయి. వారి ఫ్యామిలీస్ నుంచి వచ్చి మహిళా శక్తులుగా ఎదిగిన సుప్రియ, స్వప్న చేతుల మీదుగా నేను కథానాయకగా పరిచయం చేస్తున్న తెలుగు అమ్మాయి వీణారావు ఫస్ట్ లుక్ దర్శన్‌ని లాంచ్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. నాకోసం ఈ వేడుకకి వచ్చిన వారికి ముందుగా ధన్యవాదాలు. మా కథానాయకుడు నందమూరి తారక రామారావు గారి ఫస్ట్ దర్శనకి చాలా వరల్డ్ వైడ్ చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. వీణారావుకి కూడా వరల్డ్ వైడ్ మంచి ప్రశంసలు రావాలని కోరుకుంటున్నాను. వీణా మన తెలుగమ్మాయి. మంచి కూచిపూడి



డ్యాన్సర్. అందాల రాశి. తనకి మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నాను. అన్నగారు నందమూరి తారక రామారావు గారు నాకు స్ఫూర్తి. ఆయన నటించిన యుగంధర్, ఆడపడుచు సినిమాలు ఇదే రోజున రిలీజ్ అయ్యాయి. భానుమతి గారు బహుముఖ ప్రజ్ఞాశాలి. వారిని స్మరించుకుంటూ ఈ రోజున మా కథానాయికని తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేయడం చిరస్మరణీయంగా భావిస్తున్నాను అన్నారు. నిర్మాత స్వప్నదత్ మాట్లాడుతూ.. వీణా మా విజయవాడ అమ్మాయి. చాలా అందంగా కనిపిస్తుంది. తెలుగు అమ్మాయిలు హీరోయిన్స్‌గా రావాల్సిన సమయం ఇది అన్నారు. నిర్మాత సుప్రియ యార్లగడ్డ మాట్లాడుతూ.. వైవీఎస్ చౌదరి గారు అన్నపూర్ణ స్టూడియోస్ నుంచే డైరెక్టర్ గా పరిచయమయ్యారు. ఆ సినిమాతో తాత గారిని డైరెక్టర్ చేశారు. సీతారాముల కళ్యాణం చూతము రారండి. సినిమా చూసిన తర్వాత తాతగారు చాలా హ్యాపీగా ఫీల్ అయ్యారు. వైవీఎస్ చౌదరి గారు కొత్తవారిని పరిచయం చేయడంలో ముందుంటారు. తన కెరీర్‌లో ఎంతోమంది కొత్తవారిని ఇండస్ట్రీకి పరిచయం చేశారు. వీణారావు ఎంతో అదృష్టవంతురాలు. ఇలాంటి లాంచ్ దొరకడం మామూలు విషయం కాదు. వీణా ఎన్నో సినిమాలు చేయాలని కోరుకుంటున్నా. ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్నాను అన్నారు. నిర్మాత యలమంచిలి గీత మాట్లాడుతూ,హీరోయిన్ ఫస్ట్ దర్శన్ ని లాంచ్ చేసిన సుప్రియ, స్వప్న గారికి థాంక్ యూ. మాహీరో ఎలా అయితే ప్రపంచవ్యాప్తంగా హిట్ అయ్యారో మా హీరోయిన్‌ని కూడా మనస్ఫూర్తిగా ఆదరిస్తారని కోరుకుంటున్నాను అన్నారు.

# పోలి పాడ్యమి విశిష్టత



పోలి పాడ్యమి.. కార్తీక అమావాస్య మర్నాడు వచ్చే రోజుని పోలి పాడ్యమి అంటారు. ఈ రోజు నుండి మార్గశిర మాసం ప్రారంభం అవుతుంది. కార్తీక మాసం శివుడిని పూజిస్తే.. మార్గశిర మాసంలో విషుమూర్తిని పూజిస్తారు. పోలి పాడ్యమి రోజున మహిళలు, యువ తులు అరటి డొప్పలలో దీపాలు వెలిగించి.. నీటి కొలనులు, చెరువులు, నదుల్లో పసుపు కుంకుమలతో వదులుతారు. ఇలా ఎందుకు చేస్తారు ? దాని వల్ల కలిగే ఫలితాలేంటో తెలుసుకుందాం.

కార్తీక మాసం పూర్తికాగానే గుర్తొచ్చే కథ పోలి స్వర్గం. ఇంతకీ ఆవిడ ఎవరు ? ఎందుకు పూజిస్తారు ? అంటే ఆసక్తికరమైన కథలు చెప్తుంటారు. ఇది అసలు సిసలైన తెలుగువారి ఆచారం. ఒక ఊరిలో ఒక ఉమ్మడి కుటుంబం ఉండేది. ఆ కుటుంబంలో ఐదుగురు కొడుకులు, కోడళ్లు ఉండేవారు. అందరిలోకెల్లా చిన్నాకోడలైన పోలి అనే మహిళకు చిన్ననాటి నుండి పూజలన్నా, వ్రతాలన్నా ఆసక్తి. కానీ.. ఆమె చూస్తే అత్తగారికి కంటగింపుగా ఉండేది. పూజలు చేయడంలో తనను మించి భక్తురాలు లేరని, ఆచారాలను పాటించే హక్కు తనకే



ఉందన్న అహంభావాన్ని కలిగి ఉండేది. కార్తీక మాసంలో చిన్నకోడలు మినహా.. మిగతా కోడళ్లను కూడా తీసుకుని నదికి బయల్దేరేది. అక్కడ కోడళ్లతో కలిసి నదీ స్నానం చేసి.. దీపాలు వెలిగించి ఇంటికి వచ్చేది. తాను దీపం పెట్టి వచ్చేలోగా చిన్నకోడలు తనకంటే ముందుగా దీపారాధన చేస్తుందేమోనని ఇంట్లో ఉండే పూజా సామానులన్నింటినీ వెంట తీసుకెళ్లేది అత్తగారు. కానీ పోలి దీపం పెట్టకుండా చేసిన ప్రయత్నాలు మాత్రం ఫలించలేదు. పెరటులోని పత్తి చెట్టు నుండి పత్తిని తీసి.. దానితో ఒత్తిని చేసేది పోలి. కవ్వానికి ఉన్న వెన్నను ఆ ఒత్తికి రాసి దీపం వెలిగించేది. ఆ దీపం ఎవరికీ కనిపించకుండా దానిపై ఓ బుట్టను బోర్లించేది. కార్తీక మాసమంతా ఇలా నిర్విఘ్నంగా దీపాలు వెలిగించింది పోలి. ఆఖరిరోజైన అమావాస్య రానే వచ్చింది. ఆరోజు నదీస్నానం చేసి.. దీపారాధన చేసేందుకు బయల్దేరింది అత్తగారు. వెళ్తూ వెళ్తూ పోలికి ఎక్కడలేని పనులన్నీ అప్పజెప్పి.. దీపాలు పెట్టే తీరిక లేకుండా చేసింది. కానీ పోలి ఎప్పటిలాగే ఇంటిపనులన్నీ ముగించుకుని దీపాన్ని వెలిగించింది. భారతదేశంలో భక్తులు అత్యధికంగా సందర్శించే ఆలయాలు ఎన్ని ఆటంకాలు ఎదురైనా నిర్మలమైన భక్తితో అందుబాటులో ఉన్న పూజా సామాగ్రితో తనను పూజించిన పోలి భక్తికి మెచ్చి పుష్పక విమానాన్ని పంపుతారు దేవతలు. ఊరిజనమంతా చూస్తుండగానే పోలి స్వర్గానికి వెళ్లేందుకు ఆ విమానంలో ఎక్కుతుంది. తనకంటే ముందు పోలి స్వర్గానికి వెళ్లడం సహించలేని అహంకారి అత్తగారు.. పోలి కాలు పట్టుకుని కిందికి లాగుతుంది. మిగతా నలుగురు కోడళ్లు ఒకరి కాలు ఒకరు పట్టుకుంటారు. ఆగ్రహించిన దేవతలు పోలితో వారికి పోలిక లేదంటూ కిందికి నెట్టేస్తారు. పోలమ్మ స్వర్గానికి చేరుకుంటుంది. అందుకే మార్గశిర పాడ్యమి నాడు అరటి డొప్పలలో దీపాలు వెలిగించి..పోలిని స్వర్గానికి పంపుతూ నీటిలో వదులుతారు. అలాగే తమకు పసుపు కుంకుమలు ఇవ్వాలని, తమకీ స్వర్గ ప్రాప్తి కలగాలని కోరుకుంటారు. ఇదీ పోలిపాడ్యమి వెనుక ఉన్న నిజమైన కథ. ❑

# పనస తొనలతో లక్షల్లో వ్యాపారం. .

**పెళ్లి, పిల్లలు మహిళ కెరీర్‌కు ఆటంకాలుగా మారతాయనుకుంటారు చాలామంది. కానీ మనసు నిండా తపన, సాధించాలన్న పట్టుదల ఉంటే ఏ శక్తి మహిళలు విజయం సాధించకుండా ఆపలేదని నిరూపించారు 57 ఏళ్ల రాణి పన్ని బాగా చదువుకోవాలి.. వ్యాపారం ప్రారంభించాలనుకున్న ఆమె కలలకు పెళ్లితో ఓ బ్రేక్ పడింది.. పాప పుట్టాక తన ఆలోచనను మరికొన్నాళ్లు వాయిదా వేసింది.** ప్రతిదానికి ఓ సమయం, సందర్భం అంటూ నమ్మిన ఆమె.. పాప కాస్త పెద్దవై, కుటుంబ బాధ్యతలన్నీ తీరిపోయాక వ్యాపారంలోకి అడుగు పెట్టింది. చిన్నతనంలో తానెంతో ఇష్టపడిన పనస పండ్లతోనే విభిన్న ఉత్పత్తులు తయారుచేస్తూ లక్షలు ఆర్జిస్తోంది. ఆమె స్ఫూర్తిదాయక వ్యాపార ప్రయాణం ఎలా సాగిందో మనమూ తెలుసుకుందాం..

**ఆ చిప్స్ ఎంతో టేస్ట్ !......**రాణిది కేరళలోని ఇడుక్కి, ఆమెది వ్యవసాయాధారిత కుటుంబం తన ఇంటి వెనకాల ఉన్న ఐదెకరాల పొలంలో యాలకుల పంట పండించేవారు ఆమె తల్లిదండ్రులు. ఇదే పొలంలో మధ్యమధ్యలో పనస చెట్లను కూడా పెంచేవారు. అయితే ఒక్కో చెట్టుకు పదుల సంఖ్యలో కాయలు వాటిని మార్కెట్లో అమ్మగా మిగిలిన కాయల్ని వృథాగా పడేసేవారు. అప్పుడు వాటి విలువ ఆమెకు తెలియలేదు. కానీ ఈ పండ్లతో తన తల్లి తయారుచేసే స్నాక్స్ మాత్రం చిన్నప్పుడు. లొట్టలేసుకొని మరీ తినేదన్నని చెబుతోంది రాణి.స్కూల్ నుంచి ఇంటికొచ్చేసరికి మా అమ్మ పనస పండ్లతో కుంబిలప్పం, ఇతర ప్రత్యేక వంటకాలు, స్నాక్స్ తయారుచేసి పెట్టేది. ఇక వీటితో తయారుచేసిన చిప్స్ ఎంతో రుచిగా ఉండేవి. ఇలా అమ్మ చేసిన వంటకాలు రుచి చూశాకే.. పనసతో ఇన్ని వెరైటీలు చేసిన విషయం నాకు అర్థమైంది. ఆసక్తితో కొన్ని పనస స్నాక్స్ వంటకాలు అమ్మ దగ్గర్నుంచి నేర్చుకున్నా" అంటూ చెప్పుకొచ్చింది

**ఆ ప్రోగ్రామ్‌తో ఆలోచన !...** అయితే ఉన్నత చదువులు చదివి... వ్యాపారం ప్రారంభించాలనేది రాణి కెరీర్ లక్ష్యం, కానీ డిగ్రీలో ఉండగానే తనకు పెళ్లి చేయడంతో చదువు మధ్యలోనే ఆపేయాల్సి వచ్చిందామె. ఆపై వ్యాపార ఆలోచన మూలన పడింది. ఇక పాప పుట్టాక ఇంటి పనులు, పాప బాధ్యతలతోనే సమయం సరిపోయేదామెకు. ఇంత ప్రస్తుతం ఉన్నా వ్యాపార ఆలోచన మాత్రం పూర్తిగా పక్కన పెట్టేయలేదామె. పాప కాస్త ఎదిగి స్కూలుకెళ్లే వయసొచ్చాక.. ఇంటి బాధ్యతలన్నీ గాడిన పడ్డాక దృష్టి పెట్టింది రాణి. ఈ ఏర్పాటునే ఓసారి, మహిళా సాధికారత కోసం కేరళ ప్రభుత్వం నిర్వహించే 'కుటుంబ శ్రీ' అనే కార్యక్రమానికి హాజరైందామె. పెద్దయ్యాక వ్యాపార రంగంలోనే స్థిరపడాలనుకున్నా.. కానీ ఏ వ్యాపారం చేయాలో నాకు స్పష్టత లేదు. కుటుంబ శ్రీ హాజరైయ్యాకే ఈ విషయంలో స్పష్టత వచ్చింది. ఆసక్తి



ఉన్న వ్యాపార ఎంపిక ఇప్పుడే ఇందులో రాణించడం సులువవుతుందని, అప్పుడే విజయం సాధించగలమని ఈ వర్క్ షాప్‌లో నిపుణులు సూచించారు. దాంతో నాకు మా పెరట్లో పండే పనస పండ్లే గుర్తొచ్చాయి. దీనికి తోడు ఇంట్లో ఫుడ్ డ్రయర్/చిప్స్ తయారుచేసే మెషీన్ కూడా ఉంది. ఈ కోరికనే పనస పండ్లతో చిప్స్ తయారుచేస్తే ప్రారంభించాలనుకున్నా.. వర్క్‌షాప్‌లో నిపుణులు ఇచ్చిన వ్యాపార మెలకువలు, నైపుణ్యాలు ఒంటబట్టించుకున్నా. ఈ స్కిల్స్‌లోనే 2017లో 'ఈడెన్ జాకూట్ ప్రొడక్ట్స్' పేరుతో వ్యాపారం ప్రారంభించా.' అంటోంది రాణి.

**ఎన్నెన్నో ఉత్పత్తులు .....** మొదట తన ఇంటి పక్కన ఉండే షెడ్డులో పనస చిప్స్ తయారుచేయడం ప్రారంభించింది. రాణి ఈ ప్రొడక్ట్‌కి తన కుటుంబ సభ్యులు, స్నేహితుల నుంచి మంచి స్పందన రావడంతో మరిన్ని ఉత్పత్తులు తయారుచేయాలనుకుందామె. ఈ కోరికనే పనస తొనలతో ఒరుగులు, పొడి, వాటి గింజల్ని ఎండబెట్టడం, వాటినీ పొడిచేయడం, ఎక్కువ కాలం నిల్వ ఉండేలా పనస గుజ్జు, పనస తొనల ముక్కలు.. ఇలా ఒక్కో ఉత్పత్తి ఉత్పత్తులకు పరిచయం చేస్తూ ముందుకు సాగింది రాణి. ఇలా ఈ ఉత్పత్తులను నేరుగా వంటకాల్లో భాగం చేసుకోవచ్చు.'ఒకప్పుడు పనస పండ్లను ఎలా ఉపయోగించుకోవాలో తెలియక వృథా చేసేవాళ్లం. కానీ అవే ఇప్పుడు లక్షలు సంపాదించి పెడుతున్నాయి. మా పెరట్లో పండే పనస పండ్లతో పాటు ఇక్కడి రైతుల దగ్గర్నుంచీ వీటిని కొనుగోలు చేస్తున్నాను. ప్రస్తుతం నా వ్యాపారంలో స్థానిక మహిళల్ని భాగం చేశాను. ఇలా మా వద్ద 10 మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. మేము తయారు చేసే వస్తువులను ఇక్కడి సూపర్ మార్కెట్లలో, స్థానిక స్టోర్లలో అందుబాటులో ఉంచాము. అయితే త్వరలోనే వెబ్‌సైట్‌నూ ప్రారంభించబోతున్నా. ఆపై ఆన్‌లైన్‌లో మా ఉత్పత్తులను విక్రయిస్తా.. అంటోన్న రాణి తన వ్యాపారంలో ప్రస్తుతం సుమారు రూ.8 లక్షల ఆదాయాన్ని ఆర్జిస్తోంది.

**పనిలోనే ఆనందం!.** తపన, పట్టుదలతో వ్యాపారంలో రాణిస్తున్న రాణి..తనకు పనిలోనే ఆనందం దొరుకు తుందని, ఇదే ఇంటినికెరీర్ని సమన్వయం చేసుకునే శక్తినిస్తుందని అంటోంది. మాది వ్యవసాయాధారిత కుటుంబం కావడంతో చిన్నతనం నుంచే నేను కష్టపడి పనిచేసేదాన్ని. ఉదయం 5 గంటలకే నిద్ర లేచి అమ్మకు ఇంటి పనుల్లో సహాయం చేసి స్కూలుకు వెళ్లేదాన్ని. ఇలా పనుల్ని సమన్వయం చేసుకోవడం నాకు చిన్నతనం నుంచే అలవడింది. చేసిన పనిలోనే ఒక ఆనందం నచ్చుతుంది. ఇదే ఎలాంటి ఒత్తిళ్ల మానసిక ప్రశాంతతను అందిస్తుంది. ఇప్పటివకీ మహిళలంటే సమాజంలో ఒక రకమైన చిన్న చూపు ఉంది. వ్యాపారం చేస్తామంటే నీ వల్ల అవుతుందా? అని నిరుత్సా పరిచే వారే ఎక్కువ మంది ఉన్నారు. అలాంటి వాళ్లకు కనువిప్పు కలిగేలా చేయాలంటే. కష్టపడి పనిచేయమొక్కటే మార్గం! అంటూ ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తల్లో స్ఫూర్తి నింపుతోంది రాణి. మరోవైపు తోటి మమిళల్నీ తమకు నచ్చిన రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తోన్న ఆమె.. గతంలో 'కర్షక శ్రీ' అవార్డు కూడా అందుకుంది. ❑

## పల్లీల పకోడి



ఒక కప్పు, బియ్యపు పిండి: పావు కప్పు, శనగపిండి: పావుకప్పు, కారం: ఒక టీస్పూన్, చాట్ మసాలా: అర టీస్పూన్, గరం మసాలా: అర టీస్పూన్, ఉప్పు: తగినంత, నిమ్మరసం: ఒక టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం:** ఒక గిన్నెలో పల్లీలు, బియ్యపు పిండి, శనగ పిండి, కారం, చాట్ మసాలా, గరం మసాలా, ఉప్పు, నిమ్మరసం వేసి బాగా కలపాలి. కొద్దికొద్దిగా నీళ్లు చల్లుకుని పల్లీలకు పిండి బాగా పట్టేలా గట్టిగానే కలుపుకోవాలి.

స్టవ్‌మీద కడాయి పెట్టి, వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడయ్యాక పిండితో ఉన్న పల్లీలను విడివిడిగా వేస్తూ దోరగా కాల్చుకుంటే కరకరలాడే పల్లీల పకోడి సిద్ధం. ❑

# దంతాలకు షుగర్

దంతాలకు షుగర్ ఎటాక్ ముఖ నిర్మాణంలో దంతాలు కీలకం. ఆహారం నమలడానికి మాత్రమే కాకుండా దంతాలు మనిషి ఆరోగ్య నిర్వహణలో ప్రధాన పాత్ర పోషిస్తాయని చాలామందికి తెలియదు. పంటినొప్పి వస్తే కనీసం మంచినీరు కూడా తాగలేని పరిస్థితి తలెత్తుతుంది. అయితే, దంత సమస్యలను నిర్లక్ష్యం చేస్తే అవి మన ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. ఇక కొన్ని రకాలైన వ్యాధులు శరీరంతోపాటు మన దంతాలపైనా దుష్ప్రభావం చూపు తాయి. వాటిలో ముఖ్యమైంది మధు మేహం. మామూలుగా అయితే డయాబెటిస్ కిడ్నీలు, గుండె తదితర అవయవాలపై ప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తుంటారు. అలాంటిది డయాబెటిస్ దంతాలపై ఎలా ప్రభావం చూపుతుంది? దానివల్ల తలెత్తే ఇతర అనారోగ్య సమస్యల గురించి తెలుసుకుందాం.

మధుమేహం జీవనశైలి వ్యాధి. రక్తంలో చక్కెర స్థాయులు పెరిగిపోవడమే డయాబెటిస్. అయితే మధుమేహం అదుపులో లేకపోతే అది రోగి శరీరంలోని వివిధ అవయవాలపై ప్రభావం చూపుతుంది. వీటిలో దంతాలు కూడా ఉండటం గమనార్హం. షుగర్ వల్ల దంతాలు ప్రత్యక్షంగా దెబ్బతినవు. చిగుళ్ల వ్యాధులు అధికంగా వస్తాయి. చిగుళ్లలో ఇన్ఫెక్షన్ ఏర్పడి అవి వాపునకు గురవుతాయి. దీన్ని నిర్లక్ష్యం చేస్తే చిగుళ్లలో ఇన్ఫెక్షన్ పెరిగిపోయి దంతాల చుట్టూ ఉండే దవడ ఎముక క్రమంగా కోతకు లోనవుతుంది. దవడ ఎముక విరిగిపోవడం వల్ల దంతాలు వదులైపోతాయి. కొన్ని రోజుల తర్వాత ఊడిపోతాయి.

ఏ రకమైనా ముప్పు తప్పదుసాధారణంగా డయాబెటిస్ టైప్1, టైప్2 అని రెండు రకాలు. టైప్1 డయాబెటిస్ రోగుల్లో జన్యుపరంగానే ఇన్సులిన్ ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. టైప్1 జువెనైల్ డయాబెటిస్ (బాల్యంలోనే మధుమేహం) రోగుల్లో 20 ఏళ్ల లోపే మోలార్ (నమిలే) దంతాలు ఊగిపోతాయి. అంటే ఎవరిలోనైనా నాలుగు మోలార్ దంతాలు వదులైతే వారిని టైప్1 డయాబెటిస్ రోగులుగా పరిగణిస్తారు. ఇక టైప్2 రోగుల్లో ఇన్సులిన్ ఉత్పత్తి బాగానే ఉన్నప్పటికీ అది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించలేదు. ❑

## చెలి చిట్కా

◆ ఉదయాన్నే అరటి పండు తినుట వలన సుఖ విరోచనం అవుతుంది.

◆ అరటి పండుగుజ్జు పంచదార తేనె కలిపితింటే గుంఒడెదడ తగ్గును.

# పండ్లతో పళ్ల చెట్టు

పండ్లతో పండ్ల చెట్టు
జామ, సపోటా, మామిడి.. ఇలా ఏ చెట్టుకు ఆ పండు కాయడం మామూలు. కానీ ఒక చెట్టుకు రకరకాల పండ్లు కాస్తే.. తినుబండారాలు కూడా కోసుకోవడానికి వీలుగా చెట్లకు ఉంటే వావ్ అనిపించే ఆ ఊహను వాస్తవం చేస్తే..ఇదిలో ఇలా ఉన్నాయి. మనం కూడా ట్రై చేద్దామా మరి!


















# డీ హైడ్రేషన్‌ను ఢీ కొందాం !

నీరు జీవనాధారం. మనిషి బతకాలంటే.. నీరు తాగడం చాలా అవసరం. అయితే, అప్పుడప్పుడూ మనం తీసుకునే ద్రవాల కన్నా.. మన శరీరం ఎక్కువ మోతాదులో ద్రవాలను కోల్పోతుంది. అప్పుడు బాడీ డీహైడ్రేట్ అవుతుంది. సరిపడా నీరు తాగకపోవడం, శరీరం ఎక్కువగా నీటిని కోల్పోవడం వల్ల ఈ సమస్య ఎదురవుతుంది. పెద్దవాళ్లలో ఈ సమస్య అధికంగా కనిపిస్తుంది.



సాధారణంగానే వయసు పెరిగేకొద్దీ శరీరంలో నీటి నిల్వలు తగ్గుతుంటాయి. దాహం వేయడం కూడా తగ్గుతుంది. శరీరానికి నీరు అవసరం ఉన్నా.. వారిలో దాహం వేయదు. దాంతో పెద్దవాళ్లు నీటిని తక్కువగా తీసుకుంటారు. ఇది డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది.

2. వయసు పెరిగేకొద్దీ మూత్రపిండాల సామర్థం కూడా తగ్గిపోతుంది. దీని ప్రభావం వల్ల మూత్ర విసర్జన సమయంలో ఎక్కువ నీటిని కోల్పోవాల్సి వస్తుంది.

3 బీపీ, షుగర్‌లాంటి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రతిరోజూ మందులు వేసుకోవాల్సి రావడం వల్ల మూత్ర విసర్జన ఎక్కువవుతుంది. దీంతో శరీరంలో నీటినష్టం భారీగా ఉంటుంది.

నివారణ: పెద్దవాళ్లు డీహైడ్రేషన్‌కు గురైతే.. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావొచ్చు. నిర్లక్ష్యంగా ఉంటే.. కాలేయం, మూత్రపిండాలు, గుండె తదితర అవయవాలపై ప్రభావం పడుతుంది. ఇలాంటి సమస్యలు ఎదురుకావొద్దంటే.. తరచూ నీళ్లు తీసుకుంటూ ఉండాలి. దాహం వేయకున్నా.. గంటగంటకూ నీళ్లు తాగడం

# ఆర్థిక అక్షరాస్యతా అవసరమే!

**తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుతోపాటు ఆటలు, పాటలు..** ఇలా వారికి ఆసక్తి ఉన్నవాటిపై శిక్షణ ఇప్పిస్తుంటారు. కానీ, ఆర్థికపరమైన అంశాల గురించి ఎక్కువగా చర్చించరు. వాటిపైన పిల్లలకు అవగాహన కల్పించరు. కొందరైతే.. పిల్లలు అడిగినంత డబ్బులు ఇచ్చేస్తుంటారు. మరికొందరు పిల్లల చేతికి చిల్లిగవ్వ కూడా ఇవ్వకుండా పెంచుతుంటారు. ఈ రెండు పద్ధతులూ సరైనవి కావు. ఇలా చేయడం వల్ల పిల్లలకు డబ్బు విలువ తెలియకుండా పోతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. పెద్దయ్యాక వారు ఆర్థిక ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో పిల్లలకు ఆర్థిక అక్షరాస్యత అత్యవసరమని సూచిస్తున్నారు.



అర్థం చేసుకోండి: డబ్బు సంపాదించడం (ఆదాయం), పొదుపు, ఖర్చు, పెట్టు బడి.. ఆర్థిక నిర్వహణలో ప్రాథమికాంశాలు. ముందుగా మీ పిల్లలకు ఈ విషయాలపై పూర్తిగా అవగాహన కల్పించాలి.

**ఆదాయం:** పిల్లల ప్రధాన ఆదాయ మార్గాలు.. పాకెట్ మనీ, బహుమతులే! కొందరు టీనేజర్లు పార్ట్‌టైమ్ ఉద్యోగం ద్వారా ఎంతో కొంత సంపాదిస్తూ ఉంటారు. అయితే, ఆ డబ్బు ఎక్కడినుంచి వచ్చిందో పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలి. ఆ డబ్బులను సమర్థంగా నిర్వహించడంలో సాయపడాలి.

**ఖర్చు:** తమ చేతికి వచ్చిన డబ్బును ఏయే వస్తువులపై ఖర్చు చేయాలో పిల్లలకు అవగాహన కల్పించాలి. అవసరం లేనివి కొనుగోలు చేయడం వల్ల డబ్బు ఎలా వృథా అవుతుందో వారికి తెలిసేలా చేయాలి. ఇందుకోసం ఇంట్లో పనికిరాకుండా ఉన్న వస్తువులు, వాటి ఖరీదు, అవి కొనకుండా ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలను విడమర్చి చెప్పాలి. పొదుపు: స్నేహితులకు గిఫ్ట్ ఇవ్వడానికి, తమకు కావాల్సిన వస్తువులను కొనుగోలు చేసుకోవడానికి పాకెట్ మనీలో పొదుపు చేసిన డబ్బులనే వాడుకోమని చెప్పండి. దీనివల్ల వారిలో పొదుపు చేయడం అలవాటుగా మారుతుంది.

**మదుపు:** మీ పిల్లల దగ్గర ఎక్కువ మొత్తంలో డబ్బులు పోగైతే.. వాటిని చిన్న మొత్తాలుగా మదుపు చేయించండి. లేదా మీ అవసరాల కోసం తీసుకొని.. రెండుమూడు నెలల తర్వాత ఇంకొంత డబ్బు కలిపి పిల్లలకు తిరిగివ్వండి. పెట్టుబడి పెట్టడం ద్వారా కలిగే ప్రయోజనాలను వారు ప్రత్యక్షంగా అనుభవించాలి. అప్పుడే.. వారికి మదుపు విలువ తెలిసొస్తుంది. ❑

# తీపి తినాలనుందా..

ఒక్కోసారి ఏదైనా స్వీట్ తింటే బాగుండు అనిపిస్తుంది. మరికొన్ని సార్లేమో ఎలాగైనా సరే తీపి తినాల్సిందేనని గట్టిగా నిర్ణయించుకుంటాం. ఇలాంటి స్వీట్ క్రేవింగ్‌ను అదుపులో పెట్టుకోకపోతే కోరి అనారోగ్యాలను ఆహ్వానించిన వాళ్లమవుతాం. మరి ఏం చేయాలం టారా... బాగా తీపి తినాలనిపించినప్పుడు పండ్లు తినడం మంచిది. వీటిలోని పోషకాలు ఆరోగ్యానికీ మేలు చేస్తాయి. ఎక్కువగా ఉండే పీచు పదార్థం అధిక బరువు నియంత్రణకూ తోడ్పడుతుంది.

◆. చిరుధాన్యాలతో తయారుచేసిన మిఠాయిలు ఇప్పుడు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయి. వీటిని ఉపయోగించే శరీరానికి తగిన పోషకాలూ అందుతాయి.

◆.చిలగడదుంపలను బెల్లంతో ఉడికించి తీసుకున్నా తీపి తిన్న అనుభూతే కలుగుతుంది.

◆. సహజసిద్ధమైన తీపితో నిండిన ఖర్జూరాలనూ హాయిగా ఆరగించొచ్చు. ఇవి రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

◆ పాలల్లో రెండు, మూడు రకాల పండ్లను కలిపి స్మూతీ చేసుకుని తాగినా స్వీట్ క్రేవింగ్స్ తగ్గు తాయి.

◆డ్రైఫ్రూట్స్‌ను తీసుకున్నా తీపి తిన్న అనుభూతిని పొందొచ్చు. ❑



ఆట



## హాకీ టోర్నీలో భారత్ దూకుడు

**ఢిల్లీ:** ఆసియా కప్ జూనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ జట్టు దూసుకెళ్లింది. గత రెండు మ్యాచ్‌ల్లో విజయాలు సాధించిన భారత్ జట్టు మస్కట్‌లో మ్యాచ్‌లో 16-0 గోల్స్ తేడాతో చైనీస్ తైపీ జట్టును చిత్తు చేసింది. గ్రూప్ ఎలో భాగంగా జరిగిన పోరులో యువ భారత్ సంపూర్ణ ఆధిపత్యం కనపర్చింది. భారత్ తరపున ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దిల్ రాజ్ సింగ్ 17వ నిముషం, 40వ నిముషం, 45వ నిముషం, 57 నిముషాల్లో నాలుగు గోల్స్‌తో చెలరేగగా, రోషన కుజుర్ 23వ నిముషం, 32వ నిముషం, 42వ నిముషాల్లో, సౌరభ్ ఆనంద్ కుషోవహా 20వ నిముషం, 29వ నిముషం, 58వ నిముషాల్లో చెరో మూడు గోల్స్‌తో అదరగొట్టారు. అర్ష్ దీప్ సింగ్ 37వ నిముషం, 44వ నిముషంలో రెండు గోల్స్ చేయగా, యోగేంబర్ రావత్ 7వ నిముషంలో, ప్రియోబర్తా 31వ నిముషంలో, శార్దానంద్ తివారి 39వ నిముషంలో, అర్జీత్ సింగ్ హుందల్ 54వ నిముషంలో ఒక్కో గోల్ నమోదు చేశారు. మ్యాచ్ ప్రారంభమైన 7వ నిముషంలో రావత్ తొలి గోల్ సాధించిఇ జట్టుకు మంచి ఆరంభం ఇవ్వగా, ఇక అక్కడి నుండి భారత్ ఆటగాళ్లు వరుస గోల్స్‌తో విజృంభించారు. ప్రత్యర్థి డిఫెన్స్‌ను కకావికలం చేస్తూ గోల్స్ వర్షం కురిపించారు. గ్రూప్ దశలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన భారత్ 9 పాయింట్లు ఖాతాలో వేసుకుని మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సెమీస్ బెర్త్ ఖరారు చేసుకుంది. ఇక ఈ నెల 3వ తేదీన సెమీ ఫైనల్స్ జరుగనున్నాయి..గతంలో ఆసియా జూనియర్ హాకీ టోర్నీలో భారత్ 4 సార్లు విజేతగా నిలిచింది.



## ఫుట్‌బాల్ లీగ్‌లో... హైదరాబాద్ పరాజయం

### ముంబయి సిటీ క్లబ్ చేతిలో ఓటమి

**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)-2024లో హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. లీగ్‌లో భాగంగా ముంబైలో జరిగిన పోరులో హైదరాబాద్ జట్టు 0-1 గోల్ తేడాతే ముంబై సిటీ ఫుట్‌బాల్ క్లబ్ చేతిలో ఓటమి పాలైంది. ముంబై జట్టు తరపున మెహతాబ్ సింగ్ 29వ నిముషంలో ఏకైక గోల్ చేశాడు. మ్యాచ్‌లో ముంబై జట్టు హైదరాబాద్ గోల్ పోస్ట్‌పై 4 షాట్లు బాదగా, అందులో ఒకటి లక్ష్యాన్ని చేరింది. ఇక హైదరాబాద్ మూడు ప్రయత్నాలు చేసిన ఖాతా తెరవలేకపోయింది. 55 శాతం బంతిని తమ ఆధీనంలో ఉంచుకున్న ముంబై చివరకు విజేతగా నిలిచింది. తాజా సీజన్‌లో 9 మ్యాచ్‌లు ఆడిన హైదరాబాద్ జట్లు వాటిలో 2 విజయాలు, ఒక డ్రా, 6 పరాజయాలతో 7 పాయింట్లు ఖాతాలో వేసుకుని పాయింట్ల పట్టికలో 11వ స్థానంలో ఉంది. ఇక ముంబై జట్టు 9 మ్యాచ్‌ల్లో 3 విజయాలు, 4 డ్రాలు, 2 పరాజయాలతో 13 పాయింట్లు సాధించి పట్టికలో 6వ స్థానంలో కొనసాగుతోంది. కాగా మరో మ్యాచ్‌లో మోహన్ బగాన్ జట్టు 1-0 గోల్స్ తేడాతో చెన్నైనయిన్ ఫుట్‌బాల్ క్లబ్‌పై గెలుపొందిండి. మోహన్ బగాన్ తరపున జాసన్ కమింగ్స్ 86వ నిముషంలో ఏకైక గోలన సాధించాడు. ఆడిన 9 మ్యాచ్‌ల్లో ఆరో విజయం ఖాతాలో వేసుకున్న బగాన్ జట్టు 20 పాయింట్లతో పట్టికలో అగ్ర స్థానంలో నిలిచింది. హైదరాబాదన జట్టు తమ తదుపరి మ్యాచ్‌ను ఈ నెల 4వ తేదీన గోవా ఫుట్‌బాల్ క్లబ్‌తో తలపడనుంది.

## ఛాంపియన్‌గా సింధు

### సింగిల్స్ ఫైనల్స్‌లో లక్ష్యసేన్ గెలుపు

### మహిళల డబుల్స్‌లో గాయత్రి, ట్రీసా జోడీకి టైటిల్

**ఢిల్లీ:** సయ్యద్ మోదీ అంతర్జాతీయ సూపర్ 300 టోర్నీలో భారత్ క్రీడాకారులు అదగొట్టారు. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు, పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్, మహిళల డబుల్స్‌లో గాయత్రి గోపీ చంద్-ట్రీసా జాలీ జోడీ టైటిల్స్‌ను దక్కించుకున్నారు. సింగిల్స్‌లో భారత అగ్రశ్రేణి షట్లర్ పి.వి.సింధు ఛాంపియన్‌గా నిలిచింది. టోర్నీలో భాగంగా ఆదివారం జరిగిన ఫైనల్స్‌లో చైనాకు చెందిన వు లియోతో తలపడ్డ సింధు 21-14, 21-16 తేడాతో నెగ్గింది. తుదిపోరులో జోరు ప్రదర్శించిన సింధు వరుస సెట్లలో నెగ్గి టైటిల్ దక్కించుకుంది. అంతకుముందు సింధు సెమీ ఫైనల్లో భారత్‌కే చెందిన 17 ఏళ్ల ఉన్నతి హుడాపై విజయం సాధించింది. హుడాపై సింధు 21-12, 21-9తో తేడాతో నెగ్గింది. కాగా, కెరీర్‌లో సయ్యద్ మోదీ టైటిల్ నెగ్గడం సింధుకు ఇది మూడోసారి. ఇదివరకు ఆమె 2017, 2022 టైటిల్ గెలుపొందింది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ కూడా ఫైనల్‌లో గెలుపొందాడు. సింగపూర్‌కు చెందిన జియా హెంగ్ జేసన్ తేపై 216, 217తో విజయం సాధించాడు. మహిళల డబుల్స్‌లో గాయత్రి గోపీచంద్ ట్రీసా జాలీ జోడీ అదరగొట్టింది. ఫైనల్‌లో 21-18, 21-11 తేడాతో చైనాకు చెందిన జోడీ బావో లి జింగ్, లీ కియాన్‌పై వరుస గేమ్‌ల విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. గాయత్రి ట్రీసా జోడీకిది తొలి సూపర్ 300 టైటిల్ కావడం విశేషం. ఈ టోర్నీలో టైటిల్‌ను గెలిచిన తొలి భారత మహిళల డబుల్స్ జోడీగా రికార్డు సృష్టించింది. ఈ జోడీ 2022 ఎడిషన్‌లో రన్నరప్‌గా నిలిచింది. కాగా మిక్స్‌డ్ డబుల్స్, పురుషుల డబుల్స్‌లో భారత్‌కు నిరాశ ఎదురైంది. మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో అయిదో సీడ్ తనీషా ధ్రువ్ 2118, 1421, 821తో డెచాపోల్, డెచాపోల్ (థాయ్‌లాండ్) చేతిలో ఓడారు. పురుషుల డబుల్స్ ఫైనల్‌లో పృథ్వీ ప్రతీక్ జోడీ పోరాడింది. 71 నిమిషాలపాటు సాగిన టైటిల్ పోరులో 1421, 2119, 1721తో హువాంగ్ డి, లియు యాంగ్ (చైనా) ద్వయం భారత జోడీపై విజయం సాధించింది.









## ఉత్కంఠగా డబ్ల్యూటిసి ఫైనల్

### టాప్2 నుంచి ఆస్ట్రేలియా ఔట్

### టీమిండియా ప్లేస్!

**ఢిల్లీ:** ఆ ప్రపంచటెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25ఫైనల్‌రేసు ఉత్కంఠగా మారింది. భారత్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, శ్రీలంక, న్యూజిలాండ్‌లు ఫైనల్ రేసులో ప్రధాన పోటీదారులుగా నిలిచాయి. తాజాగా పెర్త్ టెస్టులో ఆస్ట్రేలియాను ఓడించిపాయింట్ల పట్టికలో టీమిండియా మొదటి స్థానంలో నిలిచింది. అయితే ఇప్పుడు ఆస్ట్రేలియాకు మరో పెద్ద దెబ్బ తగిలింది. ఇప్పుడు ఆ జట్టు టాప్-2 ప్లేస్ నుంచి కిందకు పడిపోయింది. దర్బన్‌లోని కింగ్స్‌మీడ్‌లో దక్షిణాఫ్రికా-శ్రీలంక మధ్య రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా మొదటి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు 233 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో 2023-25 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లపట్టికలో భారీమార్పులుచోటు చేసుకున్నాయి. శ్రీలంక జట్టు ప్రస్తుతం దక్షిణాఫ్రికా పర్యటనలో ఉంది. ఇరు జట్ల మధ్య 2 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జరుగుతోంది. సిరీస్‌లో మొదటి మ్యాచ్ కింగ్స్‌మీడ్ డెర్బీలో జరిగింది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు 233 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో దక్షిణాఫ్రికా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికను పూర్తిగా మార్చేసింది. దక్షిణాఫ్రికా జట్టు మొత్తం 9 మ్యాచ్‌ల్లో 5 విజయాలు, 3 ఓటములతో రెండో స్థానంలో నిలిచింది. ఆ జట్టు విజయాల శాతం పాయింట్లు ఇప్పుడు 59.25గా మారింది. దీంతో ఆస్ట్రేలియా జట్టు ఫైనల్ రేసులో వెనుకబడింది. మరోవైపు శ్రీలంక జట్టు 3వ స్థానం నుంచి 5వ స్థానానికి పడిపోయింది. 10 టెస్టు మ్యాచ్‌ల్లో ఆ జట్టుకు ఇది 5వ ఓటమి. లంక జట్టు విజయాల శాతం 50.00గా ఉంది. ఇది అంతకుముందు 55.56. దీంతో పాటు 15 మ్యాచుల్లో 9 విజయాలతో 61.11 శాతం పాయింట్లతో టీమ్ ఇండియా అగ్రస్థానంలో కొనసాగుతోంది. అయితే ఆస్ట్రేలియా జట్టు 13 మ్యాచ్‌ల్లో 8 విజయాలు సాధించి 57.69 శాతం పాయింట్లతో మూడో స్థానానికి పడిపోయింది. ఇక మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 191 పరుగులకు ఆలౌటైంది. దీనికి సమాధానంగా శ్రీలంక జట్టు ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 13.5 ఓవర్లు మాత్రమే ఆడి 42 పరుగులకే కుప్పకూలింది. దీని తర్వాత, దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేసి 5 వికెట్ల నష్టానికి 366 పరుగులు చేసి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. తద్వారా శ్రీలంకకు మ్యాచ్‌లో 516 పరుగుల విజయ లక్ష్యాన్ని ఉంచింది. అయితే దానికి సమాధానంగా శ్రీలంక జట్టు 282 పరుగులకే ఆలౌట్ అయి 233 పరుగుల తేడాతో ఓడిపోయింది. అంటే ఇప్పుడు దక్షిణాఫ్రికాకు టీమిండియాను అధిగమించే అవకాశం దక్కబోతోంది. ఇలాంటి పరిస్థితుల్లో అడిలైడ్ టెస్టులో టీమిండియా ఎలాగైనా గెలవాల్సిందే.

## ఐసిసి అధ్యక్షుడిగా జై షా బాధ్యతలు



**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) చైర్మన్‌గా జై షా బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయాన్ని ఐసీసీ ఆదివారం ప్రకటించింది. ఈ ఏడాది ఆగస్టులో ఆయన ఐసీసీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైయారు. ఇంతకు ముందు వరకూ ఐసీసీ చైర్మన్ గ్రెగ్ బార్క్లే పని చేసి నాలుగు సంవత్సరాల పాటు అధ్యక్షుడిగా కొనసాగారు. జై షా రెండేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగుతారు. ఇప్పటి వరకూ ఆయన భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) కార్యదర్శిగా పని చేశారు ఆయన పదవీ కాలం ముగియడంతో ఐసీసీ అధ్యక్షుడిగా జై షాను ఎంపిక చేశారు. కాగా ఐసీసీకు ఇంతకు ముందు దివంగత జగ్‌మోహన్ దాల్మియా, శరద్ పవార్, శశాంక్ మనోహర్, పారిశ్రామికవేత్త ఎన్ శ్రీనివాసన్ ఐసీసీ అధ్యక్షులుగా పని చేశారు. ఇక ఐసీసీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జై షా ముందు సవాళ్లు ఉన్నాయి. దాయాది దేశం పాక్ వేదికగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉంది. ఈ ట్రోఫీ కోసం జట్టును పాక్‌కు పంపేది లేదని భారత్ స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఐసీసీ చైర్మన్‌గా ఆయన వ్యవహరించనున్నారు. హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు ఆ దేశాన్ని ఒప్పిండం షా ముందున్న పెద్ద సవాల్‌గా మారనున్నది.

## పసిడి ధరల పెరుగుదల బ్యాంకులకు లాభమే..

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** రోజుకి రోజుకి మారుతున్న బంగారం, వెండి ధరలు సామాన్యులకి కొనాల వద్ద అని ఆలోచనకి గురిచేస్తున్నాయి. అయితే బంగారం ధర మాత్రం తగ్గతూ పెరుగుతూ వస్తున్న గతంతో పోల్చుకుంటే పసిడి ధర భారీగా పెరిగింది. మరోపక్క బంగారానికి, బంగారు ఆభరణాలకు ఇండియాలో మంచి క్రేజ్ ఉంది. ప్రస్తుతం బంగారం ధర 80వేలకీ దగ్గర ఉంటే వెండి మాత్రం లక్షకి చేరింది. భారత దేశంలో ధరలు పెరగటంతో ప్రజలు ఖర్చులను అధిగమించడానికి అలాగే పెట్టుబడులు పెట్టడానికి బంగారం ధర పెంపును ఉపయోగించుకుంటున్నారు. ఇందుకు ప్రజలు ఎక్కువగా బ్యాంకుల నుండి గోల్డ్ లోన్ తీసుకుంటుండటంతో బ్యాంకుల్లో గోల్డ్ లోన్ విభాగం భారీగా వృద్ధి చెందింది. బంగారం ధరలు పెరగడం, బ్యాంకులపై ఆర్‌బిఐ కఠినమైన ఆంక్షల కారణంగా ప్రజలు బంగారంపై లోన్లు తీసుకోవడం కూడా పెరిగింది. అదేవిధంగా బ్యాంకులు కూడా బంగారంపై లోన్లు తక్కువ వడ్డీకే ఇస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అంటే ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 6 నెలలల్లో బ్యాంకుల్లో గోల్డ్ లోన్ల శాంక్షన్ దాదాపు 43.4 శాతం పెరిగింది. దీని ద్వారా కేవలం 2024 సెప్టెంబర్ నెలలో బంగారంపై రూ.1,47,081 కోట్ల లోన్లు మంజూరు చేసారు,



అలాగే మార్చి 2024లో రూ.1,02,562 కోట్లు మాత్రమే. ఎన్‌బీఎఫ్‌సీలకు ఇచ్చిన లోన్లతో కలిపి ఒక్క సెప్టెంబర్‌లోనే రూ.3 లక్షల కోట్లకు పైగా శాంక్షన్ చేశారు. అయితే మొదటిది బంగారం ధరల పెరుగుదల బంగారంపై లోన్ తీసుకునేలా ప్రజలను ప్రోత్సహిస్తుంది. బంగారం ధరలు పెరిగేకొద్దీ, లోన్‌టువాల్యూ (ఎల్‌టివి) రేషియో కూడా పెరుగుతుంది, బ్యాంకులు మీ బంగారు ఆభరణాలపై ఎక్కువగా లోన్ తీసుకునేందుకు వీలు కల్పిస్తుంది. రెండవది, గోల్డ్ లోన్ సెగ్మెంట్‌లో కొన్ని లోపాల గురించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఆందోళనల నేపథ్యంలో బ్యాంకులు లోన్ ప్రమాణాలను కఠినతరం చేశాయి. ఫలితంగా, కస్టమర్లు నమ్మకమైన లేదా నమ్మదగినదిగా భావించే బ్యాంకులవైపు మొగ్గుచూపు తున్నారు. ముఖ్యంగా బంగారులోన్లలో కింగ్‌మేకర్‌లుగా ఉన్న ఆర్థిక సంస్థలు (ఎన్‌బిఐఎఫ్) కూడా ఈ విభాగం మొత్తం వృద్ధికి గణనీయంగా దోహదపడ్డాయి. ఈ రంగంలోని ప్రముఖ కంపెనీల్లో ఒకటైన ముత్తూట్‌ఫైనాన్స్ మార్చి 2024 నాటికి రూ.75,827 కోట్ల గోల్డ్ లోన్ ఆస్తులను నిర్వహిస్తోంది. కస్టమర్‌లు తాకట్టు పెట్టిన 188 టన్నుల బంగారం ఇక్కడ ఉంది. గోల్డ్‌లోన్ మార్కెట్‌పై ఆర్‌బిఐ తాజాగా ఆంక్షల వెనుక ప్రధానకారణం ఎన్‌బిఎఫ్‌సి ద్వారా నియమించిన థర్డ్ పార్టీ కంపెనీలు, ఇవి ఎక్కువగా అక్రమాలు, గోల్డ్ లోన్లలో అక్రమాలకు పాల్పడటమే కాకుండా, క్లెయిమ్ చేయని బంగారంపై లోన్లు ఇవ్వడం, బంగారు ఆభరణాల తాకట్టు వేలం వేసేటప్పుడు నిబంధనలను ఉల్లంఘించడం ఆర్‌బీఐ నిఘాలో తేలింది.

## ఐటి జాబ్స్‌కు భారీ డిమాండ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** టెక్నాలజీ వేగవంతంగా మారిపోతున్న నేపథ్యంలో దేశీయంగా ఐటీ సర్వీసుల కోసం ఉద్యోగావకాశాలు పెరుగుతున్నాయి. వచ్చే ఆరు నెలల్లో నియామకాలు 10-12 శాతం వరకు పెరగనున్నాయి. జనరేటివ్ ఏఐ, డీప్ టెక్, క్వాంటమ్ కంప్యూటింగ్ మొదలైన కొత్త టెక్నాలజీలతో 2030నాటికి పలు ఉద్యోగాల కల్పన జరగనుంది. బిజినెస్ సర్వీసుల సంస్థ క్వెస్ కాల్స్ రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండు త్రైమాసికాల్లో క్వాస్ ఐటీ స్థాఫింగ్ విభాగం కార్యకలాపాల ఆధారంగా దీన్ని రూపొందించారు. టెక్ నియామకాలకు నెలకొన్న డిమాండ్, మార్కెట్లోప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి అవగాహన కల్పించే విధంగా సంస్థను ఇందులో గుర్తించారు. దీని ప్రకారం దేశవ్యాప్తంగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ), సైబర్‌సెక్యూరిటీ విభాగాల్లో రెండో త్రైమాసికంలో (జులై-సెప్టెంబర్) నిపుణులైన సిబ్బందికి డిమాండ్ పెరిగింది. సీక్వెన్షియల్ ప్రాతిపదికన క్రితం త్రైమాసికంతో పోలిస్తే జీసీసీలో 71శాతం, సైబర్‌సెక్యూరిటీలో 58 శాతం మేర ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పుష్కలంగా టెక్ నిపుణుల లభ్యత, వినూత్నంగా ఆలోచించగలిగే సామర్థ్యాలతో డిజిటల్ విప్లవానికి సంబంధించి భారత్ ముందంజలో ఉంటున్న నేపథ్యంలో దేశీయంగా వచ్చే 6 నెలల్లో ఐటీ సర్వీసుల్లో హైరింగ్ 10-12 శాతం పెరగవచ్చని క్వెస్ ఐటి స్టాఫింగ్ సీఈవో కపిల్ జోషి తెలిపారు. నివేదిక ప్రకారం రెండోత్రైమాసికానికి సంబంధించి హైరింగ్ డిమాండ్‌లో 79శాతం వాటా, ఈఆర్పీ, టెస్టింగ్, నెట్‌వర్కింగ్, డెవలప్‌మెంట్, డేటా సైన్స్ వంటి అయిదు నైపుణ్యాలది ఉంది. వీటికి తోడు జావా (30 శాతం), సైబర్‌సెక్యూరిటీ (20 శాతం), డెవ్‌లప్స్ (25 శాతం) వంటి ప్రత్యేకనైపుణ్యాలకు కూడా డిమాండ్ ఉంది. క్యూ2లో టెక్ హైరింగ్‌కి సంబంధించి జీసీసీలు ముందంజలో ఉన్నాయి. ఏఐ/ఎంఎల్, అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్, డెవలప్స్ నిపుణులకు డిమాండ్ కనిపించింది. ప్రాంతాలవారీగా చూస్తే మొత్తం ఉద్యోగావకాశాలకు సంబంధించి 62శాతం వాటాతో బెంగళూరు అగ్రస్థానంలో ఉంది. 43.5 శాతంతో హైదరాబాద్ తర్వాత స్థానంలో ఉంది.



## వాణిజ్యం

## బీమా పాలసీలతో ప్రయోజనాలెన్నో..

**ముంబై, డిసెంబరు 1:** సాధారణంగా యుక్త వయసులో ఉన్నప్పుడు ఎలాంటి అనారోగ్యాలు మన దరికి చేరవు. కొంచెం వయసు మీదపడిన తర్వాత దాడి చేస్తాయి. ఆ సమయంలో ఆస్పత్రిలో ఖర్చులకు లక్షల రూపాయలు ఖర్చవుతాయి. ఇలాంటి వాటి నుంచి బీమా భరోసా కల్పిస్తుంది. దేశంలో ప్రస్తుతం జనరేషన్ జెడ్ హవా నడుస్తోంది. టర్మ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ పాలసీ ఒక భద్రతా వలయంలా పనిచేస్తుంది. అనుకోని ఆపద ఎదురైనప్పుడు కుటుంబాన్ని రక్షిస్తుంది. హోమ్‌లోన్లు, వ్యక్తిగత రుణాలు, బకాయిలను తీర్చుతుంది. అలాగే అద్దె, కిరాణా, యుటిలిటీ బిల్లులను చెల్లిస్తుంది. ఆర్థిక ఒత్తిడి లేకుండా పిల్లల చదువు, పెట్టుబడులు, దీర్ఘకాలిక లక్ష్యాలను సాధించడానికి సాయం పడుతుంది. ఉరుకుల పరుగుల జీవితం, కాలుష్యం, పని ఒత్తిడి తదితర కారణాలతో నేడు చిన్న వయసులోనే అనారోగ్యాల బారిన పడుతున్నారు. టర్మ్ జీవితబీమా ఆరోగ్య సంబంధ మరణాల నుంచి ఆర్థిక రక్షణ అందిస్తుంది. అలాగే వైద్య ఖర్చులను కవర్ చేయడానికి సాయపడుతుంది. చిన్న వయసులో బీమా తీసుకోవడం వల్ల తక్కువ ప్రీమియం పడుతుంది. తక్కువ ఖర్చుతోనే బీమా కవరేజీ లభిస్తుంది. జెనరేషన్ జెడ్ కేటగిరీ యువత ఈ సమయంలో బీమా తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. సాధారణంగా జెన్ జెడ్ యువత రుణాలు, క్రెడిట్ కార్డులు, హోసింగ్‌రుణాలు తీసుకుని ఉంటారు. అను కోకుండా మరణం సంభవిస్తే వారిపై ఆధారపడిన కుటుంబానికి వీటి చెల్లింపులు భారంగా మారతాయి. టర్మ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ పాలసీ తీసుకోవడం వల్ల ఈ రుణాలన్నీ తీర్చే అవకాశం ఉంటుంది. కుటుంబంపై ఆర్థిక ఒత్తిడి ఉండదు. కంపెనీ యజమానులు తమ ఉద్యోగుల కు సమూహ జీవిత బీమా అందిస్తారు. దానివల్ల ప్రయో జనం ఉన్నప్పటికీ మీ వ్యక్తిగత అవసరాలను తీర్చలేక పోవచ్చు. మీరు ఆ కంపెనీలో ఉద్యోగం మానేసినప్పుడు ఇక వర్తించదు. కాబట్టి వ్యక్తిగత బీమా పాలసీ తీసుకుంటే ఎటువంటి ఇబ్బందులు ఉండవు. దేశంలో ఆన్ లైన్ ఇన్స్యూరెన్స్ ప్రొవైడర్లు పెరిగారు. డైరెక్ట్ టు కన్స్యూమర్ (డీ2సీ) విధానంలో పాలసీలను తీసుకునే అవకాశం ఉంది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా డైరెక్టుగా బీమాతీసుకోవచ్చు. కుటుంబ పోషణకు మీరే కీలకమైతే, మీ ఆదాయంతోనే గడిచే పరిస్థితి ఉంటే తప్పకుండా బీమా తీసుకోవాలి. అనుకోని సంఘటనలు జరిగినప్పుడు మీ కుటుంబానికి అండగా నిలుస్తుంది. వారికి ఆర్థిక ఒత్తిడి లేకుండా చూస్తుంది. ఇన్స్యూరెన్స్ పాలసీ ప్రీమియాలకు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80 సీ కింద పన్ను మినహాయింపు లభిస్తుంది.




## డెబిట్‌కార్డు లేకుండా యుపిఐ పిన్‌ని సెట్ చేయండిలా..

**ముంబై, డిసెంబరు 1:** యుపిఐ పిన్ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) యుపిఐ సర్వీసులను అందిస్తుంది. యూపీఐలో అన్ని మార్పులు, అప్‌డేట్‌లు ఎన్‌పిసిఐ ద్వారా మాత్రమే అమలు అవుతాయి. అదే విధంగా ఎన్‌పీసీఐ ఇప్పుడు డెబిట్‌కార్డ్ లేకుండా యుపిఐ పిన్‌ని సెట్ చేయడానికి వినియోగదారులను అనుమతిస్తుంది. యుపిఐ చెల్లింపు సులభంగా చేస్తోంది. యూపీఐ డిజిటల్ చెల్లింపులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. దాని సహాయంతో వినియోగదారు ఏ విక్రేతకైనా సులభంగా చెల్లింపు చేయవచ్చు. చెల్లింపు చేయడానికి వినియోగదారు తప్పనిసరిగా తన స్వంత బ్యాంక్ ఖాతాతో పాటు డబ్బు పంపే వినియోగదారు యూపీఐ ఐడీ ఉండాలి. యూపీఐ చెల్లింపు చేయడానికి వినియోగదారు తన మొబైల్‌ను ప్రామాణీకరించాలి. దాని కోసం అతనికి డెబిట్ కార్డ్ అవసరం. ఇప్పుడు కార్డ్ లేని వినియోగదారులు యూపీఐని సెట్ చేయవచ్చు. మీరు యూపీఐ పిన్‌ను రెండు మార్గాల్లో సెట్ చేయవచ్చు. వినియోగదారులు తమ యూపీఐని రెండు మార్గాల్లో సెట్ చేయవచ్చు. ఒక డెబిట్‌కార్డ్, మరొకటి ఆధార్ కార్డ్ (ఒటిపి). ఆధార్ కార్డ్ ద్వారా పిన్ సెట్ చేయడానికి వినియోగదారు ఆధార్‌ను అతని మొబైల్ నంబర్‌కు లింక్ చేయడం అవసరం. అలాగే యూపీఐ యూజర్ మొబైల్ నంబర్ కూడా బ్యాంక్‌లో నమోదై ఉండాలి. ముందుగా యూపీఐ అప్లికేషన్‌ను ఓపెన్ చేసి మీ బ్యాంక్ ఖాతాను జోడించుపై క్లిక్ చేయాలి. తదుపరి స్లైడ్‌లో సెట్ యూపీఐ పిన్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి.




## పెరుగుతున్న డిజిటల్ అరెస్టు భయాలు

**ముంబై, డిసెంబరు 1:** దేశంలో డిజిటల్ సేవలను ప్రజలు చాలా ఉపయోగించుకుంటున్నారు. డిజిటల్ టెక్నాలజీ కారణంగా చాలా మంది ఏ పని చేయాలన్నా ఆన్‌లైన్ ద్వారా సులువుగా చేసుకుంటున్నారు. ఆన్‌లైన్ చెల్లింపు నుండి ఆధార్ అప్‌డేట్ లేదా ఏదైనా ఫారమ్ నింపడం వరకు, ఇప్పుడు ప్రజలు ఇంటి నుండి ఆన్‌లైన్‌లో తమ పనిని సులభంగా చేసుకోవచ్చు. ఒక వైపు ఆన్‌లైన్ సేవలు సులభతరమయితే.. మరో వైపు సైబర్ దుండగులు కూడా రెచ్చిపోతున్నారు. ఇటీవల, దుండగులు తమను మోసం చేసిన వ్యక్తులను డిజిటల్‌గా అరెస్టు చేసిన కేసులు చాలా ఉన్నాయి. డిజిటల్ అరెస్ట్ అనేది మోసాలలో కొత్త పద్ధతి. దీనిలో దుండగులు ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ ప్రజలను మోసం చేస్తారు. దీనితో పాటు, అతను ప్రభుత్వ అధికారిగా నటిస్తూ, ప్రజలకు వీడియో కాల్స్ చేస్తాడు. వారిని నమ్మించి పూర్తి వివరాలు రాబట్టి భారీ ఎత్తున డబ్బులను డిమాండ్ చేస్తాడు. ఈ కొత్త తరహా మోసాన్ని డిజిటల్ అరెస్ట్ అంటారు. స్మగ్లింగ్‌లో మీ పేరు ఉందంటూ, ఈ రకమైన మోసంలో మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌లో వారి పేరు ప్రమేయం ఉందని, మీపై కేసులు నమోదు అవుతాయని భయభ్రాంతులకు గురి చేస్తారు. ఈకేసు నుంచి బయట పడాలంటే డబ్బులు ముట్టచెప్పుకోవాల్సిందే బెదిరిస్తుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. దీని తర్వాత నేరగాళ్ల ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ డబ్బులు ఇస్తే జైలుకు వెళ్లకుండా కాపాడుతామని ప్రజలను నమ్మించేలా చేస్తున్నారు. ఇలాగే చాలా మంది ఈ మోసగాళ్ల వలలో చిక్కుకుని డబ్బులు ఇస్తున్నారు. ఇది కాకుండా, వారి సన్నిహితులు ఎవరైనా ఇబ్బందుల్లో ఉన్నారని ప్రజలు తరచుగా చెబుతారు. ఒకరి బిడ్డ పోలీసు కేసులో ఇరుక్కుంటే.. వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి ట్రాప్ చేసే ప్రయత్నం చేస్తారు. ఈ నేరగాళ్ల ఎక్కువగా పోలీస్ యూనిఫాం ధరించి వీడియో కాల్స్ ద్వారా ప్రజలను మోసం చేస్తున్నట్టు సమాచారం. ఇది మాత్రమే కాదు, ఈ మోసాలకు బాధితులు ఇంజనీర్లు, చాలా విద్యావంతులు, ఐటీ కంపెనీల వ్యక్తులు కూడా ఉన్నారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.